DATE: 20-02-2022 RNI NO : TELTEL/2021/81092 prajamantalu, Jagitial

# ప్రజా మంటలు

తెలుగు జాతీయ దినపత్రిక

ఎడిటర్: సిహెచ్.వి. ప్రభాకర్ రావు

సంపుటి(Volume) : 2 పేజీలు - 10
సంచిక(Issue) : 238 వెల: రూ 5/-

prajamantalu.com

ఆదివారం 20 ఫిబ్రవరి, 2022

tPublished From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri,



తెలంగాణ బకాయిలను విడుదల చేయండి
కేంద్ర మంత్రి నిర్మలకు హరీష్‌రావు లేఖ
2లో



నియామకాల్లో 95 శాతం స్థానికులకే
అన్ని శాఖలలో స్థానిక రిజర్వేషన్లు అమలు
2లో



## డ్రోన్ల సాయంతో పంటపొలాల్లో పిచికారీ

- వంద కిసాన్ డ్రోన్లను ప్రారంభించిన ప్రధాని మోడీ
- రానున్న రెండేళ్ళలో లక్ష డ్రోన్లను ఉత్పత్తి చేస్తామని ప్రకటన

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి19:** రైతులకు సహాయపడే లక్ష్యంతో పంట పొలాల్లో పురుగుల మందులు పిచికారీ చేసేందుకు మోడీ సర్కార్ సరికొత్త కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. దేశవ్యాప్తంగా ఉన్న పొలాల్లో పురుగు మందులు పిచికారీ చేసేందుకు 100 కిసాన్ డ్రోన్లను ప్రధాని నరేంద్ర మోడీ వర్చువల్‌గా ప్రారంభించారు. వివిధ నగరాల్లో, పట్టణాల్లో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. దేశ వ్యాప్తంగా పంట పొలాల్లో పురుగుల మందులు పిచికారీ చేసేందుకు ప్రధాని మోడీ సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది. రైతులకు పంట సాగులో పనులు - మిగతా 2లో

### ఢిల్లీలో దాడులకు ఉగ్రకుట్ర

ఎన్‌ఐఎ హెచ్చరికలు

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి19:** ఢిల్లీలో దాడులకు ఉగ్రవాదులు కుట్రదారులు పన్నాగం పన్నారని ఎన్‌ఐఎ హెచ్చరించింది. విదేశాలకు పారిపోయిన గ్యాంగ్‌స్టర్ దావూద్ ఇబ్రహీం భారత దేశంపై దాడి చేసేందుకు ప్రత్యేకంగా ఓ విభాగాన్ని ఏర్పాటు చేసినట్లు జాతీయ దర్యాప్తు సంస్థ ఎన్‌ఐఎ - మిగతా 2లో

నేడు ముంబైకి

## సీఎం కేసీఆర్

### మోడీ వ్యతిరేక ఫ్రంట్‌పై చర్చలు

**రాజకీయ వేదిక నిర్మాణంపైనా చర్చించే ఛాన్స్**

**రాజకీయ పునరేకీకరణలో భాగంగా వ్యూహాత్మక అడుగు**



**హైదరాబాద్,ఫిబ్రవరి19:** మోడీ ప్రజా వ్యతిరేక విధానాలపై యుద్ధం ప్రకటించిన సిఎం కెసిఆర్.. తన ప్రయత్నంలో భాగంగా తొలి అడుగు మహారాష్ట్రలో వేయబోతున్నారు. శివాజీ మహరాజ్ జయంతికి మరునాడు అంటే 20 వతేదీ ఆదివారం కెసిఆర్ శివసేన అధధినేత, మహా సిఎం ఉద్దవ్ థాక్రను ఆయన ఆహ్వానం మేరకు కలుస్తున్నారు. కేంద్రంలోని బిజెపి పాలనతో విసిగి వేసారిన కెసిఆర్ ఇక అమీతుమీకి సిద్దం కావడంతో పాటు జాతీయంగా ఓ ఫ్రంట్ నిర్మించాలని నిర్ణయించారు. గతకొంత - మిగతా 2లో



ముగిసిన దక్షిణ భారత

# కుంభమేళా

## జనం నుంచి వనంలోకి వెళ్లిన వనదేవతలు

దాదాపు 1.5 కోట్ల మంది భక్తుల రాక

మౌలిక వసతులు, సదుపాయాల కల్పనతో జాతరకు భక్తుల తాకిడి

- మేడారం తల్లులను దర్శించున్న గవర్నర్ తమిళసై
- మేడారం జాతర ఘనంగా నిర్వహించాం
- ఎక్కడా పొరపాట్లు లేకుండా జాగ్రత్తలు
- భక్తులందరికీ దర్శన భాగ్యం కలిగించాం
- అధికారుల కృషి ప్రశంసనీయం
- బీజేపీ నేతల రాజకీయ ప్రసంగాలు దారుణం
- వెల్లడించిన మంత్రులు ఎర్రబెల్లి, ఇంద్రకరణ్

**హైదరాబాద్,ఫిబ్రవరి19:** దక్షిణాదిలో కుంభమేళాగా ప్రసిద్ధి చెందిన మేడారం మహాజాతర శనివారంతో ముగిసింది.వనదేవతల తిరిగి వనప్రవేశం చేశారు. దాదాపు 1.5 కోట్ల మంది భక్తులు మేడారం జాతరకు వచ్చినట్లు ప్రభుత్వం అధికారికంగా ప్రకటించింది. కరోనా కారణంగా ఈ ఏడాది జాతర ఉంటుందో లేదో అన్న అనుమానంతో మూడు నెలల ముందు నుంచే భక్తులు మేడారంలో వనదేవతలను దర్శించుకునేందుకు రాకపోకలు సాగించారు. ఈనెల 16న జాతర - మిగతా 5లో

తనను కోవర్టుగా ముద్ర

## వేస్తున్నారు

### తెలంగాణ కాంగ్రెస్‌లో ఆసక్తికర పరిణామాలు

- రంగంలోకి దిగి బుజ్జగించిన సీనియర్ నేత వీహెచ్
- ఏదైనా పార్టీలో చర్చించుకుందామని ఓదార్పు
- జగ్గారెడ్డికి ఫోన్‌చేసి మాట్లాడిన పలువురు నేతలు
- పార్టీని వీడొద్దంటూ కాళ్లు పట్టుకున్న కార్యకర్త
- కాంగ్రెస్ పార్టీలో ఇమడలేక పోతున్నా
- కాంగ్రెస్ గుంపులో ఇక ఉండను
- త్వరలో పార్టీకి రాజీనామా చేస్తున్న
- స్వతంత్రంగా ప్రజాసేవ చేస్తా
- తనకు అవమానం జరుగుతోందంటూ జగ్గారెడ్డి ఫైర్
- సోనియాకు, రాహుల్‌కు రాసిన లేఖలో జగ్గారెడ్డి వివరణ



**హైదరాబాద్,ఫిబ్రవరి19:** తెలంగాణ కాంగ్రెస్‌లో ఆసక్తికర పరిణామాలు చోటుచేసుకున్నాయి. పార్టీ రాష్ట్ర నాయకత్వంపై అసంతృప్తితో ఉన్న సంగారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యే జగ్గారెడ్డి పార్టీ వీడేందుకు సిద్ధమయ్యారు. ఈ నేపథ్యంలో ఆయనను బుజ్జగించేందుకు సీనియర్ నేతలు రంగంలోకి దిగారు. - మిగతా 2లో

రాష్ట్ర రహదారులకు

## 93 వేల 650 కోట్లు కేటాయింపు

శర వేగంగా జాతీయ రహదారుల నిర్మాణం

తెలంగాణలో 2 వేల 482 కిలోమీటర్ల పరిధిలో నిర్మాణం

కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి వెల్లడి

5లో

## వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే

### అప్పుడు మేడారానికి మంచి గుర్తింపు తెస్తాం

### అమ్మవార్లను దర్శించుకున్న రేవంత్‌రెడ్డి

ములుగు,ఫిబ్రవరి19: కాలాంతకులైన పాలకులు నుంచి విముక్తి కోసం మేడారం సమ్మక్క సారలమ్మలే స్ఫూర్తి అని తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు, ఎంపీ రేవంత్ రెడ్డి అన్నారు. ఆయన మేడారం సమ్మక్క సారలమ్మను శనివారం దర్శించుకున్నారు. అనంతరం రేవంత్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ..12 నెలలు ఓపిక పట్టండి సోనియాగాంధీ నేతృత్వంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.కాంగ్రెస్ అధికారంలోకి వస్తే జాతీయ పండుగగా గుర్తింపు ఇస్తామని అన్నారు. రాహుల్ గాంధీ ప్రధానమంత్రి హోదాలో మేడారం జాతరకు తీసుకువస్తామని తెలిపారు. గిరిజన యూనివర్సిటీకి రాష్ట్ర ప్రభుత్వం సహకరించకపోడం వల్లే రాలేదని కేంద్రం ప్రకటించిందని గుర్తుచేశారు.ఇప్పటికైనా గిరిజన యూనివర్సిటీ ఏర్పాటు చేసేలా ప్రతిపాదనలు పంపాలని రేవంత్‌రెడ్డి డిమాండ్ చేశారు. అలాగే మేడారం జాతర కోసం పని చేసిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. - మిగతా 2లో



## తెలంగాణ పథకాలు అమలు అద్భుతం

### ప్రశంసించిన సిక్కిం పశుసంవర్ధక మంత్రి లోక్‌నాథ్

### మంత్రి తలసానితో భేటీ.. పథకాలపై ఆరా




హైదరాబాద్,ఫిబ్రవరి19: తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు ఎంతో అద్భుతంగా ఉన్నాయని సిక్కిం పశుసంవర్ధక, వ్యవసాయశాఖల మంత్రి లోకనాథ్ శర్మ ప్రశంసించారు. ఒక రోజు పర్యటన నిమిత్తం హైదరాబాద్‌కు వచ్చిన మంత్రి మాసబ్‌ట్యాంక్‌లోని పశుసంవర్ధక డైరెక్టరేట్‌లోని కార్యాలయంలో మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పశుసంవర్ధక శాఖ స్పెషల్ చీఫ్ సెక్రెటరీ అదర్ సిన్హా, ఆ శాఖ డైరెక్టర్ రాంచందర్, టీఎస్ఎల్‌డీఏ సీఈవో మంజువాణి, - మిగతా 2లో

## ప్రజానాడి




మైనార్టీల రూపంలో

## మోడీ వ్యతిరేక శక్తులు



**బీజేపీ బలోపేతంపై టిఆర్ఎస్‌లో ఆందోళన**

**టిఆర్ఎస్ లాగా మేమూ దాడులు చేస్తే మిగలరు**

**రెండు నెలల్లో టీఆర్ఎస్‌లో లీడర్ కూడా ఉండడు**

**పసుపు రైతులు వర్షాలకు నష్టపోతే ఎందుకు ఆదుకోరు**

**ధర్పల్లిలో దాడులు చేసిందెవరో అందరికీ తెలుసు**

**మీడియా సమావేశంలో ఘాటుగా హెచ్చరించిన అర్వింద్**

**నిజామాబాద్,ఫిబ్రవరి19:** దేశంలో మోడీ వ్యతిరేక శక్తులు మైనార్టీ ముసుగులో ఏకమవుతున్నా యని బీజేపీ ఎంపీ ధర్మపురి అర్వింద్ అన్నారు. హిజాబ్ ఇస్లాంలో తప్పనిసరేమీ కాదన్నారు. ఒకప్పుడు పాకిస్థాన్ ప్రధాని భుట్టో హిజాబ్ వేసుకోలేదన్నారు. ముస్లింలు ర్యాలీ చేస్తే అనుమతి ఇస్తారని.. హిందువులు చేస్తామంటే వద్దంటారని చెప్పారు. మక్కాకు వెళ్తే ప్రభుత్వం డబ్బులు ఇస్తుందని.. కానీ హిందువులకు ఎందుకు ఇవ్వదని ప్రశ్నించారు. నిజామాబాద్ జిల్లాలో కమలం వికసించింది. ఆపడం ఎవరి తరమూ కాదని శనివారం నాడిక్కడ అన్నారు. డిచిపల్లిలో - మిగతా 5లో

ధర్పల్లిలో బీజేపీ, టీఆర్ఎస్

## బాహాబాహీ

**శివాజీ విగ్రహ ఆవిష్కరణలో ఘర్షణ**

**బీజేపీ ఎంపీ అర్వింద్ రాకను అడ్డుకున్న టీఆర్ఎస్**

**పసుపు రైతులే నిలదీసారని అంటున్న గులాబీ నేతలు**

**ఘర్షణలో ధర్పల్లి ఎస్సై తలకు గాయాలు**

5లో



# డ్రోన్ల సాయంతో పంటపొలాల్లో పిచికారీ

మొదటిపేజీ తరువాయి..

సులభతరం అయ్యేందుకు చర్యలు చేపట్టింది మోడీ సర్కార్. రైతులకు సహాయం చేసే విధంగా ప్రత్యేక డ్రైవ్‌లో దేశ వ్యాప్తంగా పొలాల్లో పురుగులమందును పిచికారీ చేయడానికి వివిధ నగరాలు, పట్టణాలలో వంద కిసాన్ డ్రోన్‌లను ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోడీ మాట్లాడుతూ.. రాబోయే రెండేళ్లలో గరుడ ఏరోస్పెస్ కింద లక్ష మేడ్ ఇన్ ఇండియా డ్రోన్లను తయారు చేయాలనే లక్ష్యంగా పెట్టుకున్నామని అన్నారు. ఇది యువతకు కొత్త ఉపాధి, కొత్త అవకాశాలను తీసుకువస్తుందని అన్నారు. 21వ శతాబ్దపు ఆధునిక వ్యవసాయ సౌకర్యాల దిశలో ఇది




కొత్త అధ్యాయం అని ఆయన పేర్కొన్నారు. ఈ రంగంలో అపరిమిత అవకాశాలు వస్తాయని మోడీ ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ డ్రోన్‌ల ద్వారా రైతులకు ఎంతో సహకారంగా ఉంటుందని భావిస్తున్నట్లు మోడీ అన్నారు. 2022-23 వార్షిక బడ్జెట్‌లో దేశ ఆర్థికశాఖ మంత్రి నిర్మలాసీతారామన్ వ్యవసాయ రంగానికి ఎంతో మేలు చేసే బడ్జెట్ కేటాయించినట్లు పేర్కొన్నారు. 2022-23 ఆర్థిక సంవత్సరంలో దేశ వ్యాప్తంగా రైతులకు డిజిటల్, హైటెక్ టెక్నాలజీని అందించడానికి కేంద్రం కిసాన్ డ్రోన్లు, రసాయన రహిత సహజ వ్యవసాయం, ప్రభుత్వ- ప్రైవేటు భాగస్వామ్యాన్ని ప్రోత్సహిస్తుందని ఆర్థిక శాఖ మంత్రి నిర్మలాసీతామాన్ బడ్జెట్ సమావేశాల సందర్భంగా తెలిపారని మోడీ అన్నారు. సాంకేతిక పరిజ్ఞాన వినియోగం, భూ రికార్డుల డిజిటలైజేషన్, పురుగుమందులు, పోషకాలను పిచికారీ చేయడం కోసం కిసాన్ డ్రోన్‌లను ప్రోత్సహిస్తామని అన్నారు.

## ఢిల్లీలో దాడులకు ఉగ్రకుట్ర

మొదటిపేజీ తరువాయి..

వెల్లడించింది. ఈ గ్యాంగ్‌స్టర్ హిట్ లిస్ట్‌లో భారత దేశ రాజకీయ నేతలు, ప్రముఖ వ్యాపారవేత్తలు ఉన్నట్లు తెలిపింది. దేశంలోని వివిధ ప్రాంతాల్లో హింసను రెచ్చగొట్టేందుకు ప్రాణాంతక ఆయుధాలు, పేలుడు పదార్థాలతో దాడులు నిర్వహించాలని కుట్ర పన్నినట్లు వివరించింది. దేశంలోని వివిధ ప్రాంతాల్లో దాడులు చేయడంతోపాటు ముఖ్యంగా ఢిల్లీ, ముంబైలపై దావూద్ ఇబ్రహీం దృష్టి పెట్టినట్లు తెలిపింది. వివిధ మతాల మధ్య ఘర్షణలను సృష్టించాలని ప్రయత్నిస్తున్నట్లు పేర్కొంది. ఈ మేరకు ఓ ప్రథమ సమాచార నివేదిక ను నమోదు చేసింది. ఉగ్రవాద కార్యకలాపాలకు నిధులు సమకూర్చుతున్నట్లు ఆరోపిస్తూ ఇటీవల దావూద్ ఇబ్రహీం, తదితరులపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) మనీలాండరింగ్ కేసును నమోదు చేసిన సంగతి తెలిసిందే. దావూద్ సోదరుడు ఇక్బాల్ కస్కర్, ఇతర అనుచరులను ఈడీ ప్రశ్నిస్తుంది. కోర్టు ఇక్బాల్‌ను ఫిబ్రవరి 24 వరకు ఈడీ కస్టడీకి అప్పగించింది.

# తెలంగాణ బకాయిలను విడుదల చేయండి

## కేంద్ర మంత్రి నిర్మలకు హరీష్‌రావు లేఖ

హైదరాబాద్,ఫిబ్రవరి19: కేంద్ర ప్రభుత్వం నుంచి తెలంగాణకు రావాల్సిన బకాయిలు విడుదల చేయాలని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు రాష్ట్ర ఆర్థిక, వైద్యారోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు శనివారం లేఖ రాశారు. 'పునర్ వ్యవస్థీకరణ చట్టం ప్రకారం వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి కేటాయించిన నిధుల్లో రెండేళ్ల బకాయిలు రూ.900కోట్లు విడుదల చేయాలి. నిదుల విడుదలతో పాటు గ్రాంట్ ను 2021-22 తర్వాత ఐదేళ్లపాటు పొడిగించాలి. నీతి ఆయోగ్ సూచనతో రూ.24.205కోట్లు విడుదల చేయాలి. 14వ ఆర్థిక సంఘం సిఫారసుతో స్థానిక సంస్థలకు రూ.817.61కోట్లు ఇవ్వాలి. 15వ ఆర్థిక సూచనతో తెలంగాణకు రూ.723కోట్ల ప్రత్యేక గ్రాండ్ ఇవ్వాలి. పెండింగ్ లో ఉన్న ఐజీఎస్టీ నిధులు రూ. 210కోటలను కూడా సర్దుబాటు చేయాలి. ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు తర్వాత మొదటి సంవత్సరం కేంద్ర పొరపాటున తెలంగాణకు రావాల్సిన రూ.495.20కోట్లను ఏపికి



కేటాయించారు. తెలంగాణకు రావాల్సిన ఆ మొత్తాన్ని సర్దుబాటు చేయాలని లేఖలో మంత్రి హరీశ్ రావు పేర్కొన్నారు. గతంలో చేసిన అభ్యర్థులను మరోసారి గుర్తు చేశారు. రాష్ట్రం అన్ని షరతులను పూర్తి చేసినప్పటికీ, నిర్దిష్ట కారణం లేకుండా గ్రాంట్లను తిరస్కరించారన్న ఆయన వీలైనంత త్వరగా వాటిని విడుదల చేయాలన్నారు. 2019-20తో పోల్చితే 2020-21లో పన్నుల్లో వాటా తగ్గుతుందని ఈ మేరకు తెలంగాణకు రూ.723 కోట్ల ప్రత్యేక గ్రాంట్ విడుదల చేయాలని 15వ ఆర్థిక సంఘం సూచించిందని, ఆర్థిక సంఘం సిఫార్సులను గతంలో ఎప్పుడూ తిరస్కరించిన సందర్భాలు లేవన్నారు. రాష్ట్రంలో అమలు చేస్తున్న కేంద్ర ప్రాయోజిత పథకాల్లో రాష్ట్రం ఏర్పడిన మొదటి సంవత్సరమైన 2014-15లో కేంద్రం వాటాను పొరబాటున తెలంగాణకు కాకుండా ఆంధప్రదేశ్‌కు విడుదల చేశారని, దీంతో తెలంగాణకు రావాల్సిన రూ.495.20 కోట్లు ఆంధ్రప్రదేశ్‌కు వెళ్లాయి. ఈ విషయాన్ని ఏపీ ప్రభుత్వంతో పాటు అకౌంటెంట్ జనరల్ దృష్టికి తీసుకెళ్లినప్పటికీ.. ఇంకా తెలంగాణకు సర్దుబాటు చేయలేదన్నారు. ఈ మొత్తాన్ని తెలంగాణకు విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. వీటితోపాటు పెండింగ్‌లో ఉన్న ఐజీఎస్టీ నిధులు రూ.210కోట్లను కూడా సర్దుబాటు చేయాలని కోరారు.

## శివాజీ గొప్ప పాలనా దక్షుడు

వనపర్తిలో నివాళి అర్పించిన మంత్రి

వనపర్తి,ఫిబ్రవరి19: ఛత్రపతి శివాజీ స్ఫూర్తితో యువత ముందుకు సాగాలని మంత్రి నిరంజన్‌రెడ్డి అన్నారు. పరిపాలనా విధానంలో కూడా శివాజీ అగ్రగణ్యుడని చెప్పారు. గెరిల్లా యుద్ధ వ్యూహాలకు ప్రసిద్ధిచెందిన ఛత్రపతి.. 7 ఏండ్ల వయసులోనే యుద్ధంచేసి బీజాపూర్ రాజ్యంలోని తోర్నకోట్‌ను వశం చేసుకున్నాడని చెప్పారు. ఛత్రపతి శివాజీ 391వ జయంతి సందర్భంగా వనపర్తిలో శివాజీ విగ్రహానికి మంత్రి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ..తన రాజ్యంలో మంత్రిమండలి, విదేశాంగ విధానంతోపాటు గూఢచారి వ్యవస్థను ఏర్పాటుచేసి ప్రజల ప్రభువుగా పరిపాలన చేశాడన్నారు. శివాజీ తన పాలనా కాలంలో హిందూ దేవాలయాలతో పాటు అనేక మసీదులు కట్టించారని చెప్పారు. ఆయన సైన్యంలో మూడొంతులు ముస్లింలే సైనికులుగా ఉండేవారని తెలిపారు. హైదర్ ఆలీ, ఇబ్రహీం ఖాన్, ఇబ్రహీం వంటివారు సైన్యంలో కీలక పదవులలో కొనసాగారని వెల్లడించారు.

## తనను కోవర్టుగా ముద్ర

# వేస్తున్నారు

మొదటిపేజీ తరువాయి..

జగ్గారెడ్డి కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేస్తున్నారన్న ప్రచారం జరగడంతో మాజీ పీసీసీ చీఫ్ ఉత్తమ్ కుమార్ రెడ్డి, సీఎల్పీ నేత భట్టి విక్రమార్క తదితరుల ఫోన్‌లో ఆరా తీశారు. మాజీ ఎంపీ వి.హనుమంతరావు ఏకంగా ఇంటికి వెళ్లి బుజ్జగింపులు ప్రారంభించారు. ఏదైనా సమస్య ఉంటే పార్టీ హైకమాండ్‌కు ఫిర్యాదు చేయాలని, పార్టీ వ్యవహారాలను బజారుకు లాగొద్దని సూచించినట్లు సమాచారం. పార్టీకి మాత్రం రాజీనామా చేయవద్దని కోరినట్లు తెలుస్తోంది. సంగారెడ్డి కాంగ్రెస్ ఎమ్మెల్యే జగ్గారెడ్డి పార్టీని వీడుతున్నారన్న వార్తలు ఇప్పుడు కాంగ్రెస్‌లో కుదుపు తీసుకుని వచ్చాయి. జగ్గారెడ్డిని బుజ్జగించేందుకు టీ.కాంగ్రెస్ నేతలు రంగంలోకి దిగారు. రాజీనామాకు సిద్ధమైన జగ్గారెడ్డి సొంతపార్టీ పెడతారని, లేని పక్షంలో టీఆర్ఎస్‌లోకి వెళతారని ప్రచారం జరుగుతున్న సమయంలో జగ్గారెడ్డిని పార్టీలో ఉంచేందుకు టీకాంగ్రెస్ నేతలు చివరి ప్రయత్నం చేస్తున్నారు. ప్రస్తుతం హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లో ఆయన నివాసంలో జగ్గారెడ్డిని కాంగ్రెస్ సీనియన్ నేత వీ.హనుమంతరావు కలిసారు. పార్టీని వీడొద్దంటూ బుజ్జగించారు. అటు పలువురు కాంగ్రెస్ నేతలు కూడా జగ్గారెడ్డికి ఫోన్లు చేసి సముదాయించారు. ఈ సందర్భంగా జగ్గారెడ్డి మీడియాతో మాట్లాడు తూ తాను ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని, తనకు పార్టీలో అవమానం మాత్రం జరుగుతోందని చెప్పారు. మంత్రి కేటీఆర్‌ను పొగడడంపై తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారు. కాంగ్రెస్ గురించి అవగాహన లేనివారు అందరినీ ఇబ్బంది పెడుతున్నారంటూ పరోక్షంగా రేవంత్ రెడ్డి వర్గంపై విమర్శలు చేశారు. తన అనుచరులు కూడా ఇబ్బందులు పడుతున్నారని జగ్గారెడ్డి తెలిపారు. వీహెచ్ మాట్లాడుతూ జగ్గారెడ్డిని పార్టీ మారొద్దని చెప్పానన్నారు. పార్టీలో అంతర్గత సమస్యలు సహజమని, తర్వాత పార్టీ పొలిటికల్ అఫైర్స్‌లో చర్చిద్దామని చెప్పానన్నారు. జగ్గారెడ్డి తన మాట వింటారని అనుకుంటున్నానన్నారు. అయినా కాంగ్రెస్‌లో ఏకపక్ష నిర్ణయాలు జరుగుతున్నాయని, తనపై సైతం తప్పుడు ప్రచారం జరుగుతోందని వీహెచ్ ఆవేదన వ్యక్తం చేశారు. అయితే, తనపై పార్టీలోని వారే కుట్రలు చేస్తున్నారని.. తనపై లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని శుక్రవారమే ఆయన మీడియా సమావేశంలో తెలిపారు. తన వ్యక్తిత్వాన్ని దెబ్బతీశారని ఆవేదన వ్యక్తం చేస్తూ రాజీనామాను పార్టీ అధిష్టానానికి పంపిస్తానన్నారు. ఈ క్రమంలోనే జగ్గారెడ్డిని పార్టీ సీనియర్ నేత వీహెచ్ హనుమంతరావు కలశారు. కాంగ్రెస్‌ను వీడొద్దని విజ్ఞప్తి చేశారు. పార్టీలోనే ఉంటూ అన్యాయాలపై పోరాడాలని సూచించారు. ఈక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బొల్లి కిషన్ ఏకంగా జగ్గారెడ్డి కాళ్లు పట్టుకుని కాంగ్రెస్‌ను విడిచిపెట్టొద్దని ప్రాధేయపడ్డారు. తనపై, జగ్గారెడ్డిపై సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేయడం బాధగా ఉందని వీహెచ్ ధ్వజమెత్తారు.

తమ ఫొటోలను మార్ఫింగ్ చేసి తాము టీఆర్ఎస్‌లో చేరుతున్నట్లు ప్రచారం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై పోలీసులకు ఫిర్యాదు చేస్తానని జూబ్లీహిల్స్ పోలీసు స్టేషన్‌కు వెళ్లారు. ఇదిలావుంటే, గత కొంతకాలంగా రేవంత్ రెడ్డి అనుచరులు సోషల్ మీడియాలో తనను టీఆర్ఎస్ కోవర్టుగా చిత్రీకరిస్తుండటం పై జగ్గారెడ్డి తీవ్ర మనస్తాపానికి గురయ్యారు. ఈ నేపథ్యంలో శనివారం జగ్గారెడ్డి ముఖ్య అనుచరులతో సమావేశమై కఠిన నిర్ణయం తీసుకోవాలని నిర్ణయించారు. దీంతో ఆయన పార్టీకి రాజీనామా చేస్తారన్న ప్రచారం జరిగింది. అయితే కాంగ్రెస్ నేతలు బుజ్జగించడంతో జగ్గారెడ్డి మెత్తబడినట్లు తెలిసింది. త్వరలో సోనియా, రాహుల్‌ను కలసి తనపై జరుగుతున్న ప్రచారంపై జగ్గారెడ్డి ఫిర్యాదు చేస్తానని చెప్పినట్లు తెలిసింది. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పదవితోపాటు ప్రాథమిక సభ్యత్వానికి కూడా ఆయన రాజీనామా చేయనున్నారు. దీనిపై శనివారం అధికారిక ప్రకటన విడుదల చేయనున్నారన్న ప్రచారంజరిగింది. ాంగ్రెస్ పార్టీలో తీవ్ర అవమానానికి గురవుతున్నట్లు బావిస్తున్న సంగారెడ్డి ఎమ్మెల్యే జగ్గారెడ్డి శనివారం ఆ పార్టీ అధినేత్రి సోనియా గాంధీ, సీనియర్ నాయకులు రాహుల్ గాంధీకి మూడు పేజీల లేఖ రాశారు. తాను త్వరలోనే కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేస్తానని లేఖలో జగ్గారెడ్డి ప్రకటించారు. ఈ లేఖ విడుదలైనప్పటి నుంచి తాను కాంగ్రెస్ గుంపులో ఉండనని ఆయన స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీని వీడిన గాంధీ కుటుంబంపై గౌరవంతో ఉంటానని జగ్గారెడ్డి తన లేఖలో పేర్కొన్నారు. త్వరలో పార్టీ పదవికి , కాంగ్రెస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేస్తానని ఆయన తేల్చిచెప్పారు. కాంగ్రెస్ పార్టీలోకి ఆకస్మికంగా వచ్చి లాబీయింగ్ చేసి పీసీసీ కావొచ్చు అని రేవంత్ రెడ్డిపై విరుచుకుపడ్డారు. సొంత పార్టీలోనే కుట్రపూరితంగా కాంగ్రెస్ కోవర్టుగా ముద్రవేస్తున్నారు. ఇది బాధ కలిగించే విషయమని జగ్గారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీలో ఉన్నది ఉన్నట్టుగా మాట్లాడితే కోవర్ట్ అని కొందరు యూట్యూబ్ చానెల్స్ ద్వారా ప్రచారం చేయిస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్‌లో గతంలో వివాదాలు ఉన్న హుందాగా ఉండేది.. కానీ ఇప్పుడు ఆ హుందాతనం లేదు అని ఆయన పేర్కొన్నారు.

కాంగ్రెస్‌లో జరుగుతున్న అవమానాలు భరించలేకనే రాజీనామా చేసి ప్రజలకు స్వతంత్రంగా సేవ చేస్తానని జగ్గారెడ్డి ప్రకటించారు. పార్టీలో ఎవరు కోవర్టులో అధిష్టానం గుర్తించాలి. 2017లో రాహుల్ గాంధీ సభ పెట్టేందుకు ఎవరూ ముందుకు రాకపోతే.. కోట్ల రూపాయాలు ఖర్చు పెట్టి సభ నిర్వహించాను అని జగ్గారెడ్డి లేఖలో గుర్తు చేశారు. ఆ సభ నుండి రాష్ట్రంలో పార్టీ బలపడింది.. పార్టీ కోసం కష్టపడిన నేనా కోవర్టుని.. సభను నిర్వహించకుండా మౌనంగా ఉన్న నేతలా కోవర్టులు అని జగ్గారెడ్డి ప్రశ్నించారు. పీసీసీ అధ్యక్షుడిగా రేవంత్ నియామకాన్ని వ్యతిరేకించిన జగ్గారెడ్డి.. అధిష్టానం తనకు వర్కింగ్ ప్రెసిడెంట్ బాధ్యతలు అప్పగించడంతో సర్దుకుపోవాలని భావించారు. కానీ



హుజూరాబాద్ ఉప ఎన్నిక సహా పలు అంశాలపై రేవంత్ వైఖరిని బహిరంగంగానే తప్పుపట్టారు. తాను ప్రాతినిధ్యం వహిస్తున్న ఉమ్మడి మెదక్ జిల్లా పరిధిలో తనకు సమాచారం ఇవ్వకుండా రేవంత్ పర్యటించడంపై తీవ్రంగా నిరసన వ్యక్తం చేశారు. రేవంత్‌ను తప్పించా లంటూ పార్టీ అధిష్టానానికి లేఖలు రాశారు. ఈ విషయం మీడియాలో రావడంతో పార్టీ అధిష్టానం జగ్గారెడ్డిని మందలించింది. దీనికితోడు రాష్ట్ర నేతలు కూడా జోక్యం చేసుకుని సర్దిచెప్పడంతో.. తాను రేవంత్ గురించి మాట్లాడబోనని జగ్గారెడ్డి ప్రకటించారు. అయితే.. రేవంత్‌ను వ్యతిరేకిస్తుండటం, పలు అంశాల్లో టీఆర్ఎస్ ప్రభుత్వ నిర్ణయాలకు అనుకూలంగా మాట్లాడటంతో.. సోషల్ మీడియాలో జగ్గారెడ్డిపై విమర్శలు వ్యక్తమయ్యాయి. ఆయన టీఆర్ఎస్ కోవర్టు అన్నట్టుగా ప్రచారం జరిగింది. ఆ ప్రచారాన్ని జగ్గారెడ్డి ఖండించారు. ఇలా చాలా అంశాల్లో రేవంత్ వర్గంతో ఆయనకు విభేదాలు కొనసాగుతూ వచ్చాయి.

## నేడు ముంబైకి

# సీఎం కేసీఆర్

మొదటిపేజీ తరువాయి..

కాలంగా బిజెపికి వ్యతిరేకంగా టిఆర్ఎస్ పోరుబాట పట్టింది. భౌతికదాడులకు కూడా వెనకాడడం లేదు. ఈ క్రమంలో కెసిఆర్‌కు మద్దతు పెరిగింది. దాదాపు అన్ని ప్రాంతీయ పార్టీల నుంచి మద్దతు వస్తోంది. ఇదే క్రమంలో బీజేపీపై ప్రతిపక్ష పార్టీల నేతలు, ప్రాంతీయ పార్టీల నేతలు ఎదురుదాడికి దిగుతున్నారు. మోదీ ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ప్రాంతీయ పార్టీల నేతలు ఏకమవుతున్నారు. యుద్ధానికి సిద్ధమంటూ ముఖ్యమంత్రులు హెచ్చరికలు పంపుతున్నారు. గత కొన్ని రోజులుగా కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వంపై తెలంగాణ ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావు ముప్పెట దాడి చేస్తున్నారు. బీజేపీ పాలన, విధానాలపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడుతున్నారు. పాక్ ఆక్రమిత కాశ్మీర్లో భారత సైన్యం సర్జికల్ స్ట్రైక్స్‌పై అనుమానాలు వ్యక్తం చేశారు. ఈ విషయం దేశవ్యాప్తంగా సంచలనంగా మారింది. ఈ నేపథ్యంలో భారత మాజీ ప్రధాని, హెచ్‌డీ దేవెగౌడ.. సీఎం కేసీఆర్‌కు ఫోన్ చేయడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. ఈ క్రమంలోనే కేసీఆర్ మీకు అభినందనలు.. మీరు పెద్ద యుద్ధానికి దిగారు. ఈ యుద్ధంలో మేమంతా మీకు తోడుగా ఉన్నాం. మనమంతా మతతత్వ శక్తుల నుంచి దేశాన్ని రక్షించాలని సీఎంకు దేవెగౌడ చెప్పినట్టు తెలంగాణ సీఎం కార్యాలయం ట్విట్టర్ వేదికగా తెలిపింది. అయితే, కేంద్రంపై కేసీఆర్ ఆరోపణలు చేసిన మరుసటి రోజే మాజీ ప్రధాని ఆయనకు ఫోన్ చేయడం రాజకీయంగా చర్చకు దారితీసింది. సరిహద్దుల్లో ఆర్మీ జవాన్ చనిపోతే ఆ క్రెడిట్ భారత ఆర్మీకి వెళ్లాలి కానీ.. బీజేపీకి కాదంటూ కెసిఆర్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంలోనే కర్నాటకలో హిజాబ్ వివాదంపై సీఎం కేసీఆర్.. ప్రధాని మోదీ, బీజేపీ ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. హిజాబ్ వివాదాన్ని రేకెత్తించి కర్నాటకలోని మహిళలు, బాలికలను వేధిస్తూ..'సిలికాన్ వ్యాలీ ఆఫ్ ఇండియా'ను 'కాశ్మీర్ వ్యాలీ'గా మార్చారని విమర్శించారు. ఇదిలా ఉండగా బీజేపీపై పోరుకు ప్రాంతీయ పార్టీలు అధికారంలో ఉన్న రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమ్మేళనాన్ని హైదరాబాద్‌లో నిర్వహించేందుకు కేసీఆర్ ఆసక్తిగా ఉన్నట్లు సమాచారం. బెంగాల్ సీఎం మమతా బెనర్జీ, తమిళనాడు సీఎం స్టాలిన్, కేసీఆర్ ఇప్పటికే ఫోన్‌లో మాట్లాడుకున్న విషయం తెలిసిందే. కెసిఆర్ మీరు చాలా గొప్పగా పోరాడుతున్నారని శివసేన అధినేత,మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఉద్ధవ్ థాక్రే కూడా అన్నారు. మీది న్యాయమైన పోరాటం. ఈ దేశాన్ని విభజన శక్తుల నుండి కాపాడుకోవడానికి సరైన సమయంలో మీరు గళం విప్పారు. రాష్ట్రాల హక్కుల కోసం, దేశ సమగ్రతను కాపాడేందుకు మీరు పోరాటం కొనసాగించండి. ఇదే స్ఫూర్తితో ముందుకు సాగండి. మా మద్దతు మీకు సంపూర్ణంగా ఉంటుంది. ఈ దిశగా దేశ ప్రజలందరినీ కూడగట్టేందుకు మా వంతు సహకారాన్ని అందిస్తాం. ముంబై రావాలని ముఖ్యమంత్రి కెసిఆర్‌కు మహారాష్ట్ర సిఎం ఆహ్వానించారు. ఈ కారణంతో 20న వెళ్లనున్నట్లు సిఎం కెసిఆర్ ప్రకటించారు. మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఉద్ధవ్ థాక్రే బుధవారం నాడు సిఎం కెసిఆర్‌కు ఫోన్ చేశారు. ఈ నెల 20న ముంబైకి రావాల్సిందిగా ఆహ్వానించారు. ఆ రోజు కెసిఆర్ ముంబై వెళ్లనున్నారు. అక్కడ ఉద్ధవ్ థాక్రేతో సమావేశంఅయి దేశ రాజకీయాలపై చర్చించనున్నారు. అదే సందర్భంలో భవిష్యత్ కార్యాచరణపై చర్చలు జరుపుదామని అన్నారు. ఎన్డీయే ప్రభుత్వానికి వ్యతిరేకంగా విపక్ష పార్టీలను ఏకం చేస్తున్న కెసిఆర్‌కు పలువురి నుంచి మద్దతు లభిస్తోంది. ఈ క్రమంలో తదుపరి బెంగుళూరు పర్యటనకు సిఎం కెసిఆర్ వెళ్లనున్నారు. సిఎంతో పాటు ఉన్నతస్థాయి బృందంకూడా నేడు ముంబై వెళ్లే అవకాశం ఉంది. మహారాష్ట్రలో ముఖ్యమంత్రి ఉద్ధవ్ థాక్రే భాజపా విధానాలను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. కేసీఆర్ సైతం భాజపాపై ధ్వజమెత్తుతున్నారు. విభజన హామీలు నెరవేర్చకపోవడం, ధాన్యం కొనుగోళ్లపై సహాయనిరాకరణ తదితర సందర్భాల్లో కేంద్రం వైఖరిని తెరాస నిరసించింది. రాష్ట్రపతి ప్రసంగాన్ని బహిష్కరించింది. ప్రధానమంత్రి తెలంగాణ పర్యటనకు రాగా సీఎం దూరంగా ఉన్నారు. ఈ పరిణామాలన్నింటిపై కేసీఆర్, ఠాక్రేలు మాట్లాడుకొని... భాజపాపై ఎదురుదాడికి ప్రణాళిక రూపొందించే వీలుంది. దీంతో పాటు గోదావరి నదిపై వార్ధా బ్యారేజీ నిర్మాణంపైనా చర్చిస్తారని తెలుస్తోంది. ఇప్పటికే తుమ్మిడిహట్టి వద్ద బ్యారేజీ నిర్మాణానికి గతంలో రెండు రాష్ట్రాల మధ్య ఒప్పందం కుదిరింది. దాని స్థానంలో తక్కువ ముంపుతో కూడిన వార్ధా వద్ద బ్యారేజీ నిర్మించాలని తెలంగాణ ప్రతిపాదించింది. నిర్మాణాలు చేపడతామని కేసీఆర్ తెలియజేయనున్నారు. సాయంత్రం నాలుగు గంటలకు కేసీఆర్.. శరద్‌పవార్‌ను ఆయన నివాసంలో కలుస్తారు. పవార్‌తో కేసీఆర్‌కు మంచి అనుబంధం ఉంది. తెలంగాణకు ఆ పార్టీ మద్దతునిచ్చింది. తాజా రాజకీయ పరిణామాల్లో భాజపా విధానాలపై ధ్వజమెత్తుతున్న సీఎం... పవార్‌ను కలిసి తమ ప్రయత్నాలకు మద్దతు కోరనున్నారు. దేశ రాజకీయ పరిణామాలు, భాజపా పాలన, ప్రజావ్యతిరేక విధానాలు, దేశానికి జరుగుతున్న నష్టం గురించి తెలియజేయనున్నారు. సీఎం పర్యటన సందర్భంగా ముంబయి నగరంలో పలు చోట్ల కేసీఆర్ ఫ్లెక్సీలు, కటౌట్లను తెరాస అభిమానులు ఏర్పాటు చేశారు. గతంలో బెంగాల్ సీఎం మమతాబెనర్జీ, తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్‌తో చర్చించారు. కేరళ సీఎం పినరయి విజయన్ హైదరాబాద్‌కు రాగా ఆయనతోనూ కేసీఆర్ సమావేశమయ్యారు. తాజాగా ఠాక్రేతో సమావేశం అనంతరం ఆయన బెంగాల్, తమిళనాడు, కేరళ, ఒడిశా రాష్ట్రాలలో పర్యటించనున్నారు. ముఖ్యమంత్రులతో చర్చించిన అనంతరం దిల్లీ వెళ్లి అక్కడ విపక్ష పార్టీలకు చెందిన ముఖ్యనేతలతో భేటీ అయ్యేఅవకాశాలు కనిపిస్తున్నాయి.

# తెలంగాణ పథకాలు అమలు అద్భుతం

మొదటిపేజీ తరువాయి..

విజయ డెయిరీ జీఎం కామేశ్, మత్స్య శాఖ జేడీ మురళీకృష్ణతో సమావేశమయ్యారు.

ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ పథకాలపై మంత్రి తలసాని ఆయనకు వివరించారు. జీవాల పరిరక్షణ కోసం దేశంలో ఎక్కడా లేని విధంగా వంద సంచార పశువైద్య వాహనాలను ప్రారంభించి, జీవాల వద్దకే వెళ్లి చికిత్సలు అందిస్తున్నట్లు తెలిపారు. అవి వ్యాధుల భారిన పడకుండా వెటర్నరీ బయోలాజికల్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ ఆధ్వర్యంలో ఆరు రకాల వ్యాక్సిన్లను ఉత్పత్తి చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర అవసరాలు తీరిన అనంతరం మిగతా వాటిని ఇతర రాష్ట్రాలకు విక్రయిస్తున్నట్లు చెప్పారు.

సీఎం కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన పలు కార్యక్రమాలు ఆర్థికాభివృద్ధి ఎంతో దోహదపడ్డాయని వివరించారు. కులవృత్తులను ప్రోత్సహించేందుకు, గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయాలను ఉద్దేశంతో గొర్రెల యూనిట్ల పంపిణీ ప్రారంభించామని, అనతికాలంలో ఆశించిన ఫలితాలు లభించాయన్నారు. వ్యవసాయం తర్వాతి స్థానంలో నిలిచే పాడిరంగం అభివృద్ధి, పాడి రైతులను ప్రోత్సహించేందుకు పథకాలు ప్రభుత్వం రూపొందించి, అమలు చేస్తుందన్నారు. ప్రభుత్వరంగంలోని విజయ డెయిరీ పాలు సరఫరా చేసే రైతులకు లీటరు పాలకు అదనంగా రూ.4 చొప్పున ప్రోత్సాహకాన్ని అందిస్తున్నట్లు తెలిపారు. దీని ద్వారా 2.93లక్షల మంది రైతులకు లబ్ది చేకూరుతుందని, ఇప్పటి వరకు రూ.343కోట్లు రైతులకు చెల్లించామన్నారు. కార్యక్రమం తర్వాత డెయిరీకి 1.27లక్షల లీటర్ల నుంచి 3.97లక్షల లీటర్లకు పెరిగిందన్నారు. పాలు, వివిధ రకాల పాల పదార్థాలను ఉత్పత్తి చేసి విక్రయిస్తున్నట్లు చెప్పారు. మేలుజాతి పశుసంపద ను అభివృద్ధి చేయడం ద్వారా పాల ఉత్పత్తిని పెంచాలనే లక్ష్యంతో కృత్రిమ గర్భధారణ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. ఇందుకోసం కరీంనగర్‌లో పశువీర్య ఉత్పత్తి కేంద్రం, నాణ్యత పరీక్షల కోసం ఒక ల్యాబ్‌ను ప్రారంభించినట్లు తెలిపారు. కంసానిపల్లిలో మరో కేంద్రం నిర్మాణ పనులు చివరి దశకు చేరాయన్నారు. అదేవిధంగా మత్స్యకారుల సంక్షేమం, అభివృద్ధి కోసం రాష్ట్రంలోని అన్ని నీటి వనరులలో ఉచితంగా చేప పిల్లలు, మంచినీటి రిజర్వాయర్లలో రొయ్య పిల్లల పంపిణీ చేస్తున్నట్లు వివరించారు. అంతేకాకుండా మత్స్యకారులు చేపలు విక్రయించుకోవడానికి సబ్సిడీ పై వాహనాలు, చేపలు, చేపల వంటకాల విక్రయాల కోసం మొబైల్ రిటైల్ ఫిష్ ఔట్ లెట్ లను సబ్సిడీపై అందజేసిన విషయాన్ని వివరించారు. ఈ సందర్భంగా మంత్రి లోక్‌నాథ్ మాట్లాడుతూ పాడి, రైతులకు ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహం అద్భుతంగా ఉందన్నారు. సిక్కింలోనూ పథకాలు అమలు చేసే విషయాన్ని పరిశీలిస్తామని, ఈ మేరకు సహకారం అందించాలని కోరారు. త్వరలోనే తెలంగాణలో సిక్కిం అధికారులు పర్యటిస్తారని తెలుపగా.. మంత్రి శ్రీనివాస్ యాదవ్ అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు.

# నియామకాల్లో 95 శాతం స్థానికులకే

## అన్ని శాఖలలో స్థానిక రిజర్వేషన్లు అమలు

## రాష్ట్ర ప్రభుత్వం కీలకనిర్ణయం

## అధికారులు ఈనెల 23లోగా నివేదిక పంపాలన్న సీఎస్

తెలంగాణలోని ప్రభుత్వ రంగ సంస్థలు, కార్పొరేషన్లు, కంపెనీలు, సొసైటీల్లో ఉద్యోగ నియామకాలకు 95 శాతం స్థానిక రిజర్వేషన్లు అమలు కానున్నాయి. రాష్ట్రపతి ఉత్తర్వుల



ప్రకారం ఉద్యోగ నియామకాల్లో జూనియర్ అసిస్టెంట్ మొదలు డిప్యూటీ కలెక్టర్ స్థాయి వరకు 95 శాతం స్థానికులకు ఉద్యోగాలు ఉంటాయి. అదే తరహాలో అన్ని ప్రభుత్వ రంగ సంస్థలు, కార్పొరేషన్లు, కంపెనీలు, సొసైటీల్లోనూ స్థానిక రిజర్వేషన్లు అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకు సంబంధించి అన్ని శాఖల కార్యదర్శులకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేశ్ కుమార్ ఆదేశాలు జారీ చేశారు. ఆయా సంస్థల్లో రిజర్వేషన్లు వర్తించేలా చర్యలు తీసుకోవాలని ఉత్తర్వుల్లో స్పష్టంగా చెప్పారు. తక్షణమే అవసరమైన చర్యలు చేపట్టి ఈనెల 23 వరకు సాధారణ పరిపాలనశాఖకు నివేదిక పంపాలని సీఎస్ తెలిపారు.



సోమవారం జరిగే సద్గురు శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 283 వ జయంతి పురస్కరించుకొని ఉత్సవాల ఆహ్వానపత్రిక ను జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్‌కు, మున్సిపల్ చైర్ పర్సన్ భోగ శ్రావణి లకు అందజేసిన జయంతి ఉత్సవ కమిటీ, జిల్లా బంజారా జెఏసి సభ్యులు.



జగిత్యాల మెడికల్ కళాశాల సూపరింటెండెంట్ గా నూతనంగా నియామకమైన డా. రాములు జడ్పీ క్యాంప్ కార్యాలయంలో జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత ని మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. వెంట జగిత్యాల ప్రధాన ఆసుపత్రి సూపర్డెంట్ సుదక్షిణాదేవి ఆర్ ఎంఓ రామకృష్ణ మరియు డా.శ్రీధర్ ఉన్నారు.



జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్‌ను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసిన జగిత్యాల మెడికల్ కళాశాల సూపరింటెండెంట్‌గా నూతనంగా నియామకమైన డా. రాములు

## కార్పొరేటర్ శ్రీకాంత్ ఆధ్వర్యంలో ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు

**కరీంనగర్ ఫిబ్రవరి 19 (ప్రజామంటలు):** ఛత్రపతి శివాజీ జయంతి సందర్భంగా కరీంనగర్ పట్టణంలోని పద్మనగర్‌లో స్థానిక కార్పొరేటర్ బోనాల శ్రీకాంత్ ఛత్రపతి విగ్రహం వద్ద పూలమాల వేసి జయంతి శుభాకాంక్షలు తెలుపడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... అతి త్వరలో ఛత్రపతి శివాజీ జంక్షన్ ఏర్పాటుకు స్థల సేకరిస్తామని, అయితే కరీంనగర్ పట్టణ ఆధునీకరణలో భాగంగా జంక్షన్ ఏర్పాటుకు వేచి చూస్తున్నామని కార్పొరేటర్ బోనాల శ్రీకాంత్ తెలియ జేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డివిజన్ కార్పొరేటర్ బోనాల శ్రీకాంత్, మాజీ సర్పంచ్ గడ్డం శ్రీరాములు, యూత్ క్లబ్ అధ్యక్షులు అంకాలపు రాజు, శ్రీపతి కిరణ్ కుమార్, శ్రీపతి కళ్యాణ్ యూత్ క్లబ్ సెక్రటరీ, శ్రీపతి కిషోర్ కుమార్, కూర్మాచలం సంతోష్ కుమార్, పిస్క మల్లికార్జున్, బత్తుల నాగరాజు, భీమనాథుని రామానుజన్, గడ్డం శివ కుమార్, జిట్టవేణి పరుశరాములు, తదితరులు పాల్గొన్నారు.



కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం కేంద్రంలో సమ్మక్క-సారలమ్మ వన దేవతలను దర్శించుకున్న ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, టిఆర్ఎస్ పార్టీ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు, సుడా చైర్మన్ జీవి రామకృష్ణ రావు, జడ్పీటీసీ లింగపల్లి శ్రీనివాస్ రెడ్డి, శాతరాజు యాదగిరి

## డ్రైవింగ్ శిక్షణపై అవగాహన సదస్సు

**పెగడపల్లి ఫిబ్రవరి 19 (ప్రజామంటలు):** రాష్ట్ర ప్రచార కమిటీ ప్రచార కర్త డా. షేక్ చాంద్ పాషా పెగడపల్లి మండలం సుద్దపెల్లి గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద గ్రామ ప్రజలకు, యువకులకు ఉచిత డ్రైవింగ్ శిక్షణ, భోజన వసతులు గురించి ఈ.జీ.ఎం.ఎం. సంస్థ ద్వారా ఇవ్వబడునని తెలిపారు. ఈ సంస్థ రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్లపల్లి మండపల్లి గ్రామంలో నిర్వహించ బడునని, ఈ



అవకాశాన్ని డ్రైవింగ్ పై ఆసక్తి గల నిరుద్యోగ యువకులు ఉపయోగించుకొని ఉపాధి పొందవచ్చని తెలిపారు. అభ్య ర్థులు 10 వ తరగతి పాస్ లేదా ఫెయిల్ అయి 20 నుండి 28 ఏళ్ల వయసు వారు అర్హులు. ఈ సంస్థకు పెగడపల్లి మండల ఇంచార్జి గా రాచకొండ లక్ష్మణ్ ను నియమించినట్లు డా. షేక్ చాంద్ పాషా తెలిపారు. ఈ కార్యక్రమంలో సుద్దపెల్లి గ్రామ సర్పంచ్ నేరెళ్ళ గంగాధర్, కస్తూరి శ్రీనివాస్, మున్నూరు కాపు సంఘ అధ్యక్షులు, న్యాయవాది శ్రీరాం కరుణాకర్, ఏఎంసి వైయస్ చేర్మన్ తిర్మని రమణ పాల్గొన్నారు.

## డా. రంజన్ బాబు 4వ సంస్కరణ దినోత్సవం

**గొల్లపల్లి ఫిబ్రవరి 19 (ప్రజామంటలు):** జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రంలోని కార్డ్స్ బాలబాట సంస్థ వ్యవస్థాపకులు డా. రంజన్ బాబు 4వ సంస్కరణ దినోత్సవాన్ని నిర్వహించినారు. ఇట్టి కార్యక్రమంలో జగిత్యాల జిల్లా ఆర్.సి.ఓ. గొర్రె జాకబ్ మాట్లాడుతూ.... దళిత దార్శనికుడు విద్య అభివృద్ధి కోసమే



అహర్నిశలు కృషి చేసిన మహనీయుడు తను నమ్మిన సిద్ధాంతాన్ని దళిత జాతి అభివృద్ధికి బాటలు వేస్తున్నారు. చదువు, చదివించు, లక్ష్యాన్ని సాధించు. ఈ భారతదేశానికి మంచి పౌరులుగా ఉండాలంటే ఆర్థిక వ్యవస్థ పేదరిక నిర్మూలన విద్య ద్వారానే సాధ్యమని చాటిచెప్పిన మహనీయుని మధ్యలో తలుచుకొని అశృనివాళి అర్పించారు. ఇట్టి కార్యక్రమంలో ఏసిఓ హరీష్, బాలబాట డివోలు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## దళిత కుటుంబాల్లో వెలుగులు నింపుతున్న 'దళితబంధు'

### మంత్రులు కొప్పుల ఈశ్వర్, గంగుల కమలాకర్

**కరీంనగర్, ఫిబ్రవరి 19 (ప్రజామంటలు):** నిన్న కూలీలు, వాహన డ్రైవర్లుగా పనిచేసిన వారు నేడు వాహనాలకు



యజమానులుగా మారడం గొప్ప విషయమని, దళిత కుటుంబాల్లో వెలుగులు నింపేందుకే రాష్ట్ర ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావు దళిత బంధు పథకం ప్రవేశపెట్టారని, ఈ పథకంతో దళితులు అభివృద్ధి చెందుతారని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. కరీంనగర్ పట్టణంలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ స్టేడియం ఇండోర్ స్టేడియం వద్ద తెలంగాణ దళిత బంధు లబ్ధిదారులకు యూనిట్లను రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి గంగుల కమలాకర్, రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్ తదితరులతో కలసి పంపిణి చేశారు. ఈ సందర్భంగా మంత్రి కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ.... నిన్న కూలీలు, డ్రైవర్లు, క్లీనర్లుగా పనిచేసిన వారు నేడు దళిత బంధు పథకం ద్వారా యజమానులుగా మారడం అభినందనీయమని అన్నారు. దళిత కుటుంబాల్లో వెలుగులు నింపేందుకు ప్రతి కుటుంబానికి రూ.10 లక్షలు అందజేసిన మహానుభావుడు కే.సి.ఆర్. అని కొనియాడారు. దళిత బంధు పథకం ద్వారా దళిత కుటుంబాలకు ప్రభుత్వంపై నమ్మకం ఏర్పడిందని అన్నారు. 146 మంది లబ్దిదారులకు 63 యూనిట్లుగా, 51 హార్వెస్టర్లు,4 జేసిబిలు,6 డిసిఎం వ్యాన్ లు, 1 ట్రాక్టర్, 1 వరి నాటు వేసే యంత్రంను మంత్రులు పంపిణీ చేశారు.అర్హులైన లబ్దిదారులు స్వయం ఉపాధిగా లాభసాటి యూనిట్లను ఎంపిక చేసుకొని ఆర్థికంగా ఎదగాలని మంత్రి ఆకాంక్షించారు. దళిత బంధు పథకం నిరంతర ప్రక్రియ అని తెలిపారు. రాష్ట్ర బీసీ సంక్షేమ, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ మాట్లాడుతూ.... దళిత బంధు పథకం దళితుల జీవితాల్లో వెలుగులు నింపుతుందని అన్నారు. మంత్రులుగా తాము లబ్ధిదారులకు యూనిట్లను పంపిణీ చేసే అవకాశం కల్పించినందుకు ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపారు. దళిత కుటుంబాలు ఒక్క రూపాయి పెట్టుబడి లేకుండా వారికి ప్రభుత్వం దళిత బంధు పథకం ద్వారా యూనిట్లను మంజూరు చేయడం దళితుల జీవితాల్లో బంగారు భవిష్యత్తును నెలకొల్పుతుంది అని అన్నారు. జిల్లా కలెక్టర్ ఆర్ వి కర్ణన్ మాట్లాడుతూ.... దళిత బంధు పథకం ద్వారా అందుకున్న యూనిట్లతో అభివృద్ధి చెందాలని అన్నారు. కుటుంబ మంతా కష్టపడుతూ యూనిట్లను సక్రమంగా నడిపించు కోవాలని, తద్వారా నలుగురికి ఆదర్శవంతంగా మారాలని లబ్ధిదారులకు సూచించారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని గొప్పగా ఎదగాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పి చైర్ పర్సన్ కనుమల్ల విజయ, ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి, ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్, మేయర్ వై. సునీల్ రావు, హుజురాబాద్ నియోజకవర్గ నాయకుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గరిమ అగర్వాల్, అసిస్టెంట్ కలెక్టర్ హుజురాబాద్ ఇన్చార్జ్ ఆర్డీవో మయాంక్ మిట్టల్, కరీంనగర్ ఆర్డీఓ ఆనంద్ కుమార్, ఎస్సీ కార్పొరేషన్ ఈ.డి. సురేష్, ఉప రవాణా శాఖ కమిషనర్ చంద్రశేఖర్ గౌడ్, ఎంవిఐ మహమ్మద్ సిరాజ్, నెహ్రూ యువ కేంద్ర జిల్లా కోఆర్డినేటర్ రాంబాబు, క్లస్టర్ అధికారులు, యూనిట్ల గ్రౌండింగ్ అధికారులు పాల్గొన్నారు.

## మన ఊరు-మన బడి సమీక్ష

**జగిత్యాల ఫిబ్రవరి 19 (ప్రజామంటలు):** మన ఊరు - మన బడి కార్యక్రమాన్ని అమలు చేసే బాధ్యత మన అందరి పై ఉన్నదని జిల్లా పరిషత్ ఛైర్మెన్ సంబంధిత అధికారులకు, ప్రజా ప్రతినిధులకు తెలిపారు. శనివారం జిల్లా పరిషత్



కార్యాలయంలో మన ఊరు-మన బడి కార్యక్రమం అమలుపై చైర్ పర్సన్ సంబంధిత శాఖ అధికారులతో కలిసి సమీక్ష నిర్వహించారు. మన ఊరు-మన బడి కార్యక్రమం కింద ప్రభుత్వ పాఠశాలల్లో 12 అంశాల్లో పనులు చేపట్టడం జరుగుతుందని అన్నారు. వీటిలో ప్రహరి గోడ, కిచెన్ షెడ్డు, డిజిటల్ విద్య, నీటి సదుపాయంతో టాయిలెట్స్, త్రాగునీటి సౌకర్యం, గ్రీన్ చాక్ బోర్డులు, ఫర్నిచర్, పాఠశాలకు పెయింట్ వేయడం, శిథిలావస్థలో ఉన్న గదులకు బదులుగా అదనపు తరగతి గదుల నిర్మాణం, విద్యుదీకరణ, మరమ్మతులు, డైనింగ్ హాల్ ఏర్పాటు అంశాలను పరిగణనలోకి తీసుకోవాలని స్పష్టం చేశారు. జిల్లాలోని విద్యాశాఖ అధికారులు, ఎంఈఓ లు, ఎమ్మెల్యే, ప్రజా ప్రతినిధులు, తమ తమ నియోజకవర్గంలోని మండలాల పరిధిలో మొదటి దశలో ఎంపిక చేసిన పాఠశాల నిర్వహణ కమిటీ చైర్మన్ లతో వెంటనే సమావేశం నిర్వహించి మన ఊరు మన బడి కార్యక్రమం పై అవగాహన కల్పించాలని ఆదేశించారు. జగిత్యాల జిల్లాలో మొదటి దశలో ఎంపిక చేసిన 274 పాఠశాలలను సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి చేపట్టవలసిన పనుల ప్రతిపాదనలు సిద్ధం చేయాలని జెడ్పి ఛైర్మెన్ సూచించారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మిషన్ రేటు పెరిగిందని, విద్యార్థులకు అవసరమైన వసతుల కల్పన దిశగా చర్యలు తీసుకోవాలని, జిల్లాల్లోని ఎమ్మెల్యేలు, ఎంపీపీలు, జెడ్పి టీసీలు మరియు ఇతర ప్రజా ప్రతినిధులు సొంత కార్యక్రమంగా భావించి పని చేయాలని జెడ్పి ఛైర్మెన్ పిలుపునిచ్చారు. ప్రభుత్వం అందించే నిధులను సమర్థవంతంగా వినియోగించు కుంటూ ప్రభుత్వ లక్ష్యం సాధించే దిశగా కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపిలు, జెడ్పిపీటీసీలు, జడ్పీ సీఈఓ వరధారాజన్, డిఈఓ జగన్మోహన్ రెడ్డి మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## సఖితో బాధిత మహిళలకు భరోసా

### రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్
### సఖి కేంద్ర భవన నిర్మాణంకు శంకుస్థాపన

**జగిత్యాల ఫిబ్రవరి 19 (ప్రజామంటలు):** ఆపదలో ఉన్న అతివలకు జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కొనసాగుతున్న సఖి కేంద్రం భరోసా కల్పిస్తుందని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు.శనివారం జిల్లా కేంద్రంలోని నూతన కలెక్టరేట్ సమీపంలో సఖీ కేంద్రానికి శాశ్వత భవన నిర్మాణానికి మంత్రి కొప్పుల ఈశ్వర్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.... తాత్కాలిక భవనములో కొనసాగుతున్న సఖి కేంద్రం ఇబ్బందులు గమనించి అన్నివసతులతో 8 గుంటల ప్రభుత్వ స్థలంలో రూ.48 లక్షల నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. సఖి కేంద్రానికి అండగా నిలుస్తున్న ఎస్పీ సింధూ శర్మను అభినందించారు. ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లాడుతూ సఖి కేంద్రం జిల్లాలో బాధిత మహిళలకు, యువతులకు అండగా నిలుస్తున్నాదని, నిరాదరణకు గురైన వృద్దులకు, మహిళలకు తోడ్పాటు అందిస్తోందన్నారు. తెలంగాణ ప్రభుత్వం మహిళలకు రక్షణ కవచంలా నిలుస్తూ భరోసా నిస్తోందన్నారు.

సఖి కేంద్రాన్నీ నిర్వహిస్తున్న సిబ్బందిని అభినందించారు. జిల్లాలో వృద్దుల సేవలకు డే కేర్ సెంటర్ ఏర్పాటు చేయాలని జిల్లా సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ మంత్రి ఈశ్వర్ ను కోరగా వెంటనే స్పందించి జిల్లా సంక్షేమ శాఖ అధికారిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో



జిల్లా పరిషత్ చైర్మన్ దావ వసంత, రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ రాజేశం గౌడ్, గ్రంధాలయ చైర్మన్ చంద్రశేఖర్ గౌడ్, మున్సిపల్ చైర్మన్ శ్రావణి, ఎస్పీ సింధూ శర్మ, అదనపు కలెక్టర్ లత, ఆర్డీవో మాధురి, జిల్లా సంక్షేమ అధికారి నరేష్, సఖి సీఈవో జయశ్రీ, సఖి సలహాదారు ,సీనియర్ సిటిజెన్స్ జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్, సఖి అడ్మిన్ మనీల, సీనియర్ సిటిజెన్స్ జిల్లా కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం, కౌన్సిలర్లు అధికారులు, ప్రజాప్రతినిధులు, సఖి సిబ్బంది, పాల్గొన్నారు.

## ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్

### దేశభక్తికి నిలువెత్తు నిదర్శనం శివాజీ మహారాజ్

**జగిత్యాల ఫిబ్రవరి 19 (ప్రజామంటలు):** చత్రపతి శివాజీ మహారాజ్ జయంతిని పురస్కరించుకొని పట్టణ 29 వార్డులో చత్రపతి శివాజీ విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ మరియు మున్సిపల్ చైర్ పర్సన్ డా. భోగ శ్రావణి ప్రవీణ్. ఈ సందర్భంగా మాట్లాడుతూ....శివాజీ జయంతి సందర్భంగా శనివారం విగ్రహ ఆవిష్కరణ చేయటం జరిగిందనీ, శివాజీ ధీరత్వం, పోరాట పటిమ, రాజ నీతి, పరిపాలన దక్షత అందరికీ ఆదర్శమని, నేను స్వయానా మహా రాష్ట్ర మరియు వారు జయించిన పలు ప్రదేశాల్లో పర్యటిం చానని వారి చరిత్ర చాలా గొప్పదని, శివాజీ మహారాజ్ ఆంధ్ర శ్రీశైలం వచ్చినపుడు అమ్మవారికి పూజలు చేయటం వారికి అమ్మవారు ఖడ్గ బహుకరణ చేయటం చరిత్ర తెలియజేస్తుంది అని, తెలంగాణ రాష్ట్రంలో అన్ని మతాల వారిని గౌరవిస్తూ ముఖ్యమంత్రి అనేక కార్యక్రమాలు చేపట్టారని, మనం ఒక హిందువుగా గర్విస్తునే ఇతర మతాలను గౌరవించడం మన సంప్రదాయం అని అన్నారు. వారు భారత దేశాన్ని పరాయి దేశస్తులు నుండి కాపాడడం వంటి గొప్ప గుణాలను మనం నేర్చుకోవాలని అని,విగ్రహా ఏర్పాటు మాత్రమే కాకుండా శివాజీ ఆదర్శాలను అనుసరించాలి అని, విగ్రహా ఆవిష్కరణకు తనను ఆహ్వానించిన ఇక్కడి యువతకు, పెద్దలకు ధన్యవాదాలు మరియు వారికి శుభాకాంక్షలు అని అన్నారు. ఈ కార్య క్రమంలో స్థానిక కౌన్సిలర్ పంబాల రాము, తెరాస పట్టణ అధ్యక్షుడు గట్టు సతీష్, వైస్ చైర్మన్



గోలి శ్రీనివాస్, కౌన్సిలర్లు తోట మల్లికార్జున్, బొడ్ల జగదీష్, అవారి శివకేసరి బాబు,ప్రధాన కార్యదర్శి అల్లాల ఆనంద్ రావ్, నాయకులు అల్లాల దామోదర్ రావ్, బాలే శంకర్, సమిండ్ల శ్రీనివాస్, కూతురు శేఖర్, డిష్ జగన్, మ్యాకల పవన్, జైనపురం రాజు, శ్రీకాంత్, క్రాంతి, శీను, బాబు, లింగన్న, నవీన్ 29వార్డు యూత్ సభ్యులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## శివాజీ మహారాజ్ జయంతి, బైక్ ర్యాలీ

**జనగామ ఫిబ్రవరి 19 (ప్రజామంటలు):** జనగామ జిల్లా పెంబర్తి గ్రామ శాఖ భజరంగదళ్ ఆధ్వర్యంలో చత్రపతి శివాజీ 393 వ జయంతిని శనివారం ఘనంగా నిర్వహించారు. హనుమాన్ గుడి నుండి రామాలయం మీదుగా శ్రీ వెంకటేశ్వర స్వామి గుడి వరకు పురవీధులలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా భజరంగదళ్ కార్యకర్తలు మాట్లాడుతూ.... శివాజీ చాలా గొప్ప వ్యక్తి అని, తన వ్యక్తిత్వాన్ని యువత ఆదర్శంగా తీసుకొని ఉన్నత శిఖరాలను చేరుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సోమిశెట్టి లక్ష్మణ్, సల్ల సతీష్, గుండా రాజు, బండ శ్రీనివాస్, తోట భాను, అంబాల విజయ్, చల్లగురుగుల సాయి కిరణ్, గుంటిపల్లి కార్తీక్, రాగి ప్రశాంత్, చిన్నబోయిన విఘ్నేష్, బంద్రు రాజు, మంద మణికంఠ, మంద మహేష్, బూర్గుల ప్రవీణ్, బండ మల్లిఖార్జున్, బంద విఘ్నేష్ పాల్గొన్నారు.

## నాయీబ్రాహ్మణ సంఘం నూతన అధ్యక్షులు గర్షకుర్తి రాజయ్య

**చొప్పదండి ఫిబ్రవరి 19 (ప్రజామంటలు):** చొప్పదండి పట్టణ నాయీ బ్రాహ్మణ సంఘం నూతన కార్యవర్గ కమిటీని శనివారం రోజున చొప్పదండిలో సంఘం సభ్యుల సమక్షంలో ఎన్నుకోవడం జరిగింది. ఎన్నుకోబడిన నూతన కార్యవర్గం: అధ్యక్షులుగా గర్షకుర్తి రాజయ్య, ఉపాధ్యక్షుడుగా శ్రీగాధ రాజు, ప్రధాన



కార్యదర్శిగా శ్రీగాధ నారాయణ, కోశాధికారిగా గర్వకుర్తి కనుకయ్య, సంయుక్త కార్యదర్శిగా గర్షకుర్తి రమేష్ ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షుడు రాజయ్య మాట్లాడుతూ.... తనపై నమ్మకంతో ఎన్నుకున్న వారికి కృతజ్ఞతలు తెలిపారు. నాయి బ్రాహ్మణ సమస్యలపై పోరాడుతానని సంఘం బలోపేతానికి తనవంతు కృషి చేస్తానని తెలిపారు. నూతన కమిటీకి సంఘ సభ్యులు అభినందనలు తెలిపారు.

## సమ్మక్క సారలమ్మలను దర్శించుకున్న డిప్యూటీ మేయర్

**కరీంనగర్, ఫిబ్రవరి 19 (ప్రజామంటలు):** కరీంనగర్ రేకుర్తి లోని సమ్మక్క సారలమ్మ అమ్మవార్లను శనివారం కరీంనగర్ పట్టణ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ చల్ల స్వరూప రాణి హరిశంకర్ కుటుంబ సభ్యులతో కలిసి దర్శనం చేసుకొని అమ్మవార్లకు మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక



కార్పొరేటర్లు సుధగోని మాధవి కృష్ణ గౌడ్, ఏదుల్ల రాజశేఖర్, ఆలయ వ్యవస్థాపక కమిటీ చైర్మన్ పిట్టల శ్రీనివాస్, ఈవో, కరీంనగర్ జిల్లా టిఆర్ఎస్వి కోఆర్డినేటర్ పొన్నం అనిల్ కుమార్ గౌడ్, మాజీ కార్పొరేటర్ నలువాల రవీందర్ మరియు టిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## పల్లె ప్రకృతి వనం ప్రారంభించిన చేసిన ఎమ్మెల్యే

**జగిత్యాల అర్బన్ ఫిబ్రవరి 19 (ప్రజామంటలు):** జగిత్యాల అర్బన్ మండల ధరూర్ గ్రామంలో పల్లె ప్రకృతి వనం, వైకుంఠ ధామం, కంపోస్ట్ షెడ్డు లను ప్రారంభించి రూ. 5 లక్షల తో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు భూమిపూజ చేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్. అనంతరం సీఎం సహాయ నిది ద్వారా



మంజూరైన 2 లక్షల విలువగల చెక్కులను ముగ్గురు లబ్దిదారులకు ఎమ్మెల్యే అందజేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ మహేష్, ఏఎంసి చైర్మెన్ దామోదర్ రావు, పాక్స్ చైర్మెన్ మహిపాల్ రెడ్డి, సర్పంచ్ ప్రభాకర్, ఉప సర్పంచ్ మహేష్, మండల పార్టీ అధ్యక్షుడు సురేందర్ రావు, పాక్స్ వైస్ చైర్మన్ సురేందర్, రైతుబంధు మండల కన్వీనర్ రవీందర్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు వెంకన్న, గ్రామ రైతు బందు కన్వీనర్ బుచ్చిరాజం, ఎంపిడిఓ స్వరూప రాణి, శ్రీనివాస్ రావు, లక్ష్మన్, తదితరులున్నారు.

## నర్సింగాపూర్‌లో ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహావిష్కరణ

**జగిత్యాల రూరల్ ఫిబ్రవరి 19 (ప్రజామంటలు):** చత్రపతి శివాజీ మహారాజ్ జయంతిని పురస్కరించుకొని జగిత్యాల రూరల్ మండలం నర్సింగాపూర్ గ్రామంలో చత్రపతి శివాజీ విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ మరియు జడ్పీ చైర్ పర్సన్ దావ వసంతసురేశ్. ఈ కార్యక్రమంలో



ఎంపీపీ రాజేంద్రప్రసాద్, మార్కెట్ కమిటీ చైర్మన్ దామోదర్ రావు, ప్యాక్స్ చైర్మన్ మహిపాల్ రెడ్డి, రైతు బంధు మండల కన్వీనర్ రవీందర్ రెడ్డి,ప్యాక్స్ వైస్ ఛైర్మన్ సురేందర్, సర్పంచ్ సరోజన మల్లారెడ్డి, ఎంపీటీసీ మహేష్, మున్నూరు కాపు యువజన నాయకులు, గ్రామస్తులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థికమాంద్యం నుంచి ప్రజలను బయట పడేయాలి !

కరోనా థర్డ్‌వేవ్ ప్రభావం ఎంతకాలం ఉంటుందో అన్న భయాలు తొలగిపోతున్నాయి. కేసుల సంఖ్య 25వేల దిగువకు చేరుకోవడం..మరణాల సంఖ్య నామమాత్రంగా ఉండడం ఊరట కలిగించే అంశం. తొలి,మలి దశల్లో లాగా ఆస్పత్రులకు వెళ్లడం..లక్షలు ఖర్చుపెట్టి శవాలను తెచ్చుకున్న దుర్ఘటను లేకుండా పోయాయి. కరోనా వచ్చిందంటే మామూలుగా దగ్గు జలుబు స్థాయికి చేరుకోవడంతో ప్రజలు ఊపిరి పీల్చుకుంటు న్నారు. ఈ క్రమంలో ఇక ఆర్థిక మాంద్యం తొలగి ప్రజలు మళ్లీ తమ పనులపై దృష్టి పెడుతున్నందున ప్రభుత్వాలు కూడా ప్రజలకు చేదోడు వాదోడుగా ఉండాలి. ఉద్యోగాల కల్పన, ఉపాధి పథకాల పెంపు, బ్యాంకుల చేయూత తదితర విషయాల్లో ప్రభుత్వాలు సత్వర నిర్ణయాలు తీసుకోవాలి. ఆర్థిక పునరుజ్జీవ పథకాలను ప్రోత్సహించాల్సి ఉంది. ఇప్పటికే నిరుద్యోగం పెరిగి యువత ఆందోళనలో ఉన్నారు. అలాగే మందులు,ఇతర వస్తువుల ధరలు భారీగాపెరిగాయి. వీటిని తగ్గించేలా చర్యలు తీసుకోవాలి. ప్రజల నిత్య జీవన ఖర్చులు బాగా పెరిగినందున అందుకు తగ్గట్‌ఉలగా ప్రభుత్వాలు చర్య తీసుకోవాలి. నాలుగైదు నెలల క్రితం ప్రపంచ వ్యాప్తంగా వైరస్ వ్యాప్తి మళ్లీ పెరగడం ఆందోళన కలిగించింది. ఒమ్రైక్రాన్ కొత్త వేరియంట్ విజృంభణతో మళ్లీ ఆంక్షల దిశగా అనేక దేశాలు పయనించాయి. ప్రపంచ దేశాల మధ్య రాకపోకలు స్తంభించాయి. కొన్ని దేశాలు పట్టణాల మధ్య రాకపోకలను కూడా నిషేధించాయి. అంతర్గత విమాన సర్వీసులను రద్దు చేశాయి. అంతర్జాతీయ విమానాశ్రయాలన్నీ జనాలు లేక బోసిపోయాయి. మరోమారు ప్రపంచం స్తంభిస్తే ఉత్పత్తి పడిపోవడం, వస్తు వినియోగం పెరిగే ప్రమాదం ఏర్పడుతుందా అన్న భయాలు వచ్చాయి. ఇక విదేశాల నుంచి వస్తున్న వారి కారణంగానే మనదేశంలో ఒమ్రైక్రాన్ కరోనా సంఖ్య పెరుగడం ఆందోళన కలిగించింది. మూడు లక్షల వరకు పోయిన కేసుల సంఖ్య క్రమంగగా తగ్గుతూతగ్గుతూ ఇప్పుడు 25 వేలకు చేరుకోవడంతో ప్రజలు,ప్రభుత్వాల ఊపిరి పీల్చుకుంటున్నాయి. కరోనా తీవ్రత కారణంగా మార్కెట్ల పతనం కొనసాగింది. ఇంతకాలం అంటే గత రెండేల్లుగా కుంగిపోయిన రంగాలను పునరుద్ధరించాలి. అందుకు అవసరమైన ఆర్థిక ప్యాకేజలీలు అందదించాలి. డాలర్‌తో రూపాయి మారకం విలువ మాత్రం తగ్గడం లేదు. ఇది కూడా మన ఆర్థిక వ్యవస్థకు భారంగానే చూడాలి. ఇప్పటికే వ్యాపార, వాణిజ్యాలు మొత్తం దెబ్బతింటున్నాయి. చిరు వ్యాపారులు ఆదాయం లేక చితికి పోయారు. ప్రజలు ఇళ్లకే పరిమితం కావడం ఇష్టం లేక ..గత్యంతరం లేక యధావిధిగా తమ జీవనాధారం కోసం పనుల్లో దిగక తప్పడం లేదు. రానున్న రోజుల్లో పెట్రోల్,డీజిల్ ధరుల అందుబాటులో ఉంటాయా లేదా అన్న భయాందోళనలో ప్రజలు ఉన్నారు. ఇప్పటికే నిత్యావసర సరుకుల ధరలు స్వారీ చేస్తున్నాయి.

కరోనా కారణంగా అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థ మాంద్యంలోకి ప్రవేశించింది. కరోనా ప్రతాపంతో ప్రపంచ వృద్ధి రేటు దారుణంగా పడిపోయింది. ఆయా దేశాలు తమవంతుగా ఆర్థికవృద్ధికి చర్యలు తీసుకుంటున్నారు. కరోనా ప్రభావం ఉపాధి, ఉద్యోగుల పనిగంటలు, వేతనాల కోతలకు దారితీసింది. ఇప్పుడిప్పుడే కోలుకుంటున్న క్రమంలో ఆర్థికవృద్ధి చర్యలకు ఊతమియ్యాలి. ఉపాధి రంగాలకు విరివిగా రుణాలు అందివ్వాలి. రైలు, విమానయాన రంగాలను పటిష్టంగా ముందుకు తీసుకుని పోవాలి. పర్యాటక రంగాన్ని బలోపేతం చేసేలా చూడాలి. అంతర్జాతీయ విమానాల రాకపోకలకు అనువుగా నిర్ణయాలు తీసుకోవాలి. సెకండ్ వేవ్ సృష్టించిన విపత్తును తలచుకుంటేనే జనం వణికి పోతున్నారు. ఆక్సిజన్ లేమి, వైద్య సదుపాయాల కొరత, అరకొర టీకాలు ప్రజల ప్రాణాలకు భద్రత లేకుండా చేశాయి. కుటుంబాలనే పోగొట్టుకున్న అభాగ్యులకు ఎక్స్‌గ్రేషియా చెల్లించే విషయంలో కేంద్రం పారదర్శకంగగా ఉండాలి. కేంద్రం ప్రేక్షక పాత్ర వహించకుండా పటిష్ట చర్యలు



ప్రతిరోజూ లక్షల్లో పాజిటివ్ కేసులు, వేలల్లో మరణాలు జనాన్ని వణికించాయి. తాజా వేరియంట్ అంత ప్రమాదకారి కాదని రుజువయ్యింది. అయితే జాగ్రత్తగా ఉండాలని మరోవైపు వస్తున్న హెచ్చరికల మధ్య ప్రజలు నిత్య జాగగరూకతతో ఉండాలి. కోవిడ్‌తో కుటుంబాలకు తీసుకోవాలి. ప్రజలకు అండగా నిలవాలి. గతంలో ఎదురైన పరిణామాల రీత్యా ముందస్తు సన్నద్ధతకు కేంద్ర ప్రభుత్వం వేగంగా కదలాల్సిన అవసరం ఉంది. పోషకాహారం విషయంలోనూ, ఆకలి సమస్యలోనూ మన దేశం ఎక్కడో అట్టడుగున ఉందని ప్రపంచ స్థాయి ర్యాంకింగ్ సంస్థలు కుండబద్దలు కొట్టాయి. ప్రజల తలసరి ఆహార వినియోగం ఏడేళ్ల బిజెపి జమానాలో ఏకంగా తొమ్మిది శాతం తగ్గిపోయిందని ఎన్ఎస్ఎస్ సర్వే బట్ట బయలు చేసింది. కరోనా వేరియంట్లను ఎదుర్కోవాలంటే ప్రజల్లో రోగనిరోధక శక్తి ఉండాలి. కోట్లాది మంది ఆకలితో అలమటిస్తున్న వేళ వారిలో ఇమ్యూనిటీని ఆశించడం వంచన. ఇకపోతే వేరియెంట్ ఏదైనాప్రతి ఒక్కరూ పారిశుద్ధ్యంపై దృష్టి సారించడంతోపాటు మాస్క్ ధరించాలని, భౌతికదూరం పాటించాలని సూచించారు. ప్రతి ఒక్కరూ కరోనా వ్యాక్సినేషన్ రెండు డోసులను వేయించుకోవాలని సూచించారు. ఓవైపు ప్రజలు జాగ్రత్తలు తీసుకుంటూనే సాధారణఙ జీవితం కోసం పనిచేసుకోక తప్పదు. అయితే మార్కెట్÷–లో అవకాశాలను పెంచాలి. అవివుంటే తప్ప ప్రజలు ముందుకు సాగలేదు. సరళీకరణ చర్యలతో ప్రజలక ఆర్థిక స్థితిగతులుపెరిగేలా చేయాలి. దేశ ఆర్థికరంగానికి ఇది దోహదపడేలా ఉండాలి. అవసరమైతే ప్రజలకు నగదు బదిలీలుల పెద్ద ఎత్తున చేపట్టాలి. బ్యాంకులు ఉదారంగగా ఉండేలా చూడాలి. ప్రజలు ముఖ్యంగా యువత కూడా ఉపాధిరంగాలను ఎంచుకునేలా చేయాలి. అప్పుడే కరోనా అనంతర దుష్ఫలి తాలను ఎదుర్కోగలం. ప్రజలు పనుల్లో పడితే.. ఉపాధి పనులు జరుగుతుంటే ఆర్థిక అసమనాతలు కొంతయినా తొలగిపోతాయి. ఆ దిశగా సత్వరచర్యలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూనుకోవాలి.




## సాహితీ ప్రేమికులైన పాఠకులకు ప్రత్యేకం

" ప్రజా మంటలు" తెలంగాణ జాతీయ దినపత్రికలో ప్రతి రోజు, " నేటి కథ" శీర్షికన ఒక కథను ప్రచురించనున్నామని తెలుపుటకు సంతోషిస్తున్నాం. రచయితలు తమ కథలను mantalukathalu@gmail.comకు పంపవచ్చు...

–ఎడిటర్.

## ఎదిగేకొద్దీ ఒదిగి ఉండాలి

రంగాపురం తోటలో రకరకాల మొక్కలు ఉండేవి. గులాబీలు, చామంతులు,బంతి మొదలైన పూల మొక్కలతో పాటు క్రోటన్స్ మొక్కలు కూడా ఉండేవి. అయితే క్రోటన్స్ పూలు పూయకపోయినా చాలా ఎత్తు పెరిగేవి. గులాబీలు, చామంతులు, బంతులు పూల గుత్తులతో, మొగ్గలతో కురుచుగా ఉన్నప్పటికీ చూపరులను ఆకట్టుకునేవి. క్రోటన్స్ మొక్కలకు మాత్రం పూలు పూసే మొక్కలను చూస్తే అసూయ గా ఉండేది.

ఒకరోజు క్రోటన్స్ మొక్కలు పూలు పూసే మొక్కలతో.... " మీరు ఎప్పుడూ పూలగుత్తులతో , మొగ్గలతో బరువుగా ఉంటారు. దానివల్ల పైకి ఎదగకుండా పొట్టిగా కనిపిస్తారు. మేమూ చూడు పొడుగ్గా ఉంటాము . గాలికి అటూ ఇటూ ఊగుతూ నాట్యం చేస్తూ ఆనందంగా కనిపిస్తాము " అంటూ హేళన చేస్తూ మాట్లాడినవి . దాని మాటలు విన్న చిన్న మొక్కలు అన్నీ బాధ పడ్డాయి. అప్పుడు ఒక బంతి మొక్క మిగతా మొక్కలతో " మీరేమి బాధపడకండి. క్రోటన్స్ మొక్కలకు పొగరు తగ్గే ఓ రోజు



వస్తుంది. ఓపికతో చూస్తూ ఉండమని చెప్పింది".

ఇంతలో ఒక రోజు ఆ తోట యజమాని రాఘవరావు వచ్చి తోటమాలి తో " చూడు రంగయ్య! మన తోటలో మొక్కలన్నీ ఇష్టం వచ్చినట్లుగా పెరిగాయి. చూస్తే బాగా లేదు. వాటన్నిటినీ ఒక క్రమ పద్ధతిలో కత్తిరించి తోట శుభ్రంగా ఉండేటట్లు చూడు. వచ్చే ఆదివారం బడి పిల్లలు అందరూ వనభోజనాలకి ఇక్కడికి వస్తారు " అని చెప్పాడు.

వెంటనే తోటమాలి పొడవుగా ఇష్టమొచ్చినట్లు పెరిగిన క్రోటన్స్ మొక్కల యొక్క కొమ్మలను కత్తిరించాడు. పూలు పూసే చిన్న మొక్కలను కత్తిరించకుండా పాదులు చేసి నీళ్ళు పోశాడు . అవి వంగకుండా కర్ర సహాయంతో నిటారుగా ఉండేటట్లు చేశాడు. ఇప్పుడు క్రోటన్స్ మొక్కలు బంతి, గులాబీల మొక్కల కన్నా చిన్నవిగా కనిపిస్తున్నాయి. తోట అందంగా తయారయింది. బడి పిల్లలు కూడా వచ్చి పూల మొక్కలన్నింటిని తాకుతూ ఆనందపడ్డారు. పిల్లల స్పర్శ తగిలిన పూల మొక్కలన్ని సంతోష పడ్డాయి. అప్పుడు కానీ క్రోటన్స్ మొక్కలు ఆలోచనలో పడి, బంతులు, చేమంతులు, గులాబీలు తమ పూల బరువుతో పాటు తోటలో అందంగా ఉంచే బాధ్యతను తీసుకున్నాయి.మేము ఏ బాధ్యత లేకుండా గాలివాటంగా అడ్డదిడ్డంగా పెరిగాము. అందుకే మమ్మల్ని చిన్నవిగా కత్తిరించారు. కనీసం స్కూల్ పిల్లలు కూడా మమ్మల ముట్టుకోలేదు అని బాధ పడినవి. వాటి బాధను అర్థం చేసుకున్న పూల మొక్కలు క్రోటన్స్ తో... " మనమందరమూ ఈ తోటలోని మొక్కలమే . ఎవరం ఎక్కువ తక్కువ కాదు. చూసే దృష్టిని బట్టి అందం కనిపిస్తుంది. దేని ప్రయోజనం దానికే ఉంటుంది. మీరేమి బాధపడకండి. తొందరలోనే మీరు కూడా మా కన్నా ఎత్తుకు ఎదుగుతారు. ఎదిగిన కొద్దీ ఒదిగి ఉండాలన్న భావం ఉంటే చాలు. " అని ఊరడించాయి.

వెంటనే క్రోటన్స్ మొక్కలన్నీ తలదించుకుని....

"ఈ పూల మొక్కల నుండి మేము చాలా నేర్చుకోవాలి. ఎత్తుగా ఉన్నామన్న భావనతో ఆనాడు పొగరుగా మాట్లాడడం జరిగింది. తోటి మొక్కలను అవమాన పరిచాము.ఇప్పుడు పొట్టిగా అయిపోయామని బాధపడుతుంటే, చిన్న చిన్న పూల మొక్కలన్ని మా వద్దకు వచ్చి మమ్ముల్ని ఓదార్చి పొడుగ్గా ఉన్నా, లావుగా ఉన్నా పొట్టిగా ఉన్నా తోటలోని మొక్కలన్నీ సమానమేనని మాకు తెలియజేశాయి. అప్పుడు ఎంత ఎదిగినా ఒదిగి ఉన్నప్పుడే గౌరవము ఉంటుందని గ్రహించాయి.

– కోమటి రెడ్డి బుచ్చిరెడ్డి, :94415 61655

# సమ్మక్క పుట్టినిల్లు జగిత్యాల జిల్లా

సమున్నత ఆశయ సాధనకోసం జీవితాలను త్యాగం చేసిన సమ్మ క్క, సారలమ్మలను దైవాంశ సంభూ తులుగా ఉత్తర తెలంగాణ జాన పదులు ఆరాధ్య దైవాలుగా కొలవడం సదాచారంగా ఉంది. అయితే సమ్మక్క పుట్టువు నొందినది అవిభక్త కరీంనగర్ జిల్లా, నేటి విభక్త జగిత్యాల జిల్లా కావడం విశేషం. సమ్మక్క పొలవాసను పాలించిన మేడరాజు ఏకైక పుత్రిక కావడం గమనార్హం.

కాకతీయులలో మూడవ రాజైన రెండవ బేతరాజు, మహా మండలే శ్వర మేడరాజుకు సామంతుడని శాసనాధారులున్నాయి. బేతరాజు తర్వాత రెండవ ప్రోలరాజు రాజై, జగిత్యాల సమీప పొలవాస రాజ్యా న్ని ఏలే మేడరాజును గెల్చి, సామం తునిగా నిలిపాడని, అలాగే మంత్రకూటపు (మంథెన) రాజైన గుండె రాజును గుండారం వద్ద ఓడించి, అవమాన పరిచా దని, గుండెరాజు, మేడరాజు అన్నద మ్ములని పరిశోధనలు జరిగాయి. ప్రోలుని తర్వాత రాజైన కాకతీయ రుద్రుడు నగునూరుపై దండెత్తి దొమ్మ రాజును ఓడించాక, పొల వాసపై దండెత్తగా, మేడ రాజు పారిపోగా, హుస్నాబాద్ సమీప ఆకునూరుకు చేరుకుని, మూల సైనిక బలంతో మైళగి దేవుని కళ్యాణి వరకు తరిమిన క్రమంలో, రుద్రరాజు స్వతంత్రుడైన సందర్భంలో, యావదాంధ్రదేశం రుద్రుని పాలన కిందకు 1162లో వచ్చినట్లు చరిత్రకారులు తెలుగు ప్రజలం దరిని ఒక్కటిగా చేసిన సంవత్సరంగా గుర్తించారు. మేడరాజు తమ్ముడగు ఏడెరాజు వేయించిన శాసనం రామగుండం వద్ద లభించుటచే ఏడెరాజు ఆ ప్రాంత సామంతుడుగా ఉండినట్లు అభిప్రాయాలున్నాయి. గణపతి దేవుని కాలాన కరీంనగర్ జిల్లా మొత్తం సామంత పల్లవుల పాలన లో ఉండెనని తెలుస్తున్నది. గణప తి



దేవుని తర్వాత రుద్రమ సింహాస నమెక్కింది. కాకతీయులలో చివరి వాడు ప్రతాప రుద్రుడు.

స్థానిక కథనాల ప్రకారం పొలవాస ను పాలించిన మేడరాజు ఏకైక పుత్రిక సమ్మక్కను తన మేనల్లుడైన మేడారం పాలకుడగు పగిడిద్దరాజు తో వివాహం జరిపించాడు. వారికి సారలమ్మ నాగులమ్మ, జంపన్న అనే సంతానం కలిగారు. ప్రతాప రుద్రుడు పొలవాసపై దండెత్తగా, మేడరాజు పోరిపోయి, పగిడిద్ద రాజుకు ఆశ్రయుడైనట్లు, పడిగిద్ద రాజుపై ఆగ్రహించిన ప్రతాప రుద్రుడు మాఘ పౌర్ణమి నాడు మేడారం పై దండెత్తినట్లు, మేడ రాజు, పగిడిద్ద రాజు, సారలమ్మ, నాగులమ్మ, గోవిందరాజు యుద్ధం లో వీరస్వర్గం పొందినట్లు, సమ్మక్క సైతం కాకతీయులతో వీరోచితంగా పోరుసల్పి, గిరిజన యుద్ధ తంత్రాన్ని ప్రదర్శించినట్లు ప్రచారంలో ఉంది.

సమ్మక్క యుద్ధ భూమిలో కాకలు తీరిన కాకతీయుల సైన్యాన్ని ముప్పు తిప్పలు పెడుతుంది, వీరోచితంగా పోరాటం సాగించింది. గిరిజన మహిళ యుద్ధ నైపుణ్యా నికి ప్రతాప రుద్రుడు ఆశ్చర్య చకితుడయ్యాడు. చివరికి శత్రువుల చేతిలో దెబ్బతిన్న సమ్మక్క రక్తపు ధారలతోనే యుద్ధ భూమి నుంచి నిష్క్రమించి చిలుక గుట్ట వైపు వెళుతూ మార్గ మధ్యంలోనే అదృశ్యమైంది. సమ్మక్కను వెదుక్కుం టూ వెళ్లిన అనుచరులకు ఆమె జాడ కనిపించ లేదు, కానీ ఆ ప్రాంతములో ఒక




పుట్ట దగ్గర పసుపు, కుంకు మలు గల భరిణె లభించింది. దాన్ని సమ్మక్కగా భావించి అప్పటి నుంచి రెండేళ్లకు ఒకసారి పెద్ద జాతర అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపు కుంటున్నారు.

అవిభక్త కరీంనగర్ జిల్లాతో విడదీయ రాని అనుబంధం, సంబంధం కలిగిన సమ్మక్క – సారలమ్మలకు అత్యధికంగా వనదేవతల గద్దెలున్నాయి. దేవాదాయ శాఖలో రిజిస్ట్రేషన్ అయినవి కరీంనగర్ జిల్లాలో 41 కాగా, వరంగల్ జిల్లాలో 12 ఉన్నాయి. ఆదిలాబాద్ లో వేళ్ళపై లెక్కించేవి కాగా, ఇతర జిల్లాలలో బహుస్వల్పం. జాతీయ స్థాయిలో గుర్తింపు పొంది, దేశంలోనే అతిపెద్ద గిరిజన జాతరగా, దక్షిణ కుంభ మేళాగా ప్రసిద్ధి చెందిన మేడారం సమ్మక్క సారలమ్మ జాతర ప్రధానంగా జయ శంకర్ భూపాలపల్లి జిల్లా తాడ్వా యి మండలం మేడారం సమ్మక్క – సారలమ్మ జాతరగా ఘనంగా జరుగుతుంది. జాతర ప్రతి రెండేళ్ల కోసారి వైభవంగా నాలుగు రోజులపాటు జరుగుతుంది.

దాదాపు 900 సంవత్సరాల చారిత్రక నేపథ్యం కలిగిన వన దేవతల జాతర పూర్తిగా గిరిజన సాంప్రదాయంలోనే సాగుతుంది. అయితే గిరిజనులే కాక, గిరిజనే తరులు సైతం గద్దెలెక్కిన దేవతల ను కొలవడం వంశపారం పర్య ఆచరణగా కొనసాగు తున్నది. జాతర వేడుకలు వరుసగా ఒక ఏడు పెద్ద, మరో ఏడు చిన్న జాతరల కార్యక్రమాలు ప్రతిఏటా జరుగుతాయి. అతిపెద్ద గిరిజన జాతరగా ప్రసిద్ధి చెందిన మేడారం సమ్మక్క సారలమ్మ చిన్న జాతరలో అధిక సంఖ్యాకులయిన సాంప్రదా య భక్తులు పాల్గొనడం వంశ పారంపర్య, సనాతన సంప్రదాయ ఆచరణ. ఎన్ని అసౌకర్యాలున్నా గుడారాలు వేసుకొని వేచి ఉండడం, నిలువెత్తు బంగారం (బెల్లం)తో రావడం, జంపన్న వాగులో స్నానాలు, వాయిద్యాల విన్యాసాలు, నిరంతర జంతు బలులు, అమ్మవార్లకు మొక్కులు, కలగలిపి మేడారం జాతర గిరిజన సంస్కృతీ సంప్రదాయాలకు నిలువుటద్దమై నిలుస్తున్నది. దేశ విదేశీ సందర్శకులను, భక్తులను, యాత్రికులను, ఎంతగానో ఆకర్షిస్తున్నది.

రుజువుకు అందనంత ప్రాచీన కాలం నుండి మేడారం జాతరకు ఎడ్ల బండ్లపై రాకపోకలు ప్రధానంగా జరిగేవి. జంపన్న వాగు దాటడానికి అనువుగా లేకపోవడం, కారణంగా ఎడ్ల బండ్ల సంఖ్య 90 శాతం తగ్గింది. అయినా కొందరు పాత పద్ధతిలోనే, ప్రస్తుతం వందల సంఖ్యలో మాత్రమే ఎడ్ల బండ్లపై జాతరకు వెళు తుంటారు.

ఇటీవలి కాలంలో కోట్లాది నిధులతో సౌకర్యాల మెరుగుదలకు ప్రభుత్వ కృషి జరిగిన క్రమంలో, రెండేళ్ల కోసారి జరిగే జాతర సమయంలో వచ్చే భక్తులు మేడారానికి రవాణా మార్గాలు కూడా మెరుగవడంతో తాము అనుకున్నపుడు, ఎప్పుడంటే అప్పుడు వెళ్లి సమ్మక్క సారలమ్మ తల్లుల దర్శనాలు చేసుకుంటు న్నారు. గోదావరిపై వంతెనల నిర్మాణంతో పొరుగు రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, చత్తీస్ గఢ్, మహా రాష్ట్ర, ఒడిసాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు తరలి వస్తున్నారు. ఈ పండుగకు జాతీయ అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చే ప్రయత్నా లను కేసిఆర్ నేతృత్వంలోని తెలంగాణ ప్రభుత్వం పని గట్టుకుని చేస్తున్నది.



రామ కిష్టయ్య సంగన భట్ల...
9440595494

# యాదాద్రి శ్రీసుదర్శన నారసింహ మహాయాగం వాయిదా

### అనూహ్యంగా వాయిదా ప్రకటనతో అయోమయం

### కట్టడాలు పూర్తి కాకపోవడమే అంటూ కారణాలు

### రాజకీయంగా కేసీఆర్ బిజీ కావడమేనని అనుమానలు?

యాదాద్రి,ఫిబ్రవరి19: యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహ స్వామి ఆలయ మహాకుంభ సంప్రోక్షణలో భాగంగా తలపెట్టిన శ్రీసుదర్శన నారసింహ మహాయాగం వాయిదాపడింది. వచ్చే నెల 21 నుంచి మహాయాగాన్ని నిర్వహించాలని ఆలయ అధికారులు నిర్ణయించారు. అయితే ఆలయాభివృద్ధిలో బాగంగా చేపట్టిన కట్టడాలు పూర్తికాకపోవడంతో నారసింహ మహాయాగాన్ని వాయిదా వేసినట్లు తెలిపారు. ఆలయ ఉద్ఘాటన తర్వాత కార్యక్రమం నిర్వహిస్తామని చెప్పారు. కాగా, మూలవర్యుల దర్శనం మాత్రం గతంలో నిర్ణయించినట్లుగానే మార్చి 28న ప్రారంభమవుతుందని తెలిపారు. మహాకుంభ సంప్రోక్షణ చేపట్టిన తర్వాత ప్రధాన ఆలయంలోకి భక్తులను అనుమతిస్తామని చెప్పారు. ప్రస్తుతం నారసింహుడు కొలువై ఉన్న బాలాలయాన్ని మార్చి 27 వరకు కొనసాగిస్తామన్నారు. ఈ నెలాఖరులో ఆలయ రాజగోపురాలపై స్వర్ణ కలశాల స్థాపనచేపడతామని పేర్కొన్నారు. అయితే చినజీయర్ స్వామినిర్ణయించిన మేరకు ఈ కార్యక్రమాలు ఉంటాయని సిఎం కెసిఆర్ ప్రకటించారు. అంతలోనే దీనిని రద్దు చేయడం అనుమానాలకు తావిస్తోంది.

సహస్రాబ్ది ఉత్సవాలకు వెళ్లకపోవడం, మేడారం జాతర పర్యటనను రద్దు చేసుకోవడం, ఇప్పుడుయాదాద్రి సుదర్శన యాగాన్ని వాయిదా వేయడం వెనక కారణాలపై ఎవరికి వారు ఊహాగానాలు పలుకుతున్నారు. నిజానికి మహాకుంభ సంప్రోక్షణతో మహిమాన్విత లక్ష్మీనరసింహస్వామి గర్భాలయ దర్శనాలు ప్రారంభమవుతాయి. సంప్రోక్షణకు ఎనిమిది రోజుల ముందు మహా సుదర్శనయాగం నిర్వహించనున్నారు. యాగాన్ని వైభవోపేతంగా నిర్వహించేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేసింది. మార్చి 21నుంచి ప్రారంభంకానున్న యాగ అంకురార్పణ కార్యక్రమాలపై వైటీడీఏ ఇప్పటికే చర్యలు తీసుకుంది.

యాదాద్రి కొండకింద ఉత్తర భాగంలోని గోశాల సమీపంలో 75 ఎకరాల్లో మహాసుదర్శనయాగం ఏర్పాట్లు చేపట్టారు. ఈ మేరకు యాగశాల నమూనాను కూడా రూపొందించారు. ఇటీవల యాగస్థలిని సీఎం, మంత్రులు, వైటీడీఏ, ఆర్‌అండ్‌బీ అధికారులు కూడా సందర్శించారు. ఈ సందర్భంగా ఏర్పాట్లు ముమ్మరం చేయాలని అధికారులకు సీఎం ఆదేశాలు జారీచేశారు. యాదాద్రిలో ప్రెసిడెన్షియల్ సూట్స్ సీఎం ఈ నెల 12వ తేదీన ప్రారంభించిన అనంతరం యాగస్థల పరిశీలనకు అధికారులు ఏర్పాట్లు చేశారు. యాగశాల ప్రాంగణమంతా ఎక్స్‌కవేటర్లు, డోజర్లతో చదును చేశారు. ప్రాంగణంలో యాగశాలల నిర్మాణాలు కూడా ప్రారంభించారు. మహా సుదర్శన యాగంలో 1008యజ్ఞ కుండాలు.. 6వేల మంది రుత్వికులు, మరో 3వేల మంది సహాయకులు పాల్గొంటారని ప్రకటించారు. వీరికి యాగస్థలి సమీపంలోనే బస ఏర్పాటు చేసేందుకు అధికారులు చర్యలు తీసుకున్నారు. యాగం నిర్వాహణకు లక్ష50వేల లీటర్ల కల్తీలేని నెయ్యితో పాటు 24రకాల ద్రవ్యాలను ఉపయోగిస్తారు. నెయ్యితో పాటు హోమద్రవ్యాల సేకరణకు టెండర్ల ప్రక్రియ పూర్తయింది. ఇంతా జరిగాక ఇప్పుడు కార్యక్రమం వాయిదా పడడంపై అనుమానాలు వస్తున్నాయి. ఇదిలావుంటే ఆదివారం సిఎం ముంబై వెళుతున్నారు. తీరిక లేకుండ ఆరాజకీయ కార్యకలాపాల్లో పాల్గొనాల్సి ఉన్నందున యాదదాద్రి క్రతువును వాయిదా వేశారా అన్న అనుమానాలు కూడా వస్తున్నాయి.

## ఎన్ని వేరియంట్లు వచ్చినా.. ఇక ఏమీ చేయలేవు

### ప్రపంచ ఆరోగ్య సంస్థ చీఫ్ టెడ్రోస్

న్యూఢిల్లీ,ఫిబ్రవరి19: కరోనా మహమ్మారి వ్యాప్తికి, ప్రమాదకర వేరియంట్లు పుట్టుకొచ్చేందుకు పరిస్థితులు అనుకూలంగా ఉన్నప్పుడే ..మహమ్మారి అంతానికి సంసిద్ధమైనరోజు అంతమవుతుందని ప్రపంచ ఆరోగ్య సంస్థ చీఫ్ టెడ్రోస్ అథనమ్ గెబ్రియేసస్ అన్నారు. జర్మనీలో జరుగుతున్న మునిచ్ సెక్యూరిటీ సదస్సు 2022 లైవ్ సెషన్‌లో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. మహమ్మారి నుంచి బయటపడటంపైనే ప్రపంచం దృష్టిసారించాలని ఆయన నొక్కిచెప్పారు. రెండేండ్ల కిందట మనం కలుసుకున్నప్పుడు వైరస్ గుప్పిట్లోకి జారుతున్నామని, అయితే మహమ్మారి మూడో ఏడాదిలోకి మనం ఇలా అడుగుపెడతామని అప్పట్లో ఏ ఒక్కరూ ఊహించలేదని అన్నారు. గ్లోబల్ హెల్త్ ఎమర్జెన్సీగా మనమందరం సమాయత్తమైతే మహమ్మారి ఎంతగా వ్యాప్తి చెందుతూ ప్రమాదకర వేరియంట్లు పుట్టుకొచ్చినా దాన్ని మనం కట్టడి చేసి అంతం చేయవచ్చని అన్నారు.

కొన్ని దేశాల్లో వ్యాక్సిన్లు అధికంగా ఇవ్వడంతో పాటు ఒమిక్రాన్ తీవ్రత తక్కువగ ఉండటంతో మహమ్మారి ముగిసిందనే ప్రచారం సాగిస్తున్నారని డబ్ల్యూహెచ్ఓ చీఫ్ హెచ్చరించారు. అయితే మహమ్మారి అంతం కాలేదని, మనతోనే ఉందని వ్యాఖ్యానించారు. అయితే మహమ్మారిని దీటుగా ఎదుర్కొనేందుకు మన వద్ద పరికరాలు, సాంకేతిక పరిజ్ఞానం ఉందని వ్యాక్సిన్ల తయారీ, పరీక్షలు, చికిత్స, పీపీపీ కిట్లు అన్ని దేశాల్లో అందుబాటులో ఉండటానికి అవసరమైన రూ 1600 కోట్ల డాలర్ల నిధులను సమకూర్చుకోవాలని స్పష్టం చేశారు. పేద దేశాలకూ టీకాల పంపిణీ సజావుగా జరిగితేనే మహమ్మారిపై దీటుగా పోరాడవచ్చని అన్నారు.

## ముగిసిన దక్షిణ భారత

# కుంభమేళా

మొదటిపేజీ తరువాయి..

ప్రారంభమయ్యే నాటికి 60 లక్షల మంది భక్తులు వచ్చినట్లు తెలుస్తోంది. ఈ నాలుగు రోజుల్లో 75 లక్షల మంది భక్తులు తరలివచ్చినట్లు ప్రభుత్వం తెలిపింది. జాతర ముగిసిన తరువాత కూడా లక్షలాది మంది భక్తులు మేడారంలో సమ్మక్క, సారలమ్మ దేవతలను దర్శించుకోన్నారు. వాళ్లకు కూడా ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేశామని మంత్రులు తెలిపారు. మౌలిక వసతులు, సదుపాయాలు పెరగడంతో ఈ సారి మేడారం జాతరకు భక్తుల తాకిడి



ఎక్కువగా ఉందన్నారు. మేడారం దీవేనలు ప్రజలందరికీ ఉండాలని సమ్మక్క-సారలమ్మను గవర్నర్ తమిళిసై కోరుకున్నానని తమిళిసై తెలిపారు.

దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అమ్మవార్లకు నిలువెత్తు బంగారం(బెల్లం) తమిళిసై సమర్పించారు. గవర్నర్‌కు ములుగు ఎమ్మెల్యే సీతక్క స్వాగతం పలికారు. అయితే గవర్నర్ తమిళిసైకి స్వాగతం పలికేందుకు మంత్రులు రాలేదు. తన రాక సందర్భంగా భక్తులను ఆపడంపై అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గిరిజన ప్రజలందరి సమ్మక్క సారలమ్మ జాతర శుభాకాంక్షలు తెలిపారు. సమ్మక్క సారలమ్మలను దర్శించుకున్న తర్వాత గవర్నర్ మీడియాతో మాట్లాడారు. అమ్మ

తెలంగాణలో అత్యంత భక్తి శ్రద్ధలతో జరిగే మేడారం గిరిజన జాతర విజయవంతంగా ముగిసిందని జాతర పరిశీలకులుగా ఉన్న మంత్రులు ఇంద్రకరణ్ రెడ్డి, ఎర్రబెల్లి దయాకర్ రావు ప్రటించారు. ఈ ఏడాది జాతరకు కోటి ముప్పైఐదు లక్షల మంది భక్తులు వచ్చారని తెలిపారు. జాతరకు వచ్చిన ప్రతి ఒక్క భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా తల్లుల దర్శనం కలిగించామని మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు తెలిపారు. గతంలో ఎన్నడూ లేని రీతిగా జాతర నిర్వహించుకున్నా మన్నారు. మేడారం జాతరలోనూ బీజేపీ నేతలు రాజకీయాలు మాట్లాడటంపై రాష్ట్ర మంత్రులు ఇంద్రకరణ్ రెడ్డి, ఎర్రబెల్లి దయాకర్ రావు, ములుగు జడ్పీ చైర్మన్ కుసుమ జగదీశ్‌లు మండిపడ్డారు. మేడారం మహాజాతర సందర్భంగా తాము ఏనాడూ రాజకీయాలు మాట్లాడలేదని వారు స్పష్టం చేశారు. సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు జాతర ఏర్పాట్లు చేసి, భక్తులకు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేశామన్నారు.ఈ జాతరకు కేంద్రం నుంచి ఎలాంటి నిధులు తీసుకురాకుండా, చుట్టుపు చూపుగా దర్శనం కోసం వచ్చి రాజకీయాలు చేస్తారా? అని మంత్రులు ధ్వజమెత్తారు. బీజేపీ నాయకుల వైఖరి కారణంగా తాము కూడా రాజకీయాలు మాట్లాడాల్సి వస్తుందన్నారు. ఉత్తరప్రదేశ్ కుంభమేళాకు కేంద్రం రూ. 325 కోట్లు కేటాయించింది. మరి మేడారం జాతరకు కేవలం రూ. రెండున్నర కోట్లు మాత్రమే ఇచ్చారు. ఇది ఆదివాసీలను అవమానించడం కాదా? అని ప్రశ్నించారు. మినీ కుంభమేళా అయిన మేడారం జాతర ఏం పాపం చేసింది? అని నిలదీశారు. ఇంతటి గొప్ప జాతరను జాతీయ పండుగగా ఎందుకు ప్రకటించడం లేదని అడిగారు. తెలంగాణకు గిరిజన యూనివర్సిటీ ఇవ్వలేదు. మా గిరిజన విద్యార్థులు మీకు కనిపించడం లేదా? అని ప్రశ్నల వర్షం కురిపించారు. తెలంగాణ అన్నా, తెలంగాణ ప్రజలు అన్నా మీకు లెక్కలేదు. ఇంత నిర్లక్ష్యం, వివక్ష చూపిస్తారా? అని మంత్రులు ఇంద్రకరణ్ రెడ్డి, ఎర్రబెల్లి దయాకర్ రావు ఆవేదన వ్యక్తం చేశారు. జాతర విజయవంతానికి కృషి చేసిన ప్రతి



ఒక్కరికి కృజ్ఞాతులు. జాతర ప్రతిష్టత , గౌరవం పెంచేలా అధికార యంత్రాంగం పనిచేసిందని వారు ప్రశంసించారు. జాతర చివరి రోజు పురస్కరించుకుని శనివారం మంత్రులు జిల్లా కలెక్టర్, ఎస్పిలతో కలిసి నేడు పత్రికా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి మాట్లాడుతు జాతర విజయవంతానికి కృషి చేసిన పారిశుధ్య, ఆరోగ్య, రవాణా, పోలీస్, రెవిన్యూ ఇతర శాఖల విధులు నిర్వహించిన అధికారులు, సిబ్బందిని ప్రత్యేకంగా ప్రశంసించారు. ముఖ్యంగా పూజారులు, ఆదివాసుల సహకారం ఎనలేనిదన్నారు. రాత్రి పగలు కష్టపడి కవరేజ్ చేసిన మీడియా సేవలు మారువలేనిదని ఆయన తెలిపారు. గత జాతరలో చిన్న చిన్న పొరపాట్లు జరిగాయని ఈసారి ఎటువంటి లోపానికి తావులేకుండా జాతర సక్రమంగా నిర్వహించమన్నారు. తల్లుల రాకకు ముందే దాదాపు 60లక్షల మంది భక్తులు మేడారనికి వచ్చారని జాతర సమయంలో 60 నుండి 70 లక్షల మంది భక్తులు తల్లులను దర్శించుకున్నారని తెలిపారు. ఈ ఏడాది దాదాపుగా కోటి 20 నుండి 35 లక్షల భక్తులు వచ్చినట్లు అంచనా వేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. జాతర నిర్వహణకు వివిధ జిల్లాల నుండి 1200 మంది అధికారులు విధులు నిర్వహించార న్నారు. 900 మంది పరామెడికల్, పది వేలకు పైగా పోలీసులు,4000 మంది పారిశుధ్య కార్మికులు ఇలా అన్ని శాఖల నుండి అధికారులును కేయయించడం జరిగిందన్నారు. జాతర సందర్భంగా 6700 టెంపరరీ, 300 శాశ్వత మరుగుదొడ్లు నిర్మించామన్నారు. తల్లుల దీవెనతో కరోన తగ్గుముఖం పెట్టిందని, అమ్మవారి చలువతో ఇబ్బందులు కలగకుండా జాతర ముగించుకున్నామని ఆయన చెప్పారు. దేవాదాయ శాఖా మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి మాట్లాడుతూ ఆసియా ఖండం లోనే అతి పెద్ద జాతరను రాష్ట్ర ప్రభుత్వం అన్ని ఏర్పాటళాట్లు చేసి విజయవంతగా పూర్తి చేసిందని తెలిపారు. త్వరలో పోలీస్ ఆర్టీసీ ఇతర ప్రధాన శాఖలకు శాశ్వత షెడ్ల నిర్మాణానికి చర్యలు చేపడతామన్నారు. ట్రాఫిక్ నియంత్రణ లోను భక్తుల దర్శనం లోను ఎటువంటి ఇబ్బంది కలగలేదని ఏ ఒక్క ఫిర్యాదు రాకుండా జాతరను పూర్తి చేశామన్నారు. తక్కువ సమయంలో దర్శనం కలగడం పట్ల భక్తులు సంతోషం వ్యక్తం చేశారని అధికారులు భక్తులకు కృతజ్ఞతలు తెలిపారు.ములుగు జిల్లా కలెక్టర్ కృష్ణాదిత్య మాట్లాడుతూ జాతర విజయవంతానికి సహకరించిన అందరికి అభినందనలు తెలిపారు.ముఖ్యంగా మంత్రులు, ప్రజాప్రతినిధులు ఎప్పటికప్పుడు సూచనలు సలహాలు చేస్తూ తోడ్పాటును అందించారని తెలిపారు. ఆరు నెలల ముందు నుండే జాతర పనులు ప్రారంభించి సకాలంలో పూర్తి చేశామన్నారు. ముఖ్యంగా రవాణా పై ప్రత్యేక శ్రద్ధ వహించామని తద్వారా రవాణాకు ఎటువంటి అంతరాయం కలగలేదన్నారు. ఈ ఏడాది భక్తులు కూడా ఒక్కరోజు బస చేసి తల్లుల దర్శనం చేసుకొని వెళ్లారని అన్నారు. ఈ మేరకు కొంత రద్దీ తగ్గిందన్నారు. పార్కింగ్ స్థలాల పైన ప్రత్యేక శ్రద్ధ వహించామని ఎంట్రీ ఎక్సిట్ గేట్స్ పెట్టడం వలన ట్రాఫిక్ సమస్య కలగలేదన్నారు. జాతరకు ముందె అధిక సంఖ్యలో భక్తులు మేడారనికి వచ్చారని ఒక్క గత ఆదివారమే 3 న్న ÷ 5 లక్షల మంది దర్శనం చేసుకున్నారన్నారు. జాతరకు రెండు వారాల ముందు నుండే వైద్య శిబిరాలను ఏర్పాటు చేశామన్నారు.

## మైనార్టీల రూపంలో

# మోడీ వ్యతిరేక శక్తులు

మొదటిపేజీ తరువాయి..

ఎంపీ అర్వింద్ మీడియా సమావేశంలో మాట్లాడుతూ టిఆర్ఎస్ తీరును దుయ్యబట్టారు. దేశంలో నరేంద్రమోదీ వ్యతిరేక శక్తులు మైనార్టీ ముసుగులో ఏకమవుతున్నాయిహిజాబ్ ఇస్లాంలో తప్పని సరేమీ కాదని, ఒకప్పుడు పాకిస్థాన్ ప్రధాని భుట్టో హిజాబ్ వేసుకోలేదుఇప్పుడు హిజాబ్.. తర్వాత సుర్మ.. ఆ తర్వాత సున్తీ చేయిస్తామని అంటారకని హెచ్చరించారు. హైదరాబాద్‌లో రామరాజ్యం స్థాపన వరకూ ఇది ఆగదన్నారు. ఇతరులు దాడి చేస్తే ఆత్మరక్షణ కోసం మనం కూడా ఏదైనా చేయొచ్చు. ఇప్పటి నుంచి అదే చేస్తాం. రెండు నెలల్లో టీఆర్ఎస్ కార్యకర్తలు మిగలరు. ఆ పార్టీలో పోటీ చేసే నాయకుడూ ఉ ఒడడు. అనవసరంగా హిందువులతో గొడవలు పెట్టుకోవద్దు. ఖిల్లా రామాయణం నిర్మించింది శివాజీనే. ఖిల్లా జైలులో దాశరథి తెలంగాణ ఉ ద్యమాన్ని మొదలుపెట్టారు. రైతులకు టీఆర్ఎస్ చేసిందేమీ లేదని అన్నారు. దాడులతో బిజెపిని అడ్డుకోలేరని హెచ్చరించారు. పసుపు రైతులు వర్షాలకు పంట నష్టం అయ్యిందని వాపోతున్నారు. ఆ విషయం మంత్రికి తెలియదా అని ప్రశ్నించారు. వారికి నష్టపరిహారం ఎందుకివ్వరని అన్నారు.

డబుల్ బెడ్ రూమ్‌లు లేవు. అంతా దగా అన్నారు. దళితుల కోసం కేసీఆర్ సర్కారు ఏమీ చేయలేదు. రాజకీయంగా టీఆర్ఎస్ ఎప్పుడో ఓడిపోయిందని అర్వింద్ పేర్కొన్నారు. తెరాస మేనిఫెస్టోను కేసీఆర్ బొంద పెట్టి.. మైనార్టీ ఆరు అంశాలను అమలు చేస్తున్నారని అన్నారు. ముస్లింలు ర్యాలీ చేస్తే



అనుమతి ఇస్తారు.. హిందువులు చేస్తామంటే వద్దంటారు..షరియా కాదు.. మొత్తం ఐపిసి కాదు.. వాళ్లకు అనుకూలంగా ఈ రెండింటిని వినియోగిస్తున్నారని అన్నారు. ధర్పల్లిలో శివాజీ విగ్రహ నిర్మాణానికి భాజపా కార్యకర్తలు విరాళాలు సేకరించి నిర్మించారు. మేము నిర్మిస్తే మీరు ప్రారంభిస్తారా అంటూ మండిపడ్డారు. శివాజీ విగ్రహాన్ని పాలు, నీళ్లతో శుద్ధి చేసి మళ్ళీ మా కార్యకర్త చేత ప్రారంభిస్తమని అన్నారు. మొన్న ఆర్మూర్‌లో దాడి చేసి రైతులు అన్నారు. ఈరోజు మా కార్యకర్తలపై దాడి చేసింది నిరుద్యోగులా? అన్నారు. ఒకసారి దాడి చేసినందుకు జిల్లా అధ్యక్ష పదవి ఇచ్చారు.. బాజిరెడ్డి గోవర్ధన్ ను రాష్ట్ర అధ్యక్ష పదవి ఇస్తానంటే నేను ఒక్కడినే ధర్పల్లి కి వెళ్తా.. నిజామాబాద్ జిల్లాలో కమలం వికసించింది..ఆపడం ఎవరి తరమూ కాదదన్నారు. ఇతరులు దాడి చేస్తే మన ఆత్మరక్షణ కోసం మనం కూడా ఏదైనా చెయ్యొచ్చు.. ఇప్పటి నుండి చేస్తాం..అలా చేస్తే రెండు నెలల్లో తెరాసలో కార్యకర్తలు మిగిలరు. పోటీ చేసే దిక్కు ఉండదు.. నాయకుడూ ఉండదు..అనవసరంగా హిందువులతో గొడవలు పెట్టుకోవద్దని హెచ్చరించారు. రైతులకు తెరాస చేసిందేమీ లేదు. పక్కన మహారాష్ట్ర లో 11వేలు వస్తుంటే రాష్ట్రంలో 7-8వేలు పలుకుతుంది. పసుపు రైతులు వర్షాలకు పంట నష్టం అయ్యిందని రైతులు అంటే.. మంత్రికి ఆ మాత్రం తెలియదా అన్నారు. అర్వింద్ ను అటాక్ చేస్తే ప్రశాంత్ సీఎం అవుతారా?బాజిరెడ్డి గోవర్ధన్ సీఎం అవుతారా చెప్పండి..దొరలకు సేవ చేసుడి మాని.. హిందువుల పక్షాన నిలబడండి..కుహనా సెక్యులర్ పార్టీలు మన దేశానికి అత్యంత ప్రమాదకరం అన్నారు. బైంసాలో ఇళ్ళు తగల బెట్టి హింసిస్తే ప్రభుత్వం ఏం చేసింది.. తెలంగాణలో హిందూ సమాజం ఐక్యం కోసమే ఇక నుంచి పోరాడుతామని ధర్మిపురి స్పష్టం చేశారు.

## ధర్పల్లిలో బీజేపీ, టీఆర్ఎస్

# బాహాబాహీ

శివాజీ విగ్రహ ఆవిష్కరణలో ఘర్షణ

**బీజేపీ ఎంపీ అర్వింద్ రాకను అడ్డుకున్న టీఆర్ఎస్**

**పసుపు రైతులే నిలదీసారని అంటున్న గులాబీ నేతలు**

**ఘర్షణలో ధర్పల్లి ఎస్సై తలకు గాయాలు**



నిజామాబాద్,ఫిబ్రవరి19: నిజామాబాద్ జిల్లాలోని దర్పల్లిలో ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. ఛత్రపతి శివాజీ విగ్రహావిష్కరణకు పార్టీ కార్యకర్తలతో వెళ్లడానికి బీజేపీ ఎంపీ అర్వింద్ సిద్ధమయ్యారు. అయితే.. అర్వింద్‌ను టీఆర్ఎస్ కార్యకర్తలు అడ్డుకున్నారు. ఈ క్రమంలో బీజేపీ నేతలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున నినాదాలతో హోరెత్తించారు. వారికి పోటీగా టీఆర్ఎస్ కార్యకర్తలు కూడా నినాదాలు చేశారు. దీంతో ఇరు పార్టీల కార్యకర్తల మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. ఇలా ఇరువర్గాల మధ్య ఘర్షణ చోటచేసు కోవడంతో దర్పల్లిలో భారీగా పోలీసుల మోహరించారు. శివాజీ విగ్రహాన్ని బీజేపీ ఎంపీ అర్వింద్ ఆవిష్కరించి తీరుతామని చెప్పగా.. పోలీసులు మాత్రం అనుమతి లేదని చెప్పారు. అయితే.. పోలీసులు కావాలనే అడ్డుకుంటున్నారని.. ఇలా చేయడం ఎంతవరకు సబబు అని అర్వింద్ ప్రశ్నిస్తున్నారు. ఇదిలా ఉండగా.. ఇరుపార్టీల కార్యకర్తల ఘర్షణతో పలువురు గాయపడ్డారు. గాయపడిన వారిని స్థానికంగా ఉన్న ఆస్పత్రికి తరలించి వైద్యం అందిస్తున్నారు. ప్రస్తుతం అక్కడి పరిస్థితి అదుపులోనే ఉందని పోలీసులు చెబుతున్నారు. అయితే దీనికి టిఆర్ఎస్‌తో సంబంధం లేదని, బీజేపీ కార్యకర్తలు, పసుపు రైతులకు మధ్య ఘర్షణ చోటుకున్నదని అధికార పార్టీ నేతలు అన్నారు. బీజేపీ కార్యకర్తలు రాళ్లు రువ్వడంతో ధర్పల్లి ఎస్సై వంశీకృష్ణారెడ్డి గాయపడ్డారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఛత్రపతి శివాజీ విగ్రహావిష్కరణకు ఎంపీ ధర్మపురి అరవింద్ వస్తున్నాడని తెలుసుకున్న పసుపు రైతులు, టీఆర్ఎస్ శ్రేణులు అక్కడికి వచ్చారు. దీంతో బీజేపీ నాయకులు, కార్యకర్తలు వేదిక వద్దకు భారీగా చేరుకున్నారు. పసుపు బోర్డు ఏర్పాటు చేస్తానని



హామీ ఇచ్చిన ఎంపీ అరవింద్.. సమాధానం చెప్పాలంటూ పసుపు రైతులు డిమాండ్ చేశారు. ఇరు వర్గాలు పోటాపోటీ నినాదాలు చేయడంతో అక్కడ ఘర్షణ వాతావరణం ఏర్పడింది. ఈక్రమంలో రైతులు, టీఆర్ఎస్ నాయకులు, బీజేపీ నాయకుల మధ్య తోపులాట చోటు చేసుకుంది. దీంతో పోలీసులు జోక్యం చేసుకుని ఇరుపక్షాలను చెదరగొట్టారు. ఈ సందర్భంగా బీజేపీ కార్యకర్తలు రాళ్లు రువ్వడంతో ధర్పల్లి ఎస్సై వంశీకృష్ణా రెడ్డి తలకు గాయమయింది. పోలీసులు ఆయనను దవాఖానకు తరలించారు.

### ఎన్ని వేరియంట్లు వచ్చినా.. ఇక ఏమీ చేయలేవు

న్యూఢిల్లీ,ఫిబ్రవరి19: కరోనా మహమ్మారి వ్యాప్తికి, ప్రమాదకర వేరియంట్లు పుట్టుకొచ్చేందుకు పరిస్థితులు అనుకూలంగా ఉన్నప్పుడే ..మహమ్మారి అంతానికి సంసిద్ధమైనరోజు అంతమవుతుందని ప్రపంచ ఆరోగ్య సంస్థ చీఫ్ టెడ్రోస్ అథనమ్ గెబ్రియేసస్ అన్నారు. జర్మనీలో జరుగుతున్న మునిచ్ సెక్యూరిటీ సదస్సు 2022 లైవ్ సెషన్‌లో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. మహమ్మారి నుంచి బయటపడటంపైనే ప్రపంచం దృష్టిసారించాలని ఆయన నొక్కిచెప్పారు. రెండేండ్ల కిందట మనం కలుసుకున్నప్పుడు వైరస్ గుప్పిట్లోకి జారుతున్నామని, అయితే మహమ్మారి మూడో ఏడాదిలోకి మనం ఇలా అడుగుపెడతామని అప్పట్లో ఏ ఒక్కరూ ఊహించలేదని అన్నారు. గ్లోబల్ హెల్త్ ఎమర్జెన్సీగా మనమందరం సమాయాత్తమైతే మహమ్మారి ఎంతగా వ్యాప్తి చెందుతూ ప్రమాదకర వేరియంట్లు పుట్టుకొచ్చినా దాన్ని మనం కట్టడి చేసి అంతం చేయవచ్చని అన్నారు. కొన్ని దేశాల్లో వ్యాక్సిన్లు అధికంగా ఇవ్వడంతో పాటు ఒమిక్రాన్ తీవ్రత తక్కువగ ఉ ఒడటంతో మహమ్మారి ముగిసిందనే ప్రచారం సాగిస్తున్నారని డబ్ల్యూహెచ్‌ఓ చీఫ్ హెచ్చరించారు. అయితే మహమ్మారి అంతం కాలేదని, మనతోనే ఉందని వ్యాఖ్యానించారు. అయితే మహమ్మారిని దీటుగా ఎదుర్కొనేందుకు మన వద్ద పరికరాలు, సాంకేతిక పరిజ్ఞానం ఉందని వ్యాక్సిన్ల తయారీ, పరీక్షలు, చికిత్స, పీపీపీ కిట్లు అన్ని దేశాల్లో అందుబాటులో ఉండటానికి అవసరమైన రూ 1600 కోట్ల డాలర్ల నిధులను సమకూర్చుకోవాలని స్పష్టం చేశారు.

## రాష్ట్ర రహదారులకు

# 93 వేల 650 కోట్లు కేటాయింపు

శర వేగంగా జాతీయ రహదారుల నిర్మాణం

తెలంగాణలో 2 వేల 482 కిలోమీటర్ల పరిధిలో నిర్మాణం

కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి వెల్లడి

హైదరాబాద్,ఫిబ్రవరి19: దేశ అభివృద్ధికి మంచి రోడ్లు కూడా కీలకమని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. తెలంగాణలో జాతీయ రహదారుల నిర్మాణం వేగంగా జరుగుతుందని ఆయన అన్నారు. తెలంగాణ వచ్చాక తెలంగాణలో 2 వేల 482 కిలోమీటర్ల నిర్మాణం జరిగిందని, రాష్ట్రం ఏర్పడక ముందు తెలంగాణ లో 2 వేల 500 కిలోమీటర్ల జాతీయ రహదారులు ఉండేవని ఆయన వెల్లడించారు. 99 శాతం జాతీయ రహదారులు పెరిగాయని ఆయన అన్నారు. ఒక్క పెద్దపల్లి జిల్లా కేంద్రం తప్ప మిగతా అన్ని జిల్లా కేంద్రాలకు జాతీయ రహదారులు అను సంధానం అయ్యాయని, మోడీ ప్రధాని అయ్యాక తెలంగాణలో 75 రోడ్లు పూర్తయ్యాయని ఆయన తెలిపారు. 31 వేల 664 కోట్ల రూపాయలు ఖర్చు అయిందని, 13 వేల కోట్ల విలువైన రోడ్ల నిర్మాణ పనులు జరుగుతున్నాయన్నారు. అంతేకాకుండా ఆర్ఆర్ఆర్ పాటు మంజూరు అయిన పనులు 32 వేల 775 కోట్లని, సీఆర్ఐఎఫ్ కింద 3,314 కోట్లు మంజూరయ్యాయని ఆయన స్పష్టం చేశారు. 850 కోట్లతో రోడ్ల మరమ్మతులు, ప్రధాన మంత్రి గ్రామీణ సడక్ యోజన కాకుండా జాతీయ రహదారులకు కేంద్రం 93 వేల 650 కోట్లు తెలంగాణకి కేటాయించిందని ఆయన పేర్కొన్నారు.

# బస్తీ దవాఖానాలతో పేదలకు అండ

అందుబాటులో అన్ని మందులు

రామచంద్రాపురంలో పలు దవాఖానాలు ప్రారంభం

ఇక్రిశాట్ ఫెన్సింగ్ కాలనీ వాసులకు ఇళ్లపట్టాలు పంపిణీ

పలు కార్యక్రమాల్లో పాల్గొన్న మంత్రి హరీష్ రావు

సంగారెడ్డి,ఫిబ్రవరి19: బస్తీల్లో పేదల సుస్తీని పొగొట్టేందుకు సీఎం కేసీఆర్ బస్తీ దవాఖానాలు ప్రారంభించారు అని రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు తెలిపారు. బస్తీ దవాఖానాల్లో అన్ని రకాల మందులు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. సంగారెడ్డి జిల్లా రామచంద్రాపురం మండల పరిధిలోని ఎస్.ఎన్ కాలనీ, బొంబాయి కాలనీ, ఎల్ఐజీ భారతీ నగరి కాలనీల్లో మంత్రి హరీశ్‌రావు బస్తీదవాఖానాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి హరీశ్‌రావు మాట్లాడుతూ.. జీహెచ్ఎంసీ వ్యాప్తంగా 256 బస్తీ దవాఖానాలను ప్రభుత్వం ప్రారంభించిందన్నారు. ఈ హాస్పిటల్స్‌లో నిపుణులైన ఎంబీబీఎస్ డాక్టర్, స్టాఫ్ నర్సు, ఇతర సిబ్బంది వైద్య సేవలు అందిస్తున్నారని తెలిపారు. వైద్య సేవలు ఉచితంగానే అందిస్తు న్నామని స్పష్టం చేశారు. బస్తీ దవాఖానాల్లో మీకు అన్ని రకాల పరీక్షలు ఉచితంగా చేస్తారు. టీ డయాగ్నసిస్ ద్వారా 57 రకాల పరీక్షలు మీకు ఉచితంగా చేస్తారు అని మంత్రి హరీశ్‌రావు పేర్కొన్నారు. ప్రయివేటు ఆస్పత్రులకు వెళ్లి డబ్బులు వృథా చేసుకోవద్దు.. ఈ ఆస్పత్రులను వినియోగించుకోవాలని పేదలకు హరీశ్‌రావు సూచించారు. పటాన్ చెరులో ఇప్పటికే 3 బస్తీ దవాఖానాలున్నాయి. ఇవాళ మరో మూడు కొత్త దవాఖానాలు ప్రారంభించుకున్నాం అని తెలిపారు. పాముకాటు, కుక్కకాటు, డెంగ్యూ, మలేరియా సహా అన్ని రకాల మందులు ప్రభుత్వ ఆస్పత్రుల్లో అందుబాటులో ఉ ంటాయని మంత్రి హరీశ్‌రావు చెప్పారు. ఇదిలావుంటే రామచంద్రపురం మండలం భారతి నగర్ డివిజన్ పరిధిలోని ఇక్రిశాట్ ఫెన్సింగ్ కాలనీ వాసులకు మంత్రి హరీశ్‌రావు ఇండ్ల పట్టాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి, ఎమ్మెల్సీ భూపాల్ రెడ్డి, కార్పోరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డితో పాటు పలువురు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి హరీశ్‌రావు మాట్లాడుతూ.. ఇక్రిశాట్ ఫెన్సింగ్ కాలనీ వాసులకు పట్టాలు అందజేయడం సంతోషంగా ఉందన్నారు. ఆ నాడు పట్టాలు ఇస్తామని హామీ ఇవ్వడానికి భయపడ్డాను. కానీ దేవుడి దయ, కేసీఆర్ ఆశీస్సులతో పట్టాలు ఇవ్వడం సాధ్యమైందని మంత్రి స్పష్టం చేశారు. పేదలకు పట్టాలు ఇచ్చి హక్కు దారులను చేసింది టీఆర్ఎస్ ప్రభుత్వం మాత్రమే. ఇక ఫెన్సింగ్ కాలనీ వాసులు భయపడే పరిస్థితి లేదు? మీ భూమికి మీరే హక్కు దారులు అని హరీశ్‌రావు స్పష్టం చేశారు. మరో 218 మందికి డబుల్ బెడ్రూం ఇండ్లు సీఎం కేసీఆర్ చేతుల మీదుగా ఇప్పిస్తామని హామీనిచ్చారు. జీవో 58, 59 ద్వారా పఠాన్ చెరు నియోజకవర్గంలో 5 వేల మందికి ఇప్పటికే పట్టాలి చ్చామని గుర్తు చేశారు. మరో మారు ఈ జీవో ద్వారా పట్టాలు ఇచ్చే అవకాశాన్ని సీఎం కేసీఆర్ కల్పించారు. మార్చి 31 వరకు గడువు ఇవ్వడం జరిగింది. అర్హులు దరఖాస్తు చేసుకోవాలి అని హరీశ్‌రావు సూచించారు.

# 2023 కాంగ్రెస్‌కు చివరి ఎన్నికలు

తర్వాత ప్రజలు కాంగ్రెస్‌కు అవకాశం ఇవ్వరు

దిగ్విజయ్ సింగ్ సంచలన వ్యాఖ్యలు

భోపాల్,ఫిబ్రవరి19: మధ్యప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, కాంగ్రెస్ సీనియర్ నేత, రాజ్యసభ సభ్యులు దిగ్విజయ్ సింగ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. 2023లో జరగనున్న అసెంబ్లీ ఎన్నికలు కాంగ్రెస్ కు చివరి ఎన్నికలు అని కాంగ్రెస్ నేత దిగ్విజయ్ సింగ్ అన్నారు. దీని తర్వాత ప్రజలు కాంగ్రెస్‌కు అవకాశం ఇవ్వరు. శనివారం రత్లాంలోని స్థానిక సర్క్యూట్ హౌస్‌లో జవరా కాంగ్రెస్ నేతలతో అనధికారికంగా చర్చించిన సందర్భంగా దిగ్విజయ్‌సింగ్ ఈ విషయం చెప్పారు. దిగ్విజయ సింగ్ పార్టీ కార్యకర్తలను జట్టుగా పని చేయమని సలహా ఇస్తున్న వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. దిగ్విజయ్ సింగ్ రత్లాం బస సమయంలో సర్క్యూట్ హౌస్‌కు చేరుకున్నారు. ఈ సందర్భంగా వివిధ కాంగ్రెస్ వర్గాల నాయకులు జావ్రా నుండి ఆయనను కలవడానికి వచ్చారు. వివిధ వర్గాల నాయకుడు దిగ్విజయ్ సింగ్ విడివిడిగా కలవాలనుకున్నారు. అయితే ఆయన అందరూ కలిసి కలవాలని పిలుపునిచ్చారు. దిగ్విజయ్ సింగ్ జావ్రా ఈ కాంగ్రెస్ నేతలతో చర్చిస్తూ మీరు ఒకరితో ఒకరు రావడానికి సిద్ధంగా లేరు. ఒకరితో ఒకరు మాట్లాడటానికి సిద్ధంగా లేరు. అందరూ కలిసి ఎన్నికల్లో పోటీ చేయకుంటే 2023 ఎన్నికలే కాంగ్రెస్‌కు చివరి ఎన్నికలు అని గుర్తుంచుకోవాలన్నారు. దీని తర్వాత ప్రజలు కాంగ్రెస్ పార్టీకి రాష్ట్రంలో అవకాశం ఇవ్వరు అంటూ కీలక వ్యాఖ్యలు చేశారు. దీంతో స్థానిక నేతలు ఆయన మాటలతో విస్తుపోయారు. అసలే మధ్యప్రదేశ్ రాష్ట్రంలో పీకలలోతు కష్టాల్లో ఉన్న కాంగ్రెస్‌కు ఆయన వ్యాఖ్యలు కృంగదీశాయి.

దిగ్విజయ్ సింగ్ కార్యకర్తలతో జరిగిన ఈ అనధికారిక చర్చను కొందరు మీడియా ప్రతినిధులు రికార్డ్ చేశారు. ఈ విషయం దిగ్విజయ్ సింగ్ దృష్టికి రావడంతో ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మొత్తం ఘటన కూడా రికార్డు అయింది. ఇందుకు సంబంధించి వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఇదిలావుంటే, మధ్యప్రదేశ్‌లో 2023 చివరిలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. 2018లో జరిగిన రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో 15 సంవత్సరాల విరామం తర్వాత కాంగ్రెస్ తిరిగి మధ్యప్రదేశ్‌లో అధికారంలోకి వచ్చింది. అయితే, 22 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలు బీజేపీలోకి ఫిరాయించడంతో ముఖ్యమంత్రి కమల్ నాథ్ కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం 15 నెలలు మాత్రమే కొనసాగింది. మరోసారి ఎంపీలో భారతీయ జనతా పార్టీ అధికారం చేజిక్కించుకుంది.

# ప్రజాస్వామ్యబద్ధంగా నిరసనలు

## విద్యార్థి నాయకులపై కేసులు

**జనగామ ఫిబ్రవరి 19 (ప్రజామంటలు):** ప్రజాస్వామ్యబద్ధంగా నిరసనలు చేస్తున్న విద్యార్థి నాయకులపై పెట్టిన కేసును ఎత్తివేయాలని జనగామ జిల్లా ఎస్ఎఫ్ఐ ఉపాధ్యక్షులు దడిగ సందీప్ కుమార్ అన్నారు. జనగామలో శనివారం ఆయన మాట్లాడుతూ.... ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో ఎన్నికల సమయంలో బిజెపికి ఓట్లు వెయ్యని ఎడల ప్రజలను బుల్డోజర్ తొక్కి ఇస్తానని, రాజ్యాంగ వ్యతిరేకంగా మాట్లాడిన ఎమ్మెల్యేపై ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ ఎల్ మూర్తి, ఓయూ యూనివర్సిటీ విద్యార్థులు రాజాసింగ్ ను అరెస్టు చేయాలని శాంతియుతంగా చేస్తున్న నిరసన కార్యక్రమంలో పోలీసులు అక్రమ అరెస్టు చేయడాన్ని ఖండిస్తున్నామని అన్నారు. బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ అరెస్ట్ తక్షణమే అరెస్టు చేసి రిమాండ్ చేయాలని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. విద్యార్థులు అందరు ఐక్యం చేస్తుండగా బిజెపి మతం పేరుతో రాజకీయాలు చేయడం సరైన పద్ధతి కాదని వెంటనే మానుకోవాలన్నారు. విద్యార్థి నాయకుల పై పెట్టిన కేసును ఎత్తివేయాలని అన్నారు. రాజాసింగ్ ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని హెచ్చరించారు. తక్షణమే చట్టరీత్యా చర్యలు తీసుకోకపోతే రాబోయే రోజుల్లో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పోరాటాలు నిర్వహిస్తామని సందీప్ హెచ్చరించారు.

# స్నేహితుడి కుటుంబానికి రూ.15 వేల ఆర్థిక సహాయం అందించిన మిత్రబృందం

**వేలేరు ఫిబ్రవరి 19 (ప్రజామంటలు):** వేలేరు మండలం మల్లికుదుర్లలో శనివారం స్నేహితుని కష్టాన్ని చూసి కష్టకాలంలో మేమున్నామంటూ స్నేహితులు ధైర్యాన్ని



అందించారు. మల్లికుదుర్ల గ్రామానికి చెందిన ముడిక సాంబరాజు భార్య శిరీష చనిపోయిన కారణంగా వారి కుటుంబానికి తోటి స్నేహితులు. (2008-09) 10 వ, తరగతి స్నేహితులు అందరు కలిసి 15000 రూ.లు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో సాంబరాజు స్నేహితులు ప్రశాంత్, ప్రవీణ్, మహేష్, యాకూబ్, రఘు, సురేష్, శ్రీను, పరశురాములు, నరసింహారెడ్డి, విజయ్ తదితరులు పాల్గొని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

# దళిత బంధు యూనిట్లు పంపిణీ చేసిన మంత్రులు

**హుజూరాబాద్ ఫిబ్రవరి 19 (ప్రజామంటలు):** తెలంగాణ ప్రభుత్వం పైలెట్ ప్రాజెక్టుగా తీసుకున్న దళిత బంధు పథకంలో భాగంగా హుజురాబాద్ నియోజకవర్గ పరిధిలో





దళిత బంధు 146మంది లబ్ధిదారులకు 63 యూనిట్లుగా 51 హార్వేస్టర్లు, 4 జేసిబిలు, 6 డిసిఎం వ్యాన్లు,1 జేసిబి ట్రాక్టర్,1 వరినాటె యంత్రాన్ని మంత్రులు గంగుల కమలాకర్, కొప్పుల ఈశ్వర్, ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్ తో కలిసి పంపిణి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జెడ్పీ చైర్మన్ కనమల విజయ-గణపతి, ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి, టిఆర్ఎస్ పార్టీ హుజురాబాద్ నియోజక వర్గ ఇంఛార్జి గెల్లు శ్రీనివాస్ యాదవ్, జిల్లా కలెక్టర్ కర్ణన్,అడిషనల్ కలెక్టర్ గరిమ అగర్వాల్, మరియు దళిత సంఘాల నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# ఉర్దూ రెండవ అధికారిక భాషగా అమలు చేయాలి : తాజుద్దీన్

**కరీంనగర్ ఫిబ్రవరి 19 (ప్రజామంటలు):** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గత ప్రభుత్వం ఉర్దూ భాషను రెండవ అధికారిక భాషగా గుర్తించి అమలు పరిచిందనీ, తెరాస ప్రభుత్వం కూడా అధికారికంగా ప్రకటించింది కానీ అమలుకు నోచుకోవడం



లేదని వెంటనే అధికారులు తగు చర్యలు తీసుకొనీ ఉర్దూ రెండవ అధికారిక భాషగా అమలు చేయాలని కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ మైనారిటీ సెల్ అధ్యక్షుడు తాజుద్దీన్ ప్రభుత్వాన్ని కోరారు. ఈ సదర్భంగా ఆయన మాట్లాడుతూ కరీంనగర్ పట్టణంలో స్మార్ట్ సిటీ అభివృద్ధిలో భాగంగా డివిజన్లలో మరియు ప్రధాన కూడళ్లలో ఏర్పాటు చేస్తున్న సైన్ బోర్డులపై ఉర్దూ భాష ముద్రించాలని కోరుతూ మున్సిపల్ మేయర్ సునీల్ రావుకు మరియు కమీషనర్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో నగర మైనారిటీ సెల్ అధ్యక్షుడు సయ్యద్ అఖిల్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అబ్దుల్ రహమాన్, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి నిహల్ అహ్మద్, మైనారిటీ సెల్ ఉపాధ్యక్షుడు మహమ్మద్ కలీం, కార్యదర్శి ఫిరోజ్, అబ్దుల్ కరీం పాల్గొన్నారు.



కోరుట్ల టౌన్‌లో ఛత్రపతి శివాజీ విగ్రహానికి, చిత్రపటాలకు పూలమాలలు వేసిన పట్టణ బిజెపి

# 22 న చలో హైదరాబాద్‌ను విజయవంతం చేయండి

## వి.ఆర్.ఏ. ల జె.ఏ.సి. జగిత్యాల జిల్లా నాయకులు

**జగిత్యాల ఫిబ్రవరి 19 (ప్రజామంటలు):** ప్రభుత్వ సంక్షేమ పతకాలను ప్రజల్లోకి చేరువ చేయడం, విధుల నిర్వహణలో విశ్వసనీయతంగా నడుచుకొన్న వి.ఆర్.ఏ.



లకు సి.ఎం. కేసీఆర్ అసెంబ్లీ సాక్షిగా ఉద్యోగ భద్రతను కల్పిస్తామని ఇచ్చిన మాటకు కట్టుబడి వుండాలని, నెలలు గడుస్తున్న సమస్యల పరిష్కారాని నోచుకోనందున చలో హైదరాబాద్ మహాధర్నాకు ఈ నెల 22న పిలుపునిచ్చామని అందరూ హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వి.ఆర్.ఏ. జే. ఏ.సి.జగిత్యాల జిల్లా నాయకులు కోరారు. శనివారం జగిత్యాల ప్రెస్ క్లబ్ లో చలో 22 న హైదరాబాద్రా పోస్టర్లను వి.ఆర్.ఏ. జేఏసీ నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ.... ప్రభుత్వ రెవెన్యూ వ్యవస్థలో దాదాపు 23 వేలమంది వి.ఆర్.ఏ.లు క్రింది స్థాయిలో పనిచేస్తున్నారని అన్నారు. సమగ్ర సర్వే ను మొదలు నేటి దళితబంధు పతకం వరకు నిస్వార్థంగా పనిచేసి ప్రజల్లోకి తీసుకొనిపోవడంలో నిరంతర కృషిచేశారన్నారు. వి.ఆర్.ఏ.లలో 90 శాతం మంది దళిత వర్గాలకు చెందిన వారే ఉన్నారని పేర్కొన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా గ్రామ రెవెన్యూ సహాయకుల వేతనాలు పెరగక అనేక ఇబ్బందులకు గురయ్యారన్నారు. ఇదే సమయంలో రాష్ట్ర ప్రభుత్వం సెప్టెంబర్ 9 -2020 న కొత్త రెవెన్యూ చట్టాన్ని తీసుకొని వచ్చిందన్నారు. ఈ చట్టం అమలు సమయంలోనే వి.ఆర్.ఏ. లకు పే స్కేల్ అమలు చేస్తామని, వారసులకు ఉద్యోగాలను, అర్హతలు కలిగిన వారందరికీ ప్రమిషన్లు కల్పించడం, అందిస్తున్న 10 వేల 5 వందల వేతనాన్ని 30 శాతం పీఆర్సీ పెంపు వంటివి కల్పిస్తామని ముఖ్యమంత్రి కేసీఆర్ అసెంబ్లీ సాక్షిగా ప్రకటించారన్నారు. 18 నెలలు గడుస్తున్నా అసెంబ్లీ సాక్షిగా ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలు అమలుకు నోచుకోలేదని ఆవేదనతో అన్నారు. అందుకే 18 నెలల క్రితమే ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన హామీలు అమలుకై మహాధర్నాకై పిలుపునిచ్చారన్నారు. తక్షణమే తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని, వీటి పరిష్కారానికి మహాధర్నా ను విజయవంతం చేయాలని వి.ఆర్.ఏ. జేఏసీ నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో వి.ఆర్.ఏ. జేఏసీ నాయకులు చెలిమేల రాజయ్య, పంగ రాజేశం, సుంకం తిరుపతి, కడమండ గంగ నర్సయ్య, డ్యాగల నర్సయ్య, రేంటం వెంకటేష్, నక్క శంకర్, బెత్తపు వెంకటరమణ, అంజలి, సుధాకర్ తోపాటు పలువురు ఉన్నారు.

# రైతులు ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి సారించాలి

**చిగురుమమాడి ఫిబ్రవరి 19 (ప్రజామంటలు):** రైతులు ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి సారించాలని బీసీ సంక్షేమ పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ పేర్కొ



న్నారు. కరీంనగర్ జిల్లా చిగురుమామిడిలో లోహియా ఎడిబుల్ ఆయిల్ కంపెనీ ఆధ్వర్యంలో రైతులకు ఆయిల్ ఫామ్ పంట సాగుపై నిర్వహించిన అవగాహన సదస్సు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మంత్రి గంగుల కమలాకర్ హాజరైనారు.

ఈ సందర్భంగా మంత్రి గంగుల కమలాకర్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఆయిల్ ఫామ్ పంట సాగుకు తెలంగాణ భూములు అనుకూలమని రైతులు ప్రత్యామ్నాయ పంటలపై దృష్టిసారించి అధిక దిగుబడులు పొందాలని సూచించారు. పంటల మార్పిడి తో రైతులు అధిక దిగుబడులు పొందవచ్చని ఆయిల్ ఫామ్ పంటకు దాదాపు అన్ని రకాల నేలలు అనుకూలం అని అన్నారు. రాష్ట్రంలో ఏడాదికి 90 వేల కోట్ల విలువగల నూనె ఉత్పత్తులను దిగుమతి చేసుకుంటున్నామని మంత్రి తెలిపారు. ఆయిల్ ఫామ్ పంటతో ఒక్కో సంవత్సరం 80నుండి 90 వేల వరకు ఆదాయం వస్తుందని మంత్రి తెలిపారు. రైతులంతా వరికి ప్రత్యామ్నాయంగా ఆయిల్ ఫామ్ పంటలు సాగు చేయడం వలన క్రిమికీటకాల బెడదతో పాటు కోతుల నుండి కూడా రక్షించుకోవచ్చు అని మంత్రి తెలిపారు.

# కథలాపూర్‌లో ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి

**కథలాపూర్ ఫిబ్రవరి 19 (ప్రజామంటలు):** మండలంలోని తాండ్రియాల, సిరికొండ గ్రామాలలో హిందూ సామ్రాట్ ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.... హిందూ రాజ్య స్థాపన కోసం ఎంతో శ్రమించిన వీరుడని ఆయన వీరత్వాన్ని కొనియాడారు. శివాజీ ఆశయాలను స్పూర్తిగా తీసుకుని యువత దేశ సంరక్షణ,అభివృద్ధి కోసం పాటుపడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గంగ ప్రసాద్, రాచమదుగు వెంకేశ్వర్ రావు, జిల్లా అధ్యక్షుడు కొడిపెల్లి గోపాల్ రెడ్డి, బీజేవైయం జిల్లా కార్యవర్గ సభ్యులు మామిడిపెల్లి ప్రవీణ్ గౌడ్, మరిపెల్లి రమేష్ గౌడ్, జెలందర్, రాజేందర్, మండల అధ్యక్షుడు తోకల వినోద్, వినోద్, సునీల్, మహేష్, సాగర్, ప్రవీణ్, జీవన్, తరుణ్, శ్రీను, రాజు, రంజిత్, హిందు సేన అధ్యక్షుడు కొడిపెల్లి అనిల్ రెడ్డి, గాంధారి శ్రీనివాస్, ఎంపిటిసి దొప్పల జలందర్, లోకిని గంగనర్సయ్య, నాంపల్లి లింబాద్రి, కిషన్ రెడ్డి, మల్యాల శ్రీనివాస్, నాంపల్లి శ్రీధర్, జీవన్ రెడ్డి, గంగారెడ్డి, అశోక్, బద్రి సత్యం, ముదాం రవి, సృజన్, రాజశేఖర్, రాజ్ కుమార్, వీరేంధర్, భూమయ్య, శ్రీనివాస్, శేఖర్, రాజు హిందూసేన సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# వికలాంగురాలినీ తగులబెట్టి మృతికి కారణమైన వెంకట్రాములును అరెస్ట్ చేయాలి

**జనగామ ఫిబ్రవరి 19 (ప్రజామంటలు):** నారాయణ పేట జిల్లా మద్దూరు మండలం తిమ్మారెడ్డిపల్లి గ్రామానికి చెందిన గొల్ల కృష్ణవేణిని తగులబెట్టిన వెంకట్రాములును



వెంటనే అరెస్టు చేయాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక (ఎన్పిఆర్డి) రాష్ట్ర ఉపాధ్యక్షులు బిట్ల గణేష్ డిమాండ్ చేశారు. శనివారం ఎన్పిఆర్డి జనగామ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సంఘం జిల్లా అధ్యక్షులు పాముకుంట్ల చందు అధ్యక్షతన స్థానిక ఆర్%డ%బి గెస్ట్ హౌస్ వద్ద నిరసన తెలపిన అనంతరం బిట్ల గణేష్ మాట్లాడుతూ కృష్ణవేణి మృతికి కారణమైన వెంకట్రాములుపై 2016 వికలాంగుల హక్కుల పరిరక్షణ చట్టం సెక్షన్ (బి)( డి) ల ప్రకారం కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. మృతురాలి కుటుంబానికి 25 లక్షల ఎక్స్ గ్రేషియా చెల్లించి, బాధితురాలి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి, నిందితుల్ని పట్టుకోవడం కోసం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయాలన్నారు. కేసు విచారణ కోసం ప్రత్యేక ఫాస్ట్రాక్ కోర్టును ఏర్పాటు చేయాలన్నారు. ఫిబ్రవరి 18 నాడు మాయమాటలు చెప్పి కృష్ణవేణిని తీసుకెళ్ళిన వెంకట్రాములు తగలబెట్టడం సభ్య సమాజం సిగ్గుతో తలదించుకునే విధంగా ఉందన్నారు. వికలాంగురాలు అయిన యువతిని నిర్మానుష్య ప్రాంతానికి తీసుకెళ్లి తగల బెట్టడం వలన ఈరోజు ప్రభుత్వ ఆసుపత్రి మహబూబ్ నగర్‌లో చికిత్స పొందుతూ మృతి చెందిందని. మహిళలపై వేధింపులకు పాల్పడుతున్న వారిని కఠినంగా శిక్షించకపోవడం, చట్టాలు కఠినతరం లేకపోవడం వల్లనే ఇలాంటి ఘటనలు రాష్ట్రంలో రోజురోజుకు పెరిగిపోతున్నాయని విమర్శించారు. మహిళల సంక్షేమం కోసం, వారి భద్రత కోసం కట్టుబడి ఉన్నామని గొప్పలు చెబుతున్న ప్రభుత్వం మహిళలపై జరుగుతున్న వేధింపులని ఎందుకు అరికట్టడం లేదని ప్రశ్నించారు. మద్దూర్ మండల కేంద్రంలో జరిగిన ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపించాలని, నిందితుని అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని లేనియెడల రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎం. రాజు, ఇ. మధు, బి. శ్రీదేవి. టి. సురేందర్, కె. వినయ్, సిఎహ్. వెంకటేష్, ఓ. శ్రీశైలం, కె. బాలనర్సయ్య, ఎన్. అరుణ, యు. వేణు ఆర్. శ్రీనివాస్ పాల్గొన్నారు.

# నేడే కీ.శే. సిరిపురం యాదయ్య 12 వ వర్ధంతి

**హైదరాబాద్ ఫిబ్రవరి 19 (ప్రజామంటలు):** తెలంగాణ మలిదశ ఉద్యమంలో అగ్నికి ఆహుతైన పద్మశాలి ముద్దుబిడ్డ కీ.శే. సిరిపురం యాదయ్య 12 వ వర్ధంతి ఈనెల 20వ తేదీ ఆదివారం రోజున ఉదయం 10 గంటలకు హైద్రాబాద్‌లో నిర్వహిస్తున్నట్లు గ్రేటర్ హైదరాబాద్, పద్మశాలి సంఘం,అధ్యక్షులు కత్తుల సుదర్శన్ ఒక ప్రకటనలో తెలిపారు.

తెలంగాణ మలిదశ ఉద్యమంలో భాగంగా ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థులు తలపెట్టిన చలో అసెంబ్లీ కార్యక్రమాన్ని పోలీసులు అడ్డుకుంటున్న దృశ్యాలను టీవీలో చూసి చలించిపోయి, ఎలాగైనా ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనే కృతనిశ్చయంతో తన వెంట తెచ్చుకున్న పెట్రోల్‌ను ఒంటిపై పోసుకొని నిప్పంటించుకొని జై తెలంగాణ అంటూ నినదిస్తూ పోలీసులపైకి పరుగెత్తిన ధీరుడు సిరిపురం యాదయ్య అని అన్నారు. తానొక అగ్నికణమై తెలంగాణ ఉద్యమ మహాయజ్ఞంలో హవిస్సుగా మారి తెలంగాణ స్వరాష్ట్ర సాధన ఉద్యమంలో చెరిగిపోని ముద్ర వేసాడని, అలాంటి మహనీయుడి 12 వ వర్ధంతి 20 వ తేదీ ఆదివారం రోజున జరుపవలిసి ఉన్నదని అన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ గ్రామాన, మండలాల్లో, పట్టణాల్లో, జిల్లా కేంద్రాల్లో సిరిపురం యాదయ్య వర్ధంతి కార్యక్రమాన్ని రాజకీయ పార్టీలకు అతీతంగా తెలంగాణ వాదులందరూ నిర్వహించి ఘనమైన నివాళి అర్పించాలని కోరారు. 20 వ తేదీ ఆదివారం రోజున ఉదయం 10 గంటలకు ఉస్మానియా యూనివర్సిటీ ఎన్ సి సి గేట్ వద్ద గత మూడు సంవత్సరాలుగా చేస్తున్న విధంగానే ఈ యేడు కూడా పెద్ద ఎత్తున శ్రద్ధాంజలి కార్యక్రమం నిర్వహిస్తున్నా మని, అందుబాటులో ఉన్నవారు ఈ కార్యక్రమాల్లో పాలుపంచు కొనగలరని సుదర్శన్ కోరారు.

# మైతాపూర్ ప్రాథమిక పాఠశాలను ఎంపిక చేయకపోవడం శోచనీయం

**రాయికల్ ఫిబ్రవరి 19 (ప్రజామంటలు):** మన ఊరు మన బడి కార్యక్రమంలో భాగంగా 135 మంది విద్యార్థులు ఉన్న మైతాపూర్ ప్రాథమిక పాఠశాలను ఎంపిక చేయకపోవడం శోచనీయం.. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన కు నిధులు కేటాయిస్తున్నందున తక్కువ మంది విద్యార్థులు ఉన్న పాఠశాలలను ఎంపిక చేసి 135 మంది విద్యార్థులు ఉన్న మైతాపూర్ ప్రాథమిక పాఠశాలను అధికారులు ఎంపిక చేయకపోవడం పూర్తిగా వివక్షనే అవుతుందని ఇప్పటికైనా అధికారులు స్పందించి విద్యార్థుల సంఖ్య ఎక్కువ ఉన్న మైతాపూర్ ప్రాథమిక పాఠశాలను ఎంపిక చేయాలని మైతాపూర్ మాజీ ఎంపీటీసీ తలారి నాగమణి రాజేష్ కోరారు.



బెజ్జంకి మండలం గుగ్గిళ్ళ గ్రామంలో కీ.శే. నచ్చ రాజు వెంకట కిషన్ రావు వర్ధంతికి హాజరైన రాజ్యసభ సభ్యులు కెప్టెన్ వి. లక్ష్మీ కాంతారావు, ఎంఎల్సి సురభి వనిదేవి హుస్నాబాద్ నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత శాసనసభ్యులు వొడితల సతీష్ కుమార్, కరీంనగర్ జిల్లా టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, చైర్మన్ జివి రామకృష్ణ, మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్ రావు



# మంత్రి గంగులను సన్మానించిన మున్నూరు కాపులు

**చిగురుమామిడి ఫిబ్రవరి 19 (ప్రజామంటలు):** మండల కేంద్రానికి వచ్చిన మున్నూరు కాపు ముద్దుబిడ్డ, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ ను చిగురుమామిడి మండల మున్నూరు కాపు సంఘం నాయకులు శనివారం మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. మంత్రిని కలిసిన వారిలో సుందరగిరి సర్పంచ్ శ్రీమూర్తి రమేష్ పటేల్, కొండాపూర్ సర్పంచ్ పెద్దపల్లి భవాని అరుణ్ పటేల్, ఇందుర్తి మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు చింతపూల అంజయ్య పటేల్, బొమ్మనపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు తోట శ్రీనివాస్ పటేల్, గంప సంపత్ కుమార్ పటేల్, జర్నలిస్టులు పత్తెం రమేష్ పటేల్, చిట్టెంపల్లి శ్రీనివాస్ పటేల్ తదితరులు ఉన్నారు.

# వికలాంగుల కోసం ఆన్ లైన్ పథకాలు

**జనగామ ఫిబ్రవరి 19 (ప్రజామంటలు):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వికలాంగుల కోసం అనేక ఆన్‌లైన్ పథకాలను ప్రారంభించిందని మహిళలు, వికలాంగులు మరియు వృద్ధుల విభాగం జనగామ జిల్లా సంక్షేమ అధికారి జయంతి ఒక ప్రకటనలో తెలిపారు. జనగామ జిల్లాకు బ్యాటరీ వీల్‌చైర్లు (06), ల్యాప్‌టాప్‌లు (04), డేశీ ప్లేయర్‌లు 2, 4జి స్మార్ట్ ఫోన్‌లు (07) తదితర ఉపశమన పరికరాలను మంజూరు చేసిందని,అర్హులైన దివాంగ్యులు 28.02.20212 దరఖాస్తులు చేసుకోవచ్చునని అన్నారు. ఆసక్తి కలిగిన అభ్యర్థులు వివరాలకు 9573139411లో సంప్రదించ గలరని ఆమె తెలిపారు.



తరిగొప్పుల మండల నూతన మండల రెవెన్యూ ఆఫీసర్‌గా భాద్యతలు చేపట్టిన అరుణ

# ఎల్జిలోన్స్ మంజూరు, అందజేత

**మల్యాల ఫిబ్రవరి 19 (ప్రజామంటలు):** ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లిమిటెడ్ పరిధిలోని ఎల్జిలోన్స్ మంజూరైనట్లు సహకార సంఘం అధ్యక్షులు బోయిన్పల్లి మధుసూదన్ రావు తెలిపారు. సంఘ పరిధిలోని రుణం పొందిన ఆరుగురు



రైతులకు శనివారం అందజేసినట్లు సంఘం అధ్యక్షులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘం డైరెక్టర్లు, సీఈఓ అనిల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పొదుపు మహిళలకు ఒక భద్రత

**చిగురుమామిడి ఫిబ్రవరి 19 (ప్రజామంటలు):** మండలం బొమ్మనపల్లి మహిళా పొదుపు సంఘం 21వ వార్షిక మహాసభ శనివారం ఘనంగా జరిగింది. ఈ పొదుపు సంఘాన్ని ఉద్దేశించి సైదాపూర్ సమితి అధ్యక్షురాలు శారద మాట్లాడుతూ.... పొదుపు అనేది మహిళలకు ఒక భద్రత బాధ్యత విధంగా ఉంటుందని, ప్రతి ఒక్కరూ సరైన సమయానికి పొదుపు సంఘంలో డబ్బులు చెల్లించి అప్పు తీసుకునే వారు సరైన



సమయానికి డబ్బులు చెల్లించి సంఘానికి సహకరించాలని బాధ్యతలతో మంచి పేరు తెచ్చుకోవాలని కోరారు. అందరూ కలిసి సమైక్యంగా ఉంటే మహిళా పొదుపు సంఘం భవనాలు ఏర్పాటు చేసుకోవాలని ఆమె వారికి తెలియజేశారు. ఈ సమావేశంలో మహిళా పొదుపు సంఘం అధ్యక్షురాలు దేశిని సులోచ, గనంకాలు భోజనపల్లి సంధ్యారాణిలు మాట్లాడుతూ... మహిళలకు ఆదర్శంగా నిలుస్తూ గ్రామంలోని 560 మందితో సంఘ నడిపిస్తూ నిల్వ ఉన్న డబ్బులు 46 లక్షలు రూపాయలు మహిళను ఆదుకుంటూ మహిళకు ఒక భరోసాగా నిలుస్తుందని వారు తెలియజేశారు. ఈ మహాసభలో సంఘ సభ్యులు పొదుపు సంఘం మహిళలు పాల్గొన్నారు.

తరిగొప్పుల మండలంలో శివాజీ సేన ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ, ఛత్రపతి శివాజీ 393వ జయంతి వేడుకలు





## పసుపు పంటకు
# మద్దతు ధర రూ.15 వేలు కల్పించాలి

**రాయికల్ ఫిబ్రవరి 19 (ప్రజామంటలు):** పసుపు పంటకు మద్దతు ధర పదిహేను వేలు గిట్టుబాటు ధర కల్పించాలని రైతు ఐక్య వేదిక నాయకులు రాయికల్ తహశీల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా రైతు ఐక్యవేదిక నాయకులు మాట్లాడుతూ పసుపు పంటను మద్దతు ధరలో చేర్చి చట్టబద్ధత కల్పించి మార్కెట్లో నష్టం రాకుండా చూడాలని, ఈ పంటకాలంలో అధిక వర్షాలతో దుంపకుళు సోకి దిగుబడి తక్కువ వచ్చి అధిక నష్టం వాటిల్లిందని, నష్టపరిహారం బోనస్ కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు పన్నల తిరుపతి రెడ్డి, భారతీయ కిసాన్ సంఘ్ జిల్లా అధ్యక్షులు రావుల లింగారెడ్డి, ఉపాధ్యక్షులు మెక్కొండ రాంరెడ్డి, జిల్లా నాయకులు చింతలపల్లి గంగారెడ్డి, క్యాతం సాయిరెడ్డి, గుజ్జుల మోహన్ రెడ్డి, బందెల మల్లయ్య, కోల నారాయణ, నర్సారెడ్డి, ఎడమల జగదీష్, లింగారెడ్డి, మహిపాల్ రెడ్డి, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# మెట్‌పెల్లిలో గంజాయి పట్టివేత

**మెట్ పెల్లి/కోరుట్ల టౌన్ 19 (ప్రజామంటలు):** అక్రమంగా గంజాయి తరలిస్తున్న వ్యక్తిని పట్టుకున్నట్లు ఎక్సైజ్ సి.ఐ. రాధ పేర్కొన్నారు. మెట్ పెల్లి పాత బస్టాండ్ సమీపంలో గంజాయి విక్రయిస్తున్నారన్న ఖచ్చితమైన సమాచారం మేరకు దాడులు నిర్వహించినట్లు అనుమానాస్పదంగా సంచరిస్తున్న జహంగీర్ ఖాన్ అనే వ్యక్తిని



పట్టుకొని విచారించగా 100 గ్రాముల గంజాయి పట్టుబడినట్లు తెలిపారు. తనిఖీల్లో పట్టుబడిన గంజాయిని స్వాధీనం చేసుకుని వాహనం సీజ్ చేసి జహంగీర్ ను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు సి.ఐ. రాధ వెల్లడించారు. గంజాయి రవాణా ఎవరైనా రవాణా చేసినా విక్రయించినా కఠిన చర్యలు తీసుకుంటామని ఎక్సైజ్ సి.ఐ. రాధ హెచ్చరించారు. తనిఖీల్లో ఎస్.ఐ. సమ్మయ్య, సిబ్బంది వహీద్, అఫ్రోజ్, విజయలక్ష్మి లు ఉన్నారు.

## ఆరె కుల విద్యావంతుల వేదిక ఆధ్వర్యంలో
# ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి

**హన్మకొండ ఫిబ్రవరి 19 (ప్రజామంటలు):** ఆరె కుల విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు మ్షెటె చిరంజీవి ఆధ్వర్యంలో కాకతీయ విశ్వవిద్యాలయం మ్నెదటి గేటు ముందు కేక్ కట్ చేసి శ్రీశ్రీశ్రీ ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి ఉత్సవాలను జరుపడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆరె సంక్షేమ సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు మరియు తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విమోచన కమీషన్



చైర్మెన్ నాగుర్ల వేంకటేశ్వర్లు, చెట్టుపెల్లి శివాజీ, ఆత్మీయ అతిథులుగా భలేరావు మనోహర్ రావు, జెండా రాజేష్ , సోమిడి అంజన్ రావు, ఆరె కుల విద్యావంతుల వేదిక ఉమ్మడి వరంగల్ జిల్లా వర్కింగ్ ప్రెసిడేంట్ మారిజోడు నర్సింగారావు, ప్రధాన కార్యదర్శులు లడే శివ, కోలే కృష్ణ, నాయకులు జీవన్, డా?విరేశం, డా. రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## దాతల సహకారంతో
# 10వ తరగతి విద్యార్థులకు స్నాక్స్



**ఇబ్రహీంపట్నం ఫిబ్రవరి 19 (ప్రజామంటలు):** నేడు మండల పరిధిలోని వర్షకొండ జిల్లా పరిషత్ ఉన్నత ప్రాథమిక పాఠశాలలో సాయంత్రం సమయంలో ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నందున, బడి పిల్లలు ఆకలితో వుంటే చదువుపై శ్రద్ద వుండదని, అందుకు దాతల సహకారంతో స్నాక్స్ ఇస్తున్నట్టు, ప్రధానోపాధ్యాయులు గడ్డం శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ పోనకంటి వెంకట్, ఉపసర్పంచ్ మంగిలిపెల్లి లక్ష్మణ్, ఉపాధ్యాయులు రాజేందర్, కృష్ణ ప్రసాద్, మురళి, తిరుమల, ఇబ్రహీం, భాగ్యలక్ష్మి లు పాల్గొన్నారు.

# మండలంలో నేడు మంత్రి ఎమ్మెల్యే పర్యటన

**మల్యాల ఫిబ్రవరి 19 (ప్రజామంటలు):** ముత్యంపేట గ్రామంలోని గ్రామ పంచాయతీ భవనం, మల్యాల గ్రామ పంచాయతీ మరియు మండల పరిషత్ కాంప్లెక్స్ మరియు బస్ షెల్టర్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి రాష్ట్ర సంక్షేమ శాఖ మాత్యులు కొప్పుల ఈశ్వర్, ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్ కుమార్, శాసనసభ్యులు సుంకె రవిశంకర్, జెడ్పి చైర్పర్సన్ దావ వసంత, టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు శాసనసభ్యులు విద్యాసాగర్ రావు, జిల్లా కలెక్టర్ రవి ఆదివారం పర్యటించనున్నట్లు ఎంపీడీవో శైలజ రాణి తెలిపారు.

# ఉచిత వైద్య శిబిరానికి స్పందన

**సికింద్రాబాద్ ఫిబ్రవరి 19 (ప్రజామంటలు):** హెల్పేజ్ ఇండియా ఆధ్వర్యంలో న్యూ బోయిగూడ లోని రైల్ కళారంగ్ బస్తీలో శనివారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా స్థానిక బస్తీ వాసులకు బీపీ, సుగర్ టెస్టులను నిర్వహించి, మందులను ఉచితంగా అందచేశారు. కార్యక్రమంలో ఎపీవో కళాధర్, ఫార్మాసిస్ట్ బాలరాజు, మొబైల్ ఆఫీసర్ వెంకన్న, బస్తీ ప్రెసిడెంట్ ఎం.డీ అక్బర్, నాయకులు బి. నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.



## పేద, మధ్యతరగతి ప్రజలకు అనుగుణంగా
# బడ్జెట్ సవరణలు చేయాలి

**జనగామ ఫిబ్రవరి 19 (ప్రజామంటలు):** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ సామాన్య, మధ్యతరగతి ప్రజలకు అనుకూలంగా లేదని, బడ్జెట్‌ను సవరణలు చేయాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మోకు కనకారెడ్డి కోరారు. శనివారం జనగామ పట్టణ కేంద్రంలోని ప్రజాసంఘాల కార్యాలయంలో సీఐటీయూ



జిల్లా కార్యదర్శి రాపర్తి రాజు అధ్యక్షతన ప్రజాసంఘాల జిల్లా ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో కనకారెడ్డి మాట్లాడుతూ.... రైతు, సీఐటీయూ, వ్యవసాయ కార్మిక సంఘాల కేంద్ర కమిటీల పిలుపుమేరకు ఈనెల 25వ తేదీన జిల్లా, మండల కేంద్రాలలో కేంద్ర బడ్జెట్‌కు నిరసనగా ధర్నా కార్యక్రమాలు నిర్వహించాల్సి ఉందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ బాడా కార్పొరెట్ సంస్థలకు కొమ్ముకాస్తున్నట్టు ఉందని, పేద, సామాన్య, మధ్యతరగతి ప్రజల సంక్షేమం, ఆర్థిక అభివృద్ధికి మేలు చేసేదిగా లేదని విమర్శించారు. ఇప్పటికైనా తక్షణమే బడ్జెట్ సవరణలు చేసి సామాన్య, పేద, మధ్యతరగతి ప్రజల సంక్షేమం కోసం బడ్జెట్ కేటాయింపులు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రజాసంఘాల నాయకులు ఇర్రి అహల్య, పోత్కనూరి ఉపేంద్రర్, ఆర్.మీట్యానాయక్, బాల్నే వెంకటమల్లయ్య, బి. చందు నాయక్, ఎ. సురేష్, ఎం. గణేష్, జి. మల్లేష్ రాజ్ పాల్గొన్నారు.

# శివాజీ జయంతి వేడుకలు

**రాయికల్ ఫిబ్రవరి 19 (ప్రజామంటలు):** రాయికల్ పట్టణంలో శివాజీ గోనె కాపు సంఘం, సంఘమిత్ర యూత్ ఆధ్వర్యంలో ఛత్రపతి శివాజీ మహరాజ్ 392వ జయంతి



వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా శివాజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... భారత జాతి గర్వించదగ్గ శివాజీ మహరాజ్ ని, హిందూ మతాన్ని ధర్మాన్ని కాపాడిన మహాయోధుడిని అన్నారు. హిందూ రాజ్య స్థాపన కోసం అహర్నిశలు కృషి చేశాడని, ప్రజా సంక్షేమం కొరకు పాటుపడిన వ్యక్తి ఛత్రపతి శివాజీ అని అన్నారు. శివాజీ ఆశయాలను స్ఫూర్తిగా యువత తీసుకొని దేశ అభ్యున్నతి కోసం పోరాడాలని అన్నారు. యువత వ్యక్తిగత విలాసాలకు కాకుండా ప్రజా సంక్షేమం కోసం పాటుపడాలని ఈసందర్భంగా వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు పాతూరి రమాపతి రెడ్డి, సంఘమిత్ర యూత్ అధ్యక్షులు ఎద్దండి దివాకర్ రెడ్డి, కౌన్సిలర్ తురగ శ్రీధర్ రెడ్డి, మహేందర్, సభ్యులు కోయ్యేడి మహిపాల్ రెడ్డి, పటేల్ శివ, గంగారెడ్డి, పడిగెల రవీందర్ రెడ్డి, సుధాకర్, మల్లారెడ్డి, జలపతి రెడ్డి, శేఖర్, మోహన్ రెడ్డి, రాజేందర్ రెడ్డి, సంతోష్, విజయ్, నాగిరెడ్డి రవీందర్రెడ్డి, అరవింద్, మోహన్ రెడ్డి, సతీష్, గోపాల్, సత్యం మరియు సంఘ సభ్యులు యూత్ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రముఖ వైద్యులు డా.రాజారెడ్డి కన్నుమూత

**ధర్మపురి ఫిబ్రవరి 19 (ప్రజామంటలు):** ధర్మపురి క్షేత్రానికి చెందిన ప్రముఖ వైద్యులు డాక్టర్ రాజరెడ్డి (76) శనివారం కన్ను మూశారు. ఆయనొక విజ్ఞాన ఖని. బహుముఖ ప్రజ్ఞాశాలి. వృత్తి వైద్యమే అయినా, ప్రవృత్తి కొత్త విషయాలను తెలుసుకోవడంలో అత్యంత ఆసక్తి. బోధనలో, విశ్లేషణలో ఆయనకు ఆయనే సాటి. అలా అంటే ఒప్పుకునే వారు కాదు. వేద వేదాంగ, పురాణ, శాస్త్రాగమ, నృత్య, గీత, నాట్య పాండిత్య, సకల కళలకు కాణాచి అయిన ఈ క్షేత్ర వాసుడిని కావడం, విశేషించి అలాంటి మేధావులతో నిత్య సంభాషణల ద్వారా కొంత జ్ఞాన సముపార్జన చేసే అవకాశం కలుగడం తన పురాకృత పుణ్యం అనేవారు.



వెనుగుమట్లలో పుట్టి, వైద్య విద్యా పారంగతులై, ధర్మపురిలో ప్రైవేటు ప్రాక్టీస్ ప్రారంభించి పేదల పెన్నిధిగా, ప్రాణ దాతగా పేరు తెచ్చుకున్నారు. ధర్మపురి ప్రభుత్వ ఆసుపత్రిలో ఉద్యోగంలో చేరి కరీంనగర్ జిల్లా ఆసుపత్రిలో రెసిడెంట్ మెడికల్ ఆఫీసర్ గా రిటైర్ అయ్యారు. శేషప్ప సాహితీ మిత్ర మండలి, యువ సమైకృతా సంఘం, యువజన సంఘం, శ్రీ లక్ష్మీ నరసింహ నాట్య మండలి, తదితర సంస్థలతో సంబంధం కలిగి, పలువురికి ఆయన అందించిన ప్రోత్సాహం మరవలేనిది. కొంత కాలం వరకు ఒక్క రాజకీయ వేదిక తప్ప ధర్మపురి క్షేత్రంలో కవి సమ్మేళనం, నాటక ప్రదర్శనం, గ్రంథా లయ, విద్యా సంబంధ వార్షికోత్సవం, సాహితీ సమావేశం, ఏ కార్యక్రమం అయినా ఆయన అధ్యక్ష స్థానంలో ఉండి, సమీక్ష చేయని దినం లేదంటే అతిశయోక్తి కాదేమో. దీన జన బాంధవునిగా, అవసరాన్ని బట్టి దాతగా పేరుగాంచి, నవ్వుతూ నవ్విస్తూ పిల్లల్లో, పెద్దల్లో ఒకే మాదిరిగా ఉండే రాజరెడ్డి, ఇటీవలే అనారోగ్యానికి గురి అయి, పెద్ద కుమారుడి వద్ద చికిత్స తీసుకుంటూ, కరీంనగర్ ప్రైవేటు ఆసుపత్రికి తరలించబడి శనివారం మధ్యాహ్నం శాశ్వత నిద్రలోకి జారుకున్నారు. ధర్మపురి ప్రజల్లో విషాదం. నింపి సెలవు తీసుకున్నారు. రాజరెడ్డికి భార్య, ముగ్గురు కుమారులు కాగా పెద్దాయన శ్రీనివాస రెడ్డి జగిత్యాలలో ప్రముఖ పిల్లల వైద్యులు.. రెండవ కుమారుడు శ్రీనాథ రెడ్డి అమెరికాలో వైద్య వృత్తిలో ఉన్నారు. చివరి కొడుకు వైద్య విద్య చదివి రాజకీయాలలో రాణిస్తూ, తెరాస నేతగా ప్రస్తుతం ఉమ్మడి కరీం నగర్ జిల్లా డీసీఎంఎస్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి పని చేస్తున్నారు. ఆయన భౌతిక కాయాన్ని ధర్మపురి స్వ గృహానికి తేగా మంత్రి కొప్పుల ఈశ్వర్, జగిత్యాల జడ్పీ చైర్ పర్సన్ వసంత, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, ఏపీఐఐ సి మాజీ డైరెక్టర్ నర్సింగరావు తదితర ప్రముఖులు నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు. రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మెన్ రాజేశం గౌడ్, రాష్ట్ర బీసీ కమిషన్ తొలి చైర్మెన్ బి. ఎస్. రాములు తదితరులు సంతాపం తెలిపారు. ఆదివారం ఉదయం అంత్యక్రియలు నిర్వహించనున్నారు.

# ఛత్రపతి శివాజీ 393వ జయంతి

**నర్మెట్ట ఫిబ్రవరి 19 (ప్రజామంటలు):** భారతీయ జనతా పార్టీ నర్మెట మండల అధ్యక్షులు ధరావత్ రాజు నాయక్ ఆధ్వర్యంలో నర్మెట చౌరస్తాలో ఘనంగా చత్రపతి శివాజీ



మహారాజ్ 393వ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ధరావత్ రాజు నాయక్ గారు మాట్లాడుతూ.... ధైర్యానికి, దేశభక్తికి, దైవ భక్తికి దీరత్వానికి మారుపేరు నవతరానికి ఒక స్ఫూర్తి చత్రపతి శివాజీ అని అన్నారు. దేశంలో హిందువుల పైన జరిగే దాడులకు చత్రపతి శివాజీ చూపిన బాటలో ఎదురు తిరిగి ఆయన చూపిన శౌర్యాన్ని హిందూ సమాజం ఆచరిస్తేనే హిందూ దేశం సుభిక్షంగా ఉంటుందని అదే చత్రపతి శివాజీ మహారాజ్ గారికి మనమిచ్చే ఘన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల ఉపాధ్యక్షులు తిరుపతి రెడ్డి, లింగాల మహేష్, ధరావత్ శ్రీను, కార్యదర్శులు ధరావత్ వినోద్, గంగం ప్రభాకర్ రెడ్డి, మండల అధికార ప్రతినిధి వాసుదేవ రెడ్డి, గిరిజన మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు నరేష్, బీజేవైఎం మండల అధ్యక్షులు పోలు రాజు, గిరిజన మోర్చా మండల అధ్యక్షులు సాయినాథ్, బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శి వెంకటేష్, బూత్ అధ్యక్షులు నరేష్, రాజు, ప్రతాపరెడ్డి, సోషల్ మీడియా కో కన్వీనర్ హుస్సేన్ సురేష్ దితరులు పాల్గొన్నారు.

# "ఆశ" సిబ్బందికి స్మార్ట్ ఫోన్‌లు పంపిణీ



**చిగురుమామిడి ఫిబ్రవరి 19(ప్రజా మంటలు):** మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండలంలోని అన్ని గ్రామాల "ఆశ" సిబ్బందికి స్మార్ట్ ఫోన్ లు పంపిణీ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల్లో ప్రతి రోజు నిత్యం వారు చేస్తున్న సేవలు వెలకట్టలేనివి అని కరోనా నేపథ్యంలో సైతం గ్రామాల్లో ప్రతినిత్యం వారికి అందుబాటులో ఉంటూ మందులు పంపిణీ చేయడం జరిగింది. కుటుంబాన్ని సైతం లెక్కచేయకుండా పాజిటివ్ వచ్చిన వారికి కిట్లు అందజేస్తూ వారికి ఎప్పటికప్పుడు పరీక్షలు పంపిస్తూ ముందు ఉన్నారన్నారు వ్యాక్సిన్ వేయటంలో సైతం ప్రతి ఇంటింటికి సర్వే చేసి మొదటి డోస్ రెండవ డోస్ వేపించ ద%శీ%లో వంద శాతం పని చేయడం జరిగిందని వారిని ప్రభుత్వం గుర్తించి గౌరవ వేతనం సైతం పెంచడం జరిగింది. వారు చేస్తున్న పనిని ఎప్పటికప్పుడు ఆన్లైన్ చేయడం కోసం శనివారం స్మార్ట్ఫోన్లు సైతం అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కొత్త వినీత శ్రీనివాస్ రెడ్డి, వైస్ ఎంపీపీ రాజిరెడ్డి, సింగిల్విండో చైర్మన్ వెంకట రమణారెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కోమ్మర మంజుల మహేందర్ రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు ఎంపీడీవో విజయలక్ష్మి, డాక్టర్ నాగ శేఖర్, వైద్య సిబ్బంది, ఆశాలు తదితరులు ఉన్నారు.

**చిగురుమామిడి మండల జెడ్పీటీసీ గికురు రవిందర్ తండ్రి వీరయ్య ఇటీవల మరణించగా, వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ మంత్రి, హుజూరాబాద్ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్, వృక్ష ప్రసాద దాత జన్నపురెడ్డి సురేందర్ రెడ్డి బిజెపి నాయకులు**



# సాంస్కృతిక కార్యక్రమాల మెమొంటో అందజేత

**ఇబ్రహీంపట్నం ఫిబ్రవరి 19 ( ప్రజామంటలు):** మండలంలోని వర్షకొండ గ్రామంలో మాఘ పౌర్ణమి రోజున శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి వారి కళ్యాణ మహోత్సవం సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న 40 మంది విద్యార్థులకు, విశ్వ బ్రాహ్మణ సంఘ సభ్యులు మెమొంటో అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల విశ్వ బ్రాహ్మణ అధ్యక్షుడు మదనపల్లి జలంధర్, సభ్యులు శ్రీధర్ ,నారాయణ, సంతోష్, గంగాధర్, నాగేష్, పాల్గొన్నారు.



# ఘనంగా చత్రపతి శివాజీ జయంతి వేడుకలు

**సికింద్రాబాద్ ఫిబ్రవరి 19 (ప్రజామంటలు):** ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలను స్కై ఫౌండేషన్ శనివారం ఘనంగా నిర్వహించింది. 27 ఏళ్ల పాటు సుధీర్ఘ పోరాటాలు చేసిన యోధుడు, వ్యూహకర్త యువతకు మార్గదర్శిగా మారిన ఛత్రపతి



శివాజీ మహారాజ్ వేడుకలను నిర్వహించడం అదృష్టంగా భావిస్తున్నామని పలువురు వక్తలు పేర్కొన్నారు. ఈ వేడుకలలో స్టేట్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ప్రెసిడెంట్ చంద్రమౌళి, ఫౌండేషన్ ప్రెసిడెంట్ వై. సంజీవ కుమార్, వైస్ ప్రెసిడెంట్ ఓ. పావని సభ్యులు సాయి, సుచిత్ర, సతీష్ చంద్ర తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద ఫ్యామిలీకి వివాహ కానుక

**సికింద్రాబాద్ ఫిబ్రవరి 19 ( ప్రజా మంటలు):** నిరుపేద కుటుంబానికి చెందిన యువతి వివాహానికి సాయం చేసేందుకు ముందుకు వచ్చిన ముదిరాజ్ సేవ సంఘం రాష్ట్ర అధ్యక్షులు డా. పడిగె యాదగిరి, కార్యదర్శి పొట్లకాయల వెంకటేశ్వర్ ముదిరాజ్ లను పలువురు అభినందించారు. తండ్రి లేని ముదిరాజ్ బిడ్డ వివాహానికి సంఘం పక్షాన మంగళ సూత్రం, మట్టెలు, పెండ్లి బట్టలు ఇచ్చినట్లు పేర్కొన్నారు.



# తెలంగాణ జనం మెచ్చేది 'జాన పదాలే'
## "జర నను సూడు పిలగో" సాంగ్ పోస్టర్ ఆవిష్కరణ

**కథలాపూర్ ఫిబ్రవరి 19 (ప్రజామంటలు):** శనివారం భూషణ్ రావు పేట గ్రామంలో జర నను సూడు పిలగో సాంగ్ పోస్టర్ను టీమ్ సభ్యులతో కలిసి మార్క్ ఫెడ్ మాజీ చైర్మెన్ లోక బాపు రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... తెలంగాణ జనం మెచ్చేది.. జాన పదాలే.. అని తెలుగు ప్రజల జీవన విధానం పల్లె పాటల్లో కనిపిస్తోందన్నారు. నిర్మాత శ్రీనివాస్ మాట్లాడుతూ.... పల్లెటూరి అమ్మాయి ప్రేమను తెలిసేలా పల్లెదనం ఉట్టిపడే రీతిలో నేటి యువత మనస్సును ఆకట్టుకునే సాంగ్ ను చిత్రీకరించమన్నారు. త్వరలో సాంగ్ రిలీజ్ చేస్తామని నిర్మాత శ్రీనివాస్



తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కూన సులోచన శ్రీనివాస్, ఎంపీటీసీ కొండ ఆంజనేయులు, పుంద్ర జనార్దన్, పురుకుటపు గంగారెడ్డి, గడ్డం శేఖర్, జవిడి తిరుపతి రెడ్డి, సాంగ్ నిర్మాత డాక్టర్ బత్తిని శ్రీనివాస్ గౌడ్, కెమెరామెన్ చందు, ప్రసాద్, మ్యూజిక్ శ్రీరాములు, మహేంధర్, ముకుంద ప్రియా, పల్ల అనిల్, సతీష్ కుమార్, చంద్ర శేఖర్ పలువురు నటీనటులు ఉన్నారు.

# పెళ్ళిరోజు ఆశ్రమాల్లో అన్నదానం

**జనగామ ఫిబ్రవరి 19 (ప్రజామంటలు):** ఆకుల నరేష్, శ్వేత పెళ్లి రోజు సందర్భంగా పవన్ కళ్యాణ్ హెల్పింగ్ పీపుల్స్, జనగామ ఆధ్వర్యంలో శనివారం జనగామ జిల్లా



రాజరాజేశ్వరి వృద్ధాశ్రమం, వర్ధన్ ఆశ్రమాల్లో అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు గుజ్జుల నాలిన్ రోహిత్, జోగు భాస్కర్, ముఖ్య సలహాదారుడు కర్రె రాజశేఖర్, రంజిత్, సాయి,శివ, సాయి, రోహిత్, నాని, మను, దిలీప్, వసిం పాల్గొన్నారు.

## సంత్ శ్రీ సేవాలాల్ జయంతిని
# విజయవంతం చేయండి
### - డా. దశరత్ నాయక్ బుక్యా

జగిత్యాల ఫిబ్రవరి 19 (ప్రజామంటలు): రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ఈ నెల 21 నిర్వహించే సంత్ శ్రీ సేవాలాల్ మహరాజ్ జయంతి వేడుకలను విజయవంతం చేయాలని సంత్ శ్రీ సేవాలాల్ మహరాజ్ భవన్ జిల్లా అభివృద్ధి కమిటీ ఫోరమ్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు డా. బుక్యా దశరత్ నాయక్ కోరారు. శనివారం ఆయన ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 21 న సంత్ శ్రీ సేవాలాల్ మహరాజ్ 283 వ జయంతి వేడుకలను రాష్ట్ర ప్రభుత్వం జగిత్యాల నిర్వహణకు ఏర్పాట్లు చేసిందన్నారు. స్థానిక గీతా విద్యాలయం పక్కన గల బంజార భవనం స్థలంలో నిర్వహణ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే సంజయ్ కుమార్ సారథ్యంలో జరుగుతుందని మంత్రి కొప్పుల ఈశ్వర్ తోపాటు ఇతర ప్రజా ప్రతినిధులు, అధికారులు హాజరు కానున్నారని ఈ జయంతి వేడుకలకు జిల్లాలో ని అన్ని తండాల నుంచి బంజారా సోదర సోదరీమణులు అధిక సంఖ్యలో హాజరు కావాలని బుక్యా దశరత్ నాయక్ కోరారు. ఈ కార్యక్రమం విజయవంతం చేయడానికి ప్రతి ఒక్కరు సహకరించాలని డా. బుక్యా దశరత్ నాయక్, గౌరవ అధ్యక్షులు శ్యామ్ నాయక్, జవహర్ లాల్ నాయక్, ప్రధాన కార్యదర్శి మాలోతు లచ్చా నాయక్ లు కోరారు.

# తెలంగాణ అభివృద్ధి గేమ్ చేంజర్‌గా రీజినల్ రింగ్ రోడ్డు

**త్రిబుల్ ఆర్‌తో 4కోట్ల85 లక్షల మందికి ఉపాధి**

**హైదరాబాద్ ప్రజలకు ప్రధాని మోడీ గిఫ్ట్ ఇది**

**కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి**



**సికింద్రాబాద్ ఫిబ్రవరి 19 (ప్రజామంటలు):** తెలంగాణ ముఖచిత్రంలో ఓ మైలు రాయిగా నిలిచిపోయే ఓ అద్భుత గేమ్ చేంజర్ రీజినల్ రింగ్ రోడ్డుకు కేంద్ర ప్రభుత్వం రూ 32వేల 755 కోట్ల నిధుల విడుదలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని కేంద్ర సాంస్కృతిక, పర్యాటక, నార్త్ ఈస్టర్న్ రీజియన్ డెవలప్మెంట్ శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం కవాడిగూడ లోని సీజీవో టవర్స్ లోని ప్రెస్ ఇన్ఫార్మేషన్ బ్యూరో ఆడిటోరియంలో జరిగిన ప్రెస్ కాన్ఫరెన్స్ లో ఆయన మాట్లాడుతూ..మోడీ ప్రధాన మంత్రి అయిన తర్వాత ఏడేండ్లలో 2483 కిలోమీటర్ల 75 ప్రధాన రహదారులను రూ 31వేల 624 కోట్ల నిధులతో నిర్మించామన్నారు. గత 65 ఏండ్లతో పోల్చితే తెలంగాణ లో రహదారుల నిర్మాణం 99 శాతం పెరిగిందని, రాష్ట్రంలో ఒక్క పెద్దపల్లి జిల్లా మినహా అన్ని జిల్లా కేంద్రాలకు నేషనల్ హైవేలకు అతి తక్కువ సమయంలో కనెక్టివిటీ కల్పించామన్నారు. అలాగే రూ15 వేల 113 కోట్ల నిధులతో చేపట్టిన పలు రహదారులు నిర్మాణంలో ఉన్నాయన్నారు. రూ 3314 కోట్ల సీఆర్ఐఎఫ్ నిధులతో రాష్ట్రంలో మారుమూల ప్రాంతాల్లో రోడ్ల నిర్మాణానికి కేటాయించామన్నారు. నేషనల్ హైవేలపై రోడ్డు దాటేందుకు గాను, ప్రమాదాల నివారణకు కేంద్రం ఆర్యూబీ, ఆర్వోబీ లతో పాటు పలు రక్షణ చర్యల కోసం గుర్తించిన 378 బ్లాక్స్పాట్ లోకేషన్లలో పనుల నిర్వహణకు రూ 850 కోట్ల నిధులను కేటాయించామని కిషన్ రెడ్డి వివరించారు. రాష్ట్రంలో జాతీయ రహదారులతో పాటు ప్రాంతీయ రోడ్ల అభివృద్ధికి గాను కేంద్ర ప్రభుత్వం ఇప్పటివరకు మొత్తం రూ 93వేల 656 కోట్ల నిధులను కేటాయించడం జరిగిందన్నారు.

**హైదరాబాద్-బెంగళూర్ రోడ్డు ఇక సూపర్:**
హైదరాబాద్-బెంగళూర్ నేషనల్ హైవే నంబర్ 44లో 251 కిలో మీటర్ల మేర అత్యాధునిక స్థాయిలో సూపర్ ఇన్ ఫార్మేషన్ రహదారిగా మార్చేందుకు గాను రూ 4750 కోట్ల నిధులను ప్రధానమంత్రి గతిశక్తి స్కీం కింద కేటాయించామని కిషన్ రెడ్డి చెప్పారు. ఈ రోడ్లపై ప్రయాణించే సమయంలో పెట్రోల్ పంపులు, ఆసుపత్రులు, ట్రాఫిక్ వివరాలు లాంటి పూర్తి ఇన్ ఫార్మేషన్ ను డిజిటల్ బోర్డుల ద్వారా డిస్ప్లే అవుతుందన్నారు. రియల్ టైమ్ డిజిటల్ వ్యవస్థ తో ఈ హైవే పై జర్నీ మరింత సులంభంగా, సౌకర్యవంతంగా మారనుందని, ఈ పనులకు సంబంధించి డీపీఆర్ జరుగుతుందన్నారు.

షోలాపూర్-కర్నూల్-చెన్నై హైవే నిర్మాణానికి రూ 1961 కోట్ల నిధులు, హైదరాబాద్-వైజాగ్ హైవే కోసం రూ 4308 కోట్లు, హైదరాబాద్-రాయపూర్ హైవేకు రూ 3176 కోట్లు, హైదరాబాద్%--%ఇండోర్ రోడ్డు కోసం రూ 4244 కోట్లు, నాగాపూర్-విజయవాడ హైవే కై రూ 2670 కోట్లు, మంచిర్యాల-విజయవాడ రహదారికి రూ 6319 కోట్లు, రీజినల్ రింగ్ రోడ్డు( ఆర్ఆర్ఆర్) కు నిధుల కేటాయింపు జరిగిందన్నారు.
రీజినల్ రింగ్ రోడ్డుకు భారీగా నిధులు: లక్షలాది మందికి ఉపాధి కల్పించే హైదరాబాద్ చుట్టూ నిర్మించే రీజినల్ రింగ్ రోడ్డు కోసం కేంద్రం భారీగా నిధులను కేటాయిందని మంత్రి కిషన్ రెడ్డి వివరించారు. నేషనల్ హైవేస్ ఆఫ్ అథారిటీ ఇండియా ద్వారా నిర్మించే త్రిబుల్ ఆర్ రహదారిని మొదటగా నాలుగు లైన్లుగా నిర్మిస్తామని, తర్వాత ట్రాఫిక్ ను బట్టి దీనిని 8 లైన్ల రహదారిగా మార్చే ఆలోచన కూడ ఉందన్నారు. తెలంగాణ సంపూర్ణ అభివృద్ధికి ఇదో మైలు రాయిగా చరిత్రలో నిలిచిపోతుందన్నారు. త్రిబుల్ ఆర్ తో సిటీలో ట్రాఫిక్ సమస్య బాగా తగ్గనుందని, పేద, మద్య తరగతి ప్రజలకు త్రిబుల్ ఆర్ రోడ్డు ఓ వరం అని అన్నారు. ఇందుకోసం భూసేకరణకై నిధుల కేటాయింపు జరిగిందని, ఇందులో కేంద్రం, రాష్ట్రం వాటాలుగా ఖర్చు చేయాల్సి ఉంటుందన్నారు. బయ్యారం స్టీల్ ఫ్యాక్టరీ ఆచరణలో సాధ్యం కాదనే కేంద్రం చేపట్టలేదని, కేంద్రం నిర్మించకపోతే తామే చేస్తామన్న రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు ఇప్పటివరకు నిర్మించలేదని ప్రశ్నించారు. ఆచరణ సాధ్యం కాని హామీలు తాము ఇవ్వమన్నారు. తాను రాజకీయాలు మాట్లాడుదలచుకోలేదని, తమ ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమంపైనే ఫోకస్ పెట్టిందన్నారు. కార్యక్రమంలో ఎన్హెచ్ఏఐ డిప్యూటీ మేనేజర్ కీర్తి భరద్వాజ్, ఛీఫ్ మేనేజర్ ఏ.కృష్ణప్రసాద్, ఈఈ సుభోద్, పీఐబీ డైరెక్టర్ జనరల్ ఎస్.వెంకటేశ్వర్, అడిషనల్ డైరెక్టర్ జనరల్ రవీంద్ర, మీడియా కమ్యూనికేషన్ ఆఫీసర్ గాయత్రి, బీజేపీ నాయకులు రామచంద్రరెడ్డి, ప్రకాశ్ రెడ్డి, సారంగపాణి, పెద్ది రవీందర్, శివరామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.




## విద్యుత్ శాఖ ఎస్.ఈ. కార్యాలయం ఎదుట సీపీఐ ధర్నా

**కరీంనగర్ ఫిబ్రవరి 19 (ప్రజామంటలు):** అదనపు చార్జీల పేరుతో విద్యుత్ వినియోగ దారుల పై భారం మోపడం విద్యుత్ శాఖకు తగదని సీపీఐ జిల్లా కార్యదర్శి పోనగంటి కేదారి పేర్కొన్నారు. విద్యుత్ అదనపు చార్జీలు వసూలు చేయడం నిరసిస్తూ సీపీఐ జిల్లా సమితి ఆధ్వర్యంలో విద్యుత్ శాఖ ఎస్.ఈ. కార్యాలయం ముందు ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కేదారి మాట్లాడుతూ.... కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం విద్యుత్ సంస్కరణలు చేస్తుంటే తెలంగాణ ప్రభుత్వం ప్రజలకు ఉచిత కరంట్ ఇస్తున్నామని గొప్పలు చెప్పుకుంటుందని అందుకు విరుద్ధంగా విద్యుత్ శాఖ వినియోగదారులపై అదనపు చార్జీలు వేస్తూ పెను భారం మోపడం సరైంది కాదని కేదారీ అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి కొయ్యడ సృజన్ కుమార్, జిల్లా కార్యవర్గ సభ్యులు టేకుమల్ల సమ్మయ్య, నగర కార్యదర్శి కసిరెడ్డి సురేందర్ రెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు కటికరెడ్డి బుచ్చన్న యాదవ్, బోయిని తిరుపతి, ముత్యాల శ్రీనివాస్ రెడ్డి, బండ రాజిరెడ్డి, బోయిని పటేల్, కసిరెడ్డి మణికంఠ రెడ్డి, బ్రామండ్లపెల్లి యుగేందర్, నాయకులు కసిబోజుల సంతోష్ చారి, కూన రవి, చెంచల మురళి, తిరుపతి రెడ్డి, ఏడుమేకల మల్లేశం, చెంచల రవి పాల్గొన్నారు.

## ధర్పల్లిలో ఉద్రిక్తత

### పసుపు రైతులపై బీజేపీ కార్యకర్తల దాడి

**నిజామాబాద్ ఫిబ్రవరి 19 (ప్రజామంటలు):** నిజామాబాద్ జిల్లాలోని ధర్పల్లిలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. బీజేపీ కార్యకర్తలు, పసుపు రైతులకు మధ్య ఘర్షణ చోటుకున్నది. దీంతో బీజేపీ కార్యకర్తలు రాళ్లు రువ్వడంతో ధర్పల్లి ఎస్సై వంశీకృష్ణారెడ్డి గాయపడ్డారు. మండల



కేంద్రంలో ఏర్పాటు చేసిన ఛత్రపతి శివాజీ విగ్రహావిష్క రణకు ఎంపీ ధర్మపురి అరవింద్ వస్తున్నాడని తెలుసుకున్న పసుపు రైతులు, టీఆర్ఎస్ శ్రేణులు అక్కడికి వచ్చారు. దీంతో బీజేపీ నాయకులు, కార్యకర్తలు వేదిక వద్దకు భారీగా చేరుకున్నారు. పసుపు బోర్డు ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చిన ఎంపీ అరవింద్ సమాధానం చెప్పాలంటూ పసుపు రైతులు డిమాండ్ చేశారు. ఇరు వర్గాలు పోటాపోటీ నినాదాలు చేయడంతో అక్కడ ఘర్షణ వాతావరణం ఏర్పడింది. ఈక్రమంలో రైతులు, టీఆర్ఎస్ నాయకులు, బీజేపీ నాయకుల మధ్య తోపులాట చోటు చేసుకుంది. దీంతో పోలీసులు జోక్యం చేసుకుని ఇరుపక్షాలను చెదరగొట్టారు. ఈ సందర్భంగా బీజేపీ కార్యకర్తలు రాళ్లు రువ్వడంతో ధర్పల్లి ఎస్సై వంశీకృష్ణా రెడ్డి తలకు గాయమయింది. పోలీసులు ఆయనను దవాఖానకు తరలించారు.

## వాలీబాల్ టోర్నమెంట్ ముగింపు

### బహుమతి ప్రధానోత్సవం

**చిగురుమామిడి ఫిబ్రవరి 19 (ప్రజామంటలు):** చిగురుమామిడి మండల కేంద్రంలో వాలీబాల్ టోర్నమెంట్ ముగింపు బహుమతి ప్రధానోత్సవం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.



అనంతరం గెలుపొందిన చిగురుమామిడి జట్టుకు బహుమతిని ప్రదానం చేశారు. పోరాడి ఓడిన నవాబుపేట జట్టుకు సైతం రన్నర్ కప్ అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.... నేటి ఓటమి రేపటి గెలుపుకు నాంది కావాలని క్రీడాకారులకు పిలుపునిచ్చారు క్రీడలతో మానసిక ఉల్లాసం లభిస్తుందని పేర్కొన్నారు. అనంతరం నిర్వాహకులు ఎమ్మెల్యేల శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కొత్త వినీత శ్రీనివాస్ రెడ్డి, వైస్ ఎంపీపీ బేతి రాజిరెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొమర మంజుల మహేందర్ రెడ్డి, ఎస్సై సుధాకర్ సింగిల్విండో చైర్మన్ జంగా వెంకటరమణారెడ్డి, స్థానిక సర్పంచ్ బెజ్జంకి లక్ష్మణ్, వివిధ గ్రామాల సర్పంచ్లు, ఎంపీటీసీలు, ఉప సర్పంచులు, టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మామిడి అంజయ్య, టోర్నమెంట్ ఆర్గనైజర్, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



## సమీకృత వెజ్ అండ్ నాన్ వెజ్ మార్కెట్ శంకుస్థాపన చేసిన మంత్రి కొప్పుల

**జగిత్యాల ఫిబ్రవరి 19 (ప్రజామంటలు):** జగిత్యాల పట్టణంలో వ్యవసాయ మార్కెట్ బిట్ బజార్‌లో 2 ఎకరాలలో 6.5 కోట్లతో ఏర్పాటు చేయనున్న సమీకృత వెజ్ అండ్ నాన్ వెజ్ మార్కెట్‌కు శంకుస్థాపన చేసిన సంక్షేమశాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్, జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్, మున్సిపల్ ఛైర్పర్సన్ డా. భోగ శ్రావణి ప్రవీణ్. ఈ కార్యక్రమంలో గ్రంథా లయ చైర్మన్ డా. చంద్రశేఖర్ గౌడ్, అదనపు కలెక్టర్ బి.ఎస్. లత, అదనపు కలెక్టర్ (యూ ఎల్. బి) వినోద్ కుమార్, ఏఎంసి చైర్మన్ దామోదర్ రావు, కమిషనర్ స్వరూప రాణి, ఆర్.డి.ఓ. మాధురి, వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, స్థానిక కౌన్సిలర్ సమిండ్ల వాణి శ్రీనివాస్, తెరాస పట్టణ అధ్యక్షుడు గట్టు సతీష్, కౌన్సిలర్లు, కో.అప్షన్ మెంబర్లు, మున్సిపల్ అండ్ రెవెన్యూ సిబ్బంది, తెరాస నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మొలంగూర్ ఖిల్లాను పరిశీలించి సర్వే చేసిన కేంద్ర పర్యాటక పురావస్తు శాఖ అధికారులు

**కరీంనగర్ రూరల్ ఫిబ్రవరి 19 (ప్రజామంటలు):** శంకరపట్నం మండలం, మొలంగూర్ గ్రామంలోని మొలంగూర్ ఖిల్లాను కేంద్ర పర్యాటక పురావస్తు శాఖ అధికారులు తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ ఏఈ కృష్ణ



చైతన్య, వరంగల్ రీజినల్ కన్సెర్వటివే అసిస్టెంట్ మడిపల్లి మల్లేష్, సహాయ పురావస్తు అధికారి ఇసారపు సాయికృష్ణలు సందర్శించారు.

ఖిల్లాను గ్రానైట్ వ్యాపారుల నుంచి కాపాడాలని, పర్యాటకంగా అభివృద్ధి పరచాలని తేదీ 26/07/2021 రోజున బీసీ సంఘం రాష్ట్ర కో ఆర్డినేటర్ జక్కని సంజయ్ కుమార్ కేంద్ర పర్యాటక శాఖ మంత్రి, కేంద్ర కార్యదర్శి, అధికారులకు ఢిల్లీలో వినతి చేశారు, దీనిపై స్పందించిన కేంద్ర పర్యాటక పురావస్తు శాఖ అధికారులు ఈ రోజు ఖిల్లాను, కొండపై కట్టడాలను మరియు ఖిల్లా పరిసర ప్రాంతాలను, దుద్ బావి, ఇతర కొనేరులను పరిశీలించి సర్వేనిర్వహించారు. ఈ సర్వే రిపోర్టును జాతీయ పర్యాటక, పురావస్తు మంత్రిత్వ శాఖకు పంపించి ఖిల్లా అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని తెలంగాణ రాష్ట్ర ఇంచర్జ్ ఏయి కృష్ణ చైతన్య తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం రాష్ట్ర కో ఆర్డినేటర్ జక్కని సంజయ్ కుమార్, గ్రామ పెద్దలు నరహరి బుచ్చిరెడ్డి, నాంపల్లి శంకరయ్య, తుమ్మ రఘుపతి, వేముల రఘుపతి, రాయిని అనిల్ ఉన్నారు.

## ఆదివాసీల జాతరకు మోడీ ఎందుకు రాలే

### బండి సంజయ్ ఇక్కడా రాజకీయాలు మాట్లాడుతారా మండిపడ్డ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

**ములుగు,ఫిబ్రవరి19:** బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ పిచ్చోడా, మంచోడా?..సమ్మక్క సారలమ్మల దర్శనానికి వచ్చి రాజకీయాలు మాట్లాడతారా..? అంటూ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఫైర్ అయ్యారు. అన్ని గుడులు, దేవాలయాలు తిరిగే ప్రధాని నరేంద్ర మోదీ మేడారం ఎందుకు రాలేదని ప్రశ్నించారు. గిరిజన జాతరపై ఎందుకు చిన్నచూపని ఎర్రబెల్లి నిలదీశారు. కుంభమేళాకు కోట్లాది రూపా యలు కేటాయించిన కేంద్ర ప్రభుత్వం... మేడారం జాతరకు 2కోట్లు ఇస్తుందా అని ప్రశ్నించారు. హిందూ ధర్మం అని చెప్పే బీజేపీకి మేడారం అభివృద్ధి పట్టదా? అని నిలదీశారు. మత చిచ్చులు పెట్టి లబ్ది పొందాలని చూస్తున్నారంటూ మండిపడ్డారు. బీజేపీ నేతల తీరు మార్చుకోవాలి లేదంటే జంపన్న యుద్ధం చేసిన మాదిరిగా ఉరికించి కొడతామని ఎర్రబెల్లి హెచ్చరిం చారు. మేడారం జాతరకు జాతీయ హోదా ఇవ్వని వారు ఇక్కడ రాజకీయలు చేస్తున్నారని ఆయన మండి పడ్డారు. బండి సంజయ్ ఏం మాట్లాడుతూ న్నారో తెలియదని, అమ్మ సన్నిధిలో పార్టీల మధ్య చిచ్చు పెడుతున్నారన ఆయన విమర్శించారు. ఏడేళ్లు గా పాలన చేస్తున్న మోది మేడారం జాతరకు ఎందుకు రాలేదని ఆయన ప్రశ్నించారు. ప్రతి గుడికి వెళ్లే ప్రధాని ఆదివాసీల జాతరకు ఎందుకు రారని ఆయన అన్నారు. అంతేకాకుండా మేడారం జాతరకు జాతీయ హోదా తేలేని కిషన్ రెడ్డికి మాట్లాడే హక్కు లేదన్నారు.
కుంభమేళాకు 320 కోట్లు కేటాయించి మేడారం జాతరకు 2 కోట్లు కేటాయిస్తారా.. ఆదివాసీల పట్ల వివక్ష చూపుతున్న పార్టీ బీజేప అంటూ ఆయన తీవ్రంగా ధ్వజమెత్తారు. బీజేపీ వైఖరి మార్చుకోక పోతే రానున్న రోజుల్లో ఉరికించి కొట్టే రోజులు త్వరలోనే వస్తాయని ఆయన హెచ్చరించారు.

## ములుగు జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం

### కారు, బస్సు ఢీకొన్న ఘటనలో నలుగురు మృతి

**ములుగు,ఫిబ్రవరి19:** ములుగు జిల్లాలో ఘోర ప్రమాదం జరిగింది. గట్టమ్మ దేవాలయం సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఎదురెదురుగా వస్తున్న కారు-బస్సు ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో నలుగురు అక్కడికక్కడే దుర్మరణం చెందగా..ఒకరి పరిస్థితి విషమంగా ఉండటంతో బాధితుడిని స్థానికులు దగ్గర్లో ఉన్న ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటన వాజేడు మండలం ధర్మారం నుంచి హనుమకొండకు వెళ్తుండగా చోటు చేసుకుంది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. కేసు నమోదు చేసుకుని పోలీసులు దర్యాప్తు చేస్తు న్నారు. మృతులంతా ఒకే కుటుంబానికి చెందినవారిగా పోలీసులు గుర్తించారు. మృతులు కంభంపాటి శ్రీనివాస్, రమేష్, సుజాత, డ్రైవర్ కల్యాణ్‌గా పోలీసులు వెల్లడించారు.



## మెడికల్ కాలేజీ జి.ఒ. విడుదల చేయాలని జె.ఎ.సి ఆధ్వర్యంలో అర్ధనగ్న ప్రదర్శన

**జనగామ ఫిబ్రవరి 19 (ప్రజామంటలు):** జనగామ జెఏసి ఆధ్వర్యంలో మెడికల్ కాలేజీ జి.ఒ విడుదల చేయాలని అర్ధనగ్న ప్రదర్శన నిరసన కార్యక్రమం నిర్వహించారు. జెఏసి కన్వీనర్ మంగళంపల్లి రాజు మాట్లాడుతూ.... జనగామ జిల్లాకి ప్రభుత్వ మెడికల్ కాలేజ్ మంజూరు చేస్తున్నా, 3 రోజుల్లో జి.ఒ. విడుదల చేస్తా అని ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించి సరిగ్గా వారం ముగుస్తుందని, ఇప్పటి వరకు మెడికల్ కాలేజి ప్రస్తావనే లేదని జి.ఒ. విడుదల అయ్యేవరకు జెఏసి పోరాడుతుందని హెచ్చరించారు. టిఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు నర్ర నవీన్ మాట్లాడుతూ టి.ఆర్.ఎస్. ప్రభుత్వం మరోసారి జనగామ ప్రజలను మోసం చేస్తున్నారని ఆరోపించారు. టిజివిపి జిల్లా అధ్యక్షుడు గన్ను కార్తీక్ మాట్లాడుతూ టి.ఆర్. ఎస్ కి ఓట్లేసిన జనగామ ప్రజల కోసం కాకుండా ముఖ్య మంత్రి కేసీఆర్ ముందు మెప్పు కోసం మాత్రమే పనిచేస్తున్నారని విమర్శించారు. జనసేన రాకేష్ మాట్లాడుతూ.... జి.ఒ. విడుదల చేసేవరకు పోరాడుతామని హెచ్చరించారు.. ఈ కార్యక్రమంలో టిజివిపి జిల్లా ప్రధాన కార్యదర్శి తుంగ కౌశిక్, టిఎన్ ఎస్ఎఫ్ జిల్లా నాయకులు కిషన్, గణేష్ పాల్గొన్నారు.

## హిందూ సేన ఆధ్వర్యంలో శివాజీ జయంతి

**జగిత్యాల ఫిబ్రవరి 19 (ప్రజామంటలు):** శ్రీ శివాజీ మహారాజ్ జయంతి ఉత్సవాలను ధరూర్ క్యాంప్ లో గల కలెక్టరేట్ చౌరస్తాలో శ్రీ చత్రపతి శివాజీ మహారాజ్ జయంతిని హిందూ సేన ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. దీనికి ముఖ్యఅతిథిగా బిజెపి జిల్లా అధ్యక్షులు పైడిపల్లి సత్యనారాయణ రావు విచ్చేసి చిత్రపటానికి పూలమాలవేసి కాషాయ ధ్వజాన్ని ఎగరవేశారు. ఈ సందర్భంగా



మాట్లాడుతూ శివాజీ మహారాజ్ వల్లే ఈరోజు భారత దేశము హిందూ దేశంగా ఉందని భారతదేశంలోని ప్రజలందరూ స్వేచ్ఛా వాయువులు పిలుస్తున్నారు. ప్రతి ఒక్కరు కూడా శివాజీని స్ఫూర్తిగా తీసుకుని అడుగుజాడల్లో యువత నడవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి భూమి రమణ, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు గంగాధర్, మదన్మోహన్, పవన్ సింగ్, రోహన్, శివ, శేఖర్, మరియు యు.కె కర్తలు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి సైన్స్ సదస్సుకు ఎంపికైన కడకుంట్ల అభయ్ రాజ్

**రాయికల్ ఫిబ్రవరి 19 (ప్రజామంటలు):** ఫిబ్రవరి 28 జాతీయ వైజ్ఞానిక దినోత్సవాన్ని పురస్కరించుకుని తెలంగాణ రాష్ట్ర విద్యా పరిశోధన శిక్షణ సంస్థ నిర్వహిస్తున్న రాష్ట్ర స్థాయి సైన్స్ సదస్సుకు రాయికల్ మండలం లోని రామారావుపల్లె ప్రధానోపాధ్యాయులు కడకుంట్ల అభయ్ రాజ్ ఎంపికైనట్లు జిల్లా సైన్స్ అధికారి బాజోజి శ్రీనివాస్ తెలిపారు. విజ్ఞాన శాస్త్ర బోధనా దృక్కోణాల



పునర్నిర్వచనం లో భాగంగా ప్రాజెక్ట్ ఆధారిత బోధన మరియు స్థానిక సవాళ్ళకు పరిష్కారాల అన్వేషణ అనే అంశంపై రాష్ట్ర వ్యాప్తంగా పరిశోధన పత్రాలు ఆహ్వానించగా జగిత్యాల జిల్లా నుండి అభయ్ రాజ్ రూపొందించిన పరిశోధన పత్రం ఎంపిక కాగా, ఈ నెల 28న దృశ్య శ్రవణ మాధ్యమం ద్వారా ప్రదర్శించనున్నారు. ఈ సందర్భంగా అభయ్ రాజ్ ను మండల విద్యాధికారి గంగాధర్, పీ ఆర్ టీయూ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు పొన్నం రమేష్, జిల్లా అధ్యక్షులు అమర్ నాథ్, ప్రధాన కార్యదర్శి ఆనందరావు, కార్యదర్శి అంతడుపుల గంగారాజం, మండల అధ్యక్షులు రాపర్తి నర్సయ్య, ప్రధాన కార్యదర్శి తాటిపాముల రమేష్ తదితరులు అభినందించారు.

PRINTED AND PUBLISHED BY V.NARSINGAM, ON BEHALF OF CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE.
EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL/2021/81092. FILE NO.1349985
PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com